SAMAYAM

epaper.samayamdaily.net APTEL/2006/18267

# సమయం

మన గొంతుకే.. మన పత్రిక

తెలుగు దినపత్రిక

విలేకరులు కావలెను

ఫోన్ నెం : 99483 13985/ 89789 80131

సంపుటి: 19 | సంచిక: 100 | ఎడిటర్ : విక్రం కుమార్ | ఆదివారం 1 ఫిబ్రవరి 2026 | ప్రచురణ : హైదరాబాద్ | పేజీలు: 14 | వెల:రూ.10 |




# గద్దెలు వీడిన అమ్మవార్లు

- చిలకలగుట్టకు సమ్మక్క..
- కన్నెపల్లికి సారలమ్మ..
- జయజయధ్వానాలతో వీడ్కోలు
- ఇళ్లకు పయనమైన భక్తులు
- ముగిసిన రెండేళ్ల నిరీక్షణ
- నాలుగు రోజుల్లో 2 కోట్ల మందికి పైగా దర్శనం

2



ఆసియాలోనే అతిపెద్ద గిరిజన కుంభమేళా మేడారం సమ్మక్క-సారలమ్మ మహా జాతర శనివారం రాత్రి అత్యంత వైభవంగా, భావోద్వేగభరితంగా ముగిసింది. మూడు రోజులుగా గద్దెలపై కొలువై కోట్లాది మంది పూజలందుకున్న వనదేవతలు తిరిగి వనప్రవేశం చేశారు. ఆదివాసీ సంప్రదాయాల ప్రకారం పూజారులు నిర్వహించిన ఈ క్రతువుతో మేడారం అడవి ఆధ్యాత్మిక శోభతో పులకించింది.

# అది చట్టవ్యతిరేకం!



## సుప్రీం మార్గదర్శకాలు ఉల్లంఘన అది

- అయినా మీకు విచారించే అధికారం లేదు
- ఎర్రవెల్లిలో అందుబాటులో ఉంటానని చెప్పాను
- నేరుగా నోటీసులు ఇవ్వకుండా రాజ్యాంగ ఉల్లంఘనకు పాల్పడ్డారు
- ఏసీపీకి తనను విచారించే అధికారమే లేదు
- నేటి విచారణకు అందుబాటులో ఉంటా..
- జూబ్లీహిల్స్ ఏసీపీకి మాజీ సీఎం కేసీఆర్ లేఖ

**హైదరాబాద్, జనవరి 31:** జూబ్లీహిల్స్ ఏసీపీకి తనను విచారించే అధికార పరిధి లేదని మాజీ సీఎం కేసీఆర్ పేర్కొన్నారు. నోటీసుల జారీలో సుప్రీంకోర్టు మార్గదర్శకాలను పోలీసులు ఉల్లంఘించారని ఆరోపించారు. ఈ మేరకు జూబ్లీహిల్స్ ఏసీపీ వెంకటగిరికి మాజీ సీఎం, బీఆర్ఎస్ అధినేత కె. చంద్రశేఖర్ రావు ఆరు పేజీల సుదీర్ఘ లేఖ రాశారు. క్రైమ్ నంబర్ 243/2024 విచారణకు సంబంధించి తన వివరణను ఈ లేఖలో వివరించారు. ముఖ్యంగా నందినగర్ నివాసం గోడపై నోటీసు అతికించడంపై కేసీఆర్ తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. చట్ట విరుద్ధంగా నోటీసులు అతికించడం రాజ్యాంగ విరుద్ధమని కేసీఆర్ స్పష్టం చేశారు. 65 ఏళ్లు దాటిన వ్యక్తులను.. వారి నివాసం వద్దే విచారించాలని చట్టం చెబుతోందని గుర్తు చేశారు. తాను ప్రస్తుతం ఎర్రవల్లి నివాసంలో ఉంటున్నానని, అక్కడే విచారణ జరపాలని పోలీసులకు స్పష్టంగా తెలిపారు. ఈ సందర్భంగా సతేందర్ కుమార్ యాంటిల్ వర్సెస్ సీబీఐ కేసు తీర్పును లేఖలో ఉటంకించారు. ఎన్నికల అఫిడవిట్‌లో

మిగతా 2 లో

## పోలీసుల అత్యుత్సాహం ఎవరి కోసం

- ఎక్స్ వేదికగా మండిపడ్డ బీఆర్ఎస్ నేత కేటీఆర్

4

## కేసీఆర్‌ను నోటీసుల పేరుతో వేధింపులు

నేడు తెలంగాణలో నిరసనలకు కేసీఆర్ పిలుపు




# నేడు పార్లమెంట్ ముందుకు బడ్జెట్

## ఉదయం 11 గంటలకు ప్రవేశ పెట్టనున్న నిర్మలమ్మ

## ఆదాయపు పన్ను మినహాయింపులపైనే అందరి చూపు

కేంద్రమంత్రి నిర్మలా సీతరామన్ ఆదివారం బడ్జెట్ ప్రవేశ పెట్టనున్నారు. ఈ వార్షిక బడ్జెట్ ఎప్పటిలాగే కొన్ని మెరుపులు, మరికొన్ని విరుపులు ఉండేలా ఉంటుందన్న చర్చ సాగుతోంది. పెద్దగా ప్రభావితం కాకపోవచ్చన్న అభిప్రాయాలు వ్యక్తం అవుతున్నాయి. ఉదయం 11 గంటలకు సభ ప్రారంభం కాగానే లోక్‌సభలో బడ్జెట్ ప్రవేశ పెడతారు. బడ్జెట్ ప్రసంగం అనంతరం సభ వాయిదా పడుతుంది. అయితే ఆదివారం ప్రవేశ పెట్టనున్న కేంద్ర ఆర్థిక బ్జడెట్ 2026 కోసం అందరూ ఎంతో ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు. ముఖ్యంగా పన్ను చెల్లింపుదారులు తమకు ఊరట లభించేలా బ్జడెట్ ఉంటుందనే ఆశతో ఉన్నారు. వారి ఆశలు నిజం చేసే దిశగానే కేంద్రం బ్జడెట్ ఉండనుందని సమాచారం.

4

# ఇ-సైకిళ్లపై భారీ రాయితీ



- గిన్నిస్ రికార్డుతో ఏపీ సర్కార్ కొత్త చరిత్ర
- సైకిల్‌కు ఓటేశారు...అభివృద్ధికి మార్గదర్శకులయ్యారు
- జగన్ హయాంలో ల్యాండ్ టైట్లింగ్‌లాంటి నల్లచట్టం తెచ్చారు
- 24 గంటల్లో 5,555 సైకిళ్లు పంపిణీ చేసి గిన్నిస్ రికార్డు
- కుప్పంలో 3 కిలోమీటర్లు ఇ-సైకిల్ నడిపిన సీఎం చంద్రబాబు


5

# చర్లపల్లి వద్ద విషాద ఘటన

**తల్లీ ఇద్దరు పిల్లలు ఆత్మహత్య..**

**రైలుకింద పడి బలవన్మరణం**

2






# రెబల్స్ బెడద లేకుండా చూసుకోండి

- గెలుపు గుర్రాలకే కాంగ్రెస్ టికెట్లు
- స్థానికంగా గెలిచే వారికే పార్టీ అండ
- కాంగ్రెస్ నేతలకు రేవంత్ సూచన

మున్సిపల్ ఎన్నికలను ప్రతిష్టాత్మకంగా తీసుకోవాలని, గెలుపు గుర్రాలకే టికెట్లు ఇవ్వాలని సీఎం రేవంత్ రెడ్డి కాంగ్రెస్ నేతలను కోరారు. ఈ మేరకు పలు సూచనలు చేశారు. తెలంగాణ మున్సిపల్ ఎన్నికలపై కాంగ్రెస్ పార్టీ ఆన్‌లైన్ మీటింగ్ నిర్వహించింది. రేవంత్‌రెడ్డి అమెరికా నుంచే పాల్గొని పలు సూచనలు చేశారు.

2



# ప్రజాస్వామ్యానికి యువతే పునాది

3

**రాష్ట్ర గవర్నర్ శ్రీ జిష్ణుదేవ్ వర్మ**

**ఘనంగా ఐవిజన్ యూత్ గ్రాండ్ ఫినాలే**

**విద్యార్థులు రూపొందించిన 'వైట్ పేపర్'కు ప్రశంసలు**



# గోదావరి పుష్కరాలకు సిద్ధం కావాలి

- పుష్కర ఘాట్లు, రహదారులు, దేవాలయ వసతులపై ప్రత్యేక దృష్టి
- విజన్-2047 లక్ష్య సాధనకు ప్రణాళికలు సిద్ధం చేయాలి : సీఎస్ కే. రామకృష్ణారావు

3





# గద్దెలు వీడిన అమ్మవార్లు

**చిలకలగుట్టకు సమ్మక్క.. కన్నెపల్లికి సారలమ్మ..**

**జయజయధ్వానాలతో వీడ్కోలు.. ఇళ్లకు పయనమైన భక్తులు**

**మేడారం, జనవరి 31:** ఆసియాలోనే అతిపెద్ద గిరిజన కుంభమేళా మేడారం సమ్మక్క–సారలమ్మ మహా జాతర శనివారం రాత్రి అత్యంత వైభవంగా, భావోద్వేగభరితంగా ముగిసింది. మూడు రోజులుగా గద్దెలపై కొలువై కోట్లాది మంది పూజలందుకున్న వనదేవతలు తిరిగి వనప్రవేశం చేశారు. ఆదివాసీ సంప్రదాయాల ప్రకారం పూజారులు నిర్వహించిన ఈ క్రతువుతో మేడారం అడవి ఆధ్యాత్మిక శోభతో పులకించింది. శనివారం సాయంత్రం గద్దెలను శుభ్రం చేసి సంప్రదాయ పూజలు నిర్వహించిన అనంతరం, రాత్రి 7 గంటలకు దేవతల వనప్రవేశ కార్యక్రమం ప్రారంభమైంది. గిరిజన వాయిద్యాల చప్పుళ్లు, కొమ్ముబూరల శబ్దాలు, శివసత్తుల పూనకాల మధ్య సమ్మక్క తల్లిని చిలకలగుట్టకు సాగనంపారు. 'సమ్మక్క తల్లికి జై.. అందరినీ సల్లంగ చూడమ్మ' అంటూ భక్తులు కన్నీటి పర్యంతమవుతూ తల్లులకు వీడ్కోలు పలికారు. సమ్మక్క చిలకలగుట్టకు చేరుకోగా, సారలమ్మ కన్నెపల్లికి, గోవిందరాజు కొండాయికి, పగిడిద్దరాజు పూనుగొండ్లకు పయనమయ్యారు. ఈ వేడుకలో మంత్రి సీతక్క, కలెక్టర్ దివాకర, ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్ తదితరులు పాల్గొని ఏర్పాట్లను పర్యవేక్షించారు. ఈ ఏడాది జాతరకు సుమారు రెండు కోట్ల మందికి పైగా భక్తులు తరలివచ్చినట్లు అధికారులు అంచనా వేస్తున్నారు. కేవలం తెలంగాణ నుంచే కాకుండా ఆంధ్రప్రదేశ్, ఛత్తీస్‌గఢ్, మహారాష్ట్ర, ఒడిశా రాష్ట్రాల నుంచి భక్తులు భారీగా తరలివచ్చారు. జంపన్నవాగులో పుణ్యస్నానాలు ఆచరించి, తల్లులకు నిలువెత్తు బంగారం (బెల్లం), చీర, సారె సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. చివరి రోజున మహిళా శిశు అభివృద్ధి శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ అనితా రామచంద్రన్, హైకోర్టు జడ్జిలు సృజన, రాణి, ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య తదితర ప్రముఖులు తల్లులను దర్శించుకున్నారు. దర్శనం సాఫీగా సాగినా, తిరుగు ప్రయాణంలో భక్తులకు కష్టాలు తప్పలేదు. లక్షలాది మంది ఒక్కసారిగా వాహనాల్లో బయలుదేరడంతో మేడారం రహదారులన్నీ స్తంభించిపోయాయి. గంటల తరబడి బస్సుల కోసం, ట్రాఫిక్ క్లియర్ అవ్వడం కోసం భక్తులు రోడ్లపైనే వేచి ఉండాల్సి వచ్చింది. రవాణా ఏర్పాట్లు మెరుగ్గా ఉన్నా, భక్తుల రద్దీ ఊహించని స్థాయిలో ఉండటంతో ప్రయాణం నరకప్రాయమైందని పలువురు భక్తులు ఆవేదన వ్యక్తం చేశారు. ఏదేమైనా, తల్లుల ఆశీస్సులు పొందామన్న తృప్తితో భక్తులు "మళ్లీ జాతరకు మళ్లీ వస్తాం తల్లీ" అంటూ భారమైన హృదయంతో ఇళ్లకు పయనమయ్యారు.

# కోఠి బ్యాంక్ స్ట్రీట్‌లో కాల్పుల కలకలం

**ఏటీఎం వద్ద ఆరు లక్షలు ఎత్తుకెళ్లిన దుండగులు**



**హైదరాబాద్, జనవరి 31 :** కోఠి బ్యాంక్ స్ట్రీట్‌లో కాల్పుల కలకలం చోటుచేసుకుంది. ఎస్‌బిఐ ప్రధాన కార్యాలయం వద్ద శనివారం ఉదయం ఈ ఘటన జరిగింది. తుపాకీతో కాల్పులు జరిపిన దుండగులు రూ.6 లక్షలు ఎత్తుకెళ్లారు. ఉదయం 7 గంటలకు ఏటీఎంలో డబ్బులు డిపాజిట్ చేసేందుకు రిషద్ అనే వ్యక్తి వచ్చాడు. అతడిని దుండగులు వెంబడించి.. కాల్పులు జరిపారు. రూ. 6 లక్షల నగదు ఎత్తుకెళ్లారు. ఘటనలో రిషద్ కాలికి తూటా గాయమైంది. అతడిని ఉస్మానియా ఆస్పత్రికి తరలించి.. ఘటనాస్థలిలో సీసీటీవీ ఫుటేజీని సుల్తాన్ బజార్ పోలీసులు పరిశీలిస్తున్నారు. బైకుపై వచ్చిన ఇద్దరు దుండుగులు కాల్పులు జరిపి డబ్బు ఎత్తుకెళ్లినట్లు పోలీసులు తెలిపారు. బాధితుడు రిషద్‌ను నాంపల్లిలోని వస్త్ర వ్యాపారిగా గుర్తించారు. ఘటనాస్థలిని డీసీపీ శిల్పవల్లి పరిశీలించారు. క్లూస్ టీమ్స్ ఇప్పటికే ప్రాథమిక వివరాలు సేకరించినట్లు తెలిపారు. ఉదయం 6:30 నుంచి 7 గంటల మధ్య ఘటన జరిగినట్లు మాకు సమాచారం అందింది. కాల్పులు జరిగిన వెంటనే అలర్ట్ అయ్యాం. నిందితుల కోసం ఐదు బృందాలు గాలిస్తున్నాయి. రద్దీగా ఉండే ప్రాంతాల్లో ఇలా జరగడం దురదృష్టకరం. నిందితులు తప్పించుకోలేరని అన్నారు.

# శంషాబాద్‌లో భారీగా గంజాయి స్వాధీనం



**హైదరాబాద్, జనవరి 31:** శంషాబాద్ విమానాశ్రయంలో డీఆర్ఐ అధికారులు శనివారం మధ్యాహ్నం భారీగా విదేశి డ్రగ్స్‌ను స్వాధీనం చేసుకున్నారు. బ్యాంకాక్ నుంచి వచ్చిన ప్రయాణికుల బ్యాగులను తనిఖీ చేసిన అధికారులు వారి వద్ద నుంచి రూ. 9.5 కోట్ల విలువైన 27 కిలోల హైడ్రోపోనిక్ గంజాయిని స్వాధీనం చేసుకున్నారు. ట్రాలీ బ్యాగుల్లో ఉంచి తరలిస్తుండగా పట్టుకున్నారు. నలుగురు విదేశాల నుంచి వచ్చిన నలుగురితో పాటు గంజాయిని తీసుకు వెళ్లేందుకు వచ్చిన మరో ముగ్గురిని డీఆర్ఐ అధికారులు అరెస్టు చేశారు. వీరిపై కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.



# అది చట్టవ్యతిరేకం!

**మొదటి పేజీ తరువాయి**

పేర్కొన్న చిరునామాకు, సీఆర్పీసీ సెక్షన్ 160 కింద జారీ చేసే నోటీసులకు ఎలాంటి సంబంధం లేదని కేసీఆర్ స్పష్టం చేశారు. ప్రస్తుతం నివసిస్తున్న చిరునామాలోనే విచారణ జరపాలని పార్లమెంట్ చట్టం స్పష్టంగా చెబుతోందని తెలిపారు. హరీష్ రావుకు జారీ చేసిన నోటీసుల విషయంలో పోలీసులు వేర్వేరు ప్రమాణాలు పాటిస్తున్నారని కేసీఆర్ విమర్శించారు. ఈ తరహా చర్యలు కోర్టు ధిక్కరణ కిందకు వస్తాయని హెచ్చరించారు. పోలీసుల తీరు తన వ్యక్తిగత గౌరవానికి భంగం కలిగించేలా ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. తాను బాధ్యతాయుతమైన పౌరుడిగా, ప్రతిపక్ష నేతగా విచారణకు పూర్తి సహకారం అందిస్తానని కేసీఆర్ వెల్లడించారు. ఫిబ్రవరి 1వ తేదీ మధ్యాహ్నం 3 గంటలకు విచారణకు సిద్ధంగా ఉన్నట్లు తెలిపారు. నందినగర్ నివాసంలోనే విచారణకు అందుబాటులో ఉంటానని పేర్కొన్నారు. అక్రమ పద్ధతిలో జారీ చేసిన నోటీసులను విస్మరించే హక్కు తనకు ఉందని కేసీఆర్ వ్యాఖ్యానించారు. భవిష్యత్తులో తనకు సంబంధించిన నోటీసులన్నీ ఎర్రవల్లి చిరునామాకే పంపాలని పోలీసులకు సూచించారు. అలాగే ఏపీ హైకోర్టులోని వీడీ మూర్తి కేసు తీర్పును కూడా లేఖలో ప్రస్తావించారు. చట్టపరమైన అభ్యంతరాలున్నా తాను విచారణలో సిట్‌కు సహకరిస్తానని చెప్పారు. సిట్ పోలీసుల వైఖరి కోర్టు ధిక్కారం కిందకే వస్తుందని తెలిపారు. పోలీసుల తీరు నా వ్యక్తిగత గౌరవానికి భంగం కలిగించే విధంగా ఉందని వెల్లడించారు. కేసీఆర్ లేఖలో ఏం రాశారంటే.. 'సిట్ అధికారులు వ్యవహరించిన తీరు చట్టాలకి వ్యతిరేకం. సుప్రీంకోర్టు తీర్పులను తుంగలో తొక్కిన సిట్ అధికారుల తీరు. సిట్ అధికారులకి నోటీసు ఇచ్చే అధికారమే లేదు. ఇది నా రాజ్యాంగ హక్కులను కాలరాయడమే. మొన్న రెండుసార్లు సిట్ అధికారులు ఇచ్చిన నోటీసులు చట్టవిరుద్ధం, చట్టాలను అతిక్రమించి ఇచ్చారు. మీరు ఇచ్చిన మొదటి నోటీసుకు మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో బిజీగా ఉండటంవల్ల వేరే రోజు విచారణకు తేదీ ఇవ్వాలని చెప్పాను. దాంతోపాటు 65 ఏళ్ల పైబడిన వ్యక్తులను వారు నివసించే చోటనే విచారించాలని చెప్పే సెక్షన్ 160 నిబంధనలను మీ దృష్టికి తెచ్చాను' అని పేర్కొన్నారు. 'తదుపరి నోటీసులన్నీ కూడా ఎర్రవల్లిలోని నా నివాసానికే పంపాలని చెప్పాను. కానీ, ఇది చెప్పిన తర్వాత కూడా గుర్తుతెలియని వ్యక్తులు మీ సంతకంతో ఉన్న లేఖను రాత్రి 9 గంటలకు నందినగర్ నివాసంలోని మా ఇంటి గోడకు అతికించినట్లు తెలుస్తోంది. ఆ లేఖ మీరే పంపినట్లయితే, మీ సూచనల మేరకే అతికించినట్లయితే, ఆ లేఖను తీవ్రంగా ఆక్షేపిస్తున్నాను. ఇది భారత రాజ్యాంగం, చట్టం, గౌరవ సుప్రీంకోర్టుల పట్ల మీకు ఏమాత్రం గౌరవం లేదు అనే విషయాన్ని సూచిస్తుంది. గతంలో సుప్రీంకోర్టు 'సతేంద్ర కుమార్ యాంటిల్ వర్సెస్ సీబీఐ' అనే కేసులో స్పష్టమైన ఆదేశాలు జారీ చేసింది. వాట్సాప్ లేదా ఇతర ఎలక్ట్రానిక్ మార్గాల ద్వారా నోటీసులు పంపడం చట్టబద్ధమైన పద్ధతి కాదని, చట్టం నిర్దేశిరచిన రీతిలోనే నోటీసులు ఇవ్వాలని పేర్కొంది. నోటీసులను వ్యక్తిగతంగా అందజేయాలి. కానీ మీరు కావాలనే చట్టాన్ని, సుప్రీంకోర్టు ఆదేశాలను ఉల్లంఘించారు. ఇది కోర్టు ధిక్కరణ కిందకు వస్తుంది' అని కేసీఆర్ తన లేఖలో సూచించారు. 'భవిష్యత్తు నోటీసులన్నీ ఎర్రవల్లికే పంపాలని చెప్పినప్పటికీ మీరు దాన్ని విస్మరించారు. కాబట్టి మీరు ఇచ్చిన రెండో నోటీసు చట్టబద్ధంగా అందలేదు, అది చెల్లదు. మీరు ఇచ్చిన నోటీసు నా రాజ్యాంగబద్ధ హక్కులను ఉల్లంఘించడమే. నేను మీ పోలీస్ స్టేషన్ పరిధిలోగానీ, పొరుగు పోలీస్ స్టేషన్ పరిధిలోగానీ నివసించడం లేదు. కాబట్టి మీకు నోటీసు ఇచ్చే అధికార పరిధి లేదు. ఈ నోటీసుతో నన్ను కట్టడి చేసే అధికారం లేదు. ఎలక్షన్ అఫిడవిట్‌లో, అసెంబ్లీ రికార్డులో ఉన్న అడ్రస్ ఆధారంగా ఎర్రవల్లిలో విచారించలేమని మీరు చెప్పడం సరికాదు. నోటీసు ఇచ్చే సమయానికి వ్యక్తి ఎక్కడ నివసిస్తున్నారు అన్నదే ముఖ్యం. నేను కొన్ని సంవత్సరాలుగా ఎర్రవల్లిలో నివసిస్తున్నాను అన్నది నిర్వివాద అంశం. అక్కడే నా స్టేట్‌మెంట్ రికార్డ్ చేయవలసిన బాధ్యత మీపై ఉన్నది' అని పేర్కొన్నారు.

# పోలీసుల అత్యుత్సాహం ఎవరి కోసం..

- కేసీఆర్ లేని ఇంటికి నోటీస్ ఎలా అంటిస్తారు
- తెలంగాణ తెచ్చిన పెద్దాయననే అవమానిస్తారా
- ఎక్స్ వేదికగా మండిపడ్డ బీఆర్ఎస్ నేత కేటీఆర్



**హైదరాబాద్, జనవరి 31 :** మాజీ ముఖ్యమంత్రి, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌కు సిట్ రెండోసారి నోటీసులు ఇచ్చింది. ఈ నోటీసును నందినగర్‌లోని ఆయన నివాసం గోడకు అతికించడంపై ఆ పార్టీ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ మండిపడ్డారు. 'ఎక్స్' వేదికగా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిపై విమర్శలు చేశారు. తెలంగాణ సాధకుడు, ప్రధాన ప్రతిపక్ష నాయకుడు, మాజీ సీఎం కేసీఆర్ మీద ఈ దుర్మార్గపు వైఖరి ఏంటి? కేసీఆర్ స్వయంగా తానుంటున్న నివాసం చిరునామాతో పోలీసులకు సమాధానం ఇచ్చిన తర్వాత కూడా.. ఆయన లేని నివాసానికి రాత్రిపూట వచ్చి గోడకు నోటీసులు అంటించి పైశాచిక ఆనందం పొందడం దారుణం. ఇది అహంకారం కాకపోతే మరేమిటి! 65 ఏళ్లు దాటిన వ్యక్తులను వారుంటున్న నివాసం వద్దే విచారించాలన్న నిబంధనను కూడా పోలీసులు అతిక్రమిస్తున్నారని కేటీఆర్ మండిపడ్డారు. అసలు పోలీసులకు స్టాండర్డ్ ఆపరేటింగ్ ప్రొసీజర్ మీద అవగాహన ఉందా? అని కేటీఆర్ ప్రశ్నించారు. లేదా ముఖ్యమంత్రి చేతిలో కీలుబొమ్మల్లా ప్రతిపక్ష నాయకులను వేధించడమే పనా? అని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ అక్రమ కేసులన్నీ ఛేదిస్తామని.. ప్రతి తప్పుడు పనిని వెలికితీసి తెలంగాణ ప్రజల ముందు పెడతామని తెలిపారు. బీఆర్ఎస్ ప్రభుత్వంలో జరిగిన ఫోన్ ట్యాపింగ్‌పై సిట్ విచారణ కొనసాగిస్తోంది. ఈ కేసు విచారణలో భాగంగా తెలంగాణ మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావుకు సిట్ అధికారులు నోటీసులిచ్చిన విషయం తెలిసిందే. ఈ క్రమంలో ఎక్స్ వేదికగా సీఎం రేవంత్ రెడ్డిపై ఆగ్రహం వ్యక్తం చేశారు.లేని నివాసానికి రాత్రిపూట వచ్చి గేటుకు నోటీసులు అంటించి.. పైశాచిక ఆనందం పొందడం దారుణం' అని కేటీఆర్ ధ్వజమెత్తారు.ఇది కేవలం 'పైశాచిక ఆనందం' పొందడమేనని కేటీఆర్ విమర్శించారు. చట్టం, న్యాయంపై తమకు పూర్తి విశ్వాసం ఉందని, అక్రమ కేసులను ఎదుర్కొంటామని స్పష్టం చేశారు. రేవంత్‌రెడ్డి చేస్తోన్న ప్రతి తప్పుడు పనిని ప్రజల ముందు పెడతామని, సమయం వచ్చినప్పుడు ప్రజలే బుద్ధి చెబుతారని కేటీఆర్ హెచ్చరించారు.

## నేడు తెలంగాణలో నిరసనలకు పిలుపు

హైదరాబాద్, జనవరి 31: సిట్ విచారణ పేరుతో ఉద్దేశపూర్వకంగా కేసీఆర్‌ను వేధిస్తున్నందుకు నిరసనగా ఆదివారం రాష్ట్రవ్యాప్తంగా బీఆర్ఎస్ నిరసనలకు పిలుపునిచ్చింది. ఈ మేరకు నేతలు నిరసన ప్రదర్శనలు చేయాలని కెటిఆర్ పిలుపునిచ్చారు. ఆదివారం రాష్ట్రమంతటా శాంతియుతంగా ఆందోళనలకు దిగాలని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపునిచ్చారు. రాష్ట్రంలోని 12 వేలకుపైగా గ్రామాల్లో రాష్ట్ర ప్రభుత్వ దిష్టిబొమ్మలను దహనం చేయాలని సూచించారు. నిరసనల్లో భాగంగా ప్రతి మున్సిపల్, నియోజకవర్గ కేంద్రాల్లో బీఆర్ఎస్ శ్రేణులు బైక్ ర్యాలీలు నిర్వహించనున్నాయి. నల్ల జెండాలతో నిరసన ప్రదర్శనలు చేపట్టనున్నారు. ధర్నాలు, రాస్తారోకోల ద్వారా ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఆందోళనలు చేయనున్నారు. మాజీ మంత్రులు, సీనియర్ నేతలు, పార్టీ శ్రేణులు ఆందోళనల్లో పాల్గొనాలని కేటీఆర్ పిలుపునిచ్చారు. నిరసనలు శాంతియుతంగా చేయాలని, పోలీసులతో ఘర్షణలు వద్దని సూచించారు.

# రెబల్స్ బెడద లేకుండా చూసుకోండి

- గెలుపు గుర్రాలకే కాంగ్రెస్ టికెట్లు
- స్థానికంగా గెలిచే వారికే పార్టీ అండ
- కాంగ్రెస్ నేతలకు రేవంత్ సూచన



**హైదరాబాద్, జనవరి 31:** మున్సిపల్ ఎన్నికలను ప్రతిష్టాత్మకంగా తీసుకోవాలని, గెలుపు గుర్రాలకే టికెట్లు ఇవ్వాలని సీఎం రేవంత్ రెడ్డి కాంగ్రెస్ నేతలను కోరారు. ఈ మేరకు పలు సూచనలు చేశారు. తెలంగాణ మున్సిపల్ ఎన్నికలపై కాంగ్రెస్ పార్టీ ఆన్‌లైన్ మీటింగ్ నిర్వహించింది. ఈ జూమ్ మిటింగ్‌లో సీఎం రేవంత్‌రెడ్డి అమెరికా నుంచే పాల్గొని పలు సూచనలు చేశారు. ఈ సమావేశంలో పీసీసీ అధ్యక్షుడు మహేష్‌కుమార్ గౌడ్, పార్టీ రాష్ట్ర వ్యవహారాల ఇన్‌ఛార్జి మీనాక్షి నటరాజన్, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మంత్రులు, పార్టీ సీనియర్ నాయకులు, డీసీసీ అధ్యక్షులు పాల్గొన్నారు. నామినేషన్ల పక్రియ పూర్తి కావడంతో తదుపరి కార్యాచరణపై పార్లమెంట్ నియోజకవర్గ ఇన్‌ఛార్జ్‌లకు, నేతలకు సీఎం దిశానిర్దేశం చేశారు.ఈ ఎన్నికలను ప్రతిష్టాత్మకంగా తీసుకోవాలి. అభ్యర్థుల ఎంపికలో నిర్లక్ష్యం వద్దు. భాజపా, బీఆర్ఎస్ అభ్యర్థులకు దీటుగా కాంగ్రెస్ అభ్యర్థులు ఉండాలి. ప్రతి డివిజన్, ప్రతి వార్డు గెలుపు మనకు ముఖ్యమే. రెబల్స్ విషయంలో మాట్లాడి సమన్వయం చేసుకోవాలి. పార్టీ బలహీనంగా ఉన్న మున్సిపాలిటీలపై ప్రత్యేక దృష్టి పెట్టాలి. నియోజకవర్గ ఇన్‌ఛార్జిలు, మంత్రుల మధ్య అంతరం లేకుండా చూడాలి' అని పార్టీ శ్రేణులకు సీఎం రేవంత్‌రెడ్డి సూచనలు చేశారు. మున్సిపల్ ఎన్నికల సర్వే నివేదికలను టీపీసీసీ చీఫ్ సీఎంకు వివరించారు. కాంగ్రెస్ పార్టీ 90 శాతం స్థానాలను కైవసం చేసుకోవాలని రేవంత్ రెడ్డి టార్గెట్ నిర్దేశించారు. రెబల్స్ లేకుండా జాగ్రత్తలు తీసుకోవాలని ఈ సందర్భంగా ముఖ్యమంత్రి సూచించారు. ఫిబ్రవరి 3 నుంచి రేవంత్ రెడ్డి ఎన్నికల ప్రచారంలో పాల్గొననున్నారు. తెలంగాణలో 7 మున్సిపల్ కార్పొరేషన్లు, 116 మున్సిపాలిటీలకు ఎన్నికలు జరగనున్నాయి. అయితే ఈ ఎన్నికల్లో జీహెచ్ఎంసీకి మినహాయింపునిచ్చారు. మొత్తం 2,996 వార్డులకు పోటీ జరగనుంది. ఈనెల 28 నుంచి ప్రారంభమైన నామినేషన్ల పక్రియ శుక్రవారంతో ముగిసింది. శనివారం నాడు నామినేషన్ల పరిశీలన జరుగనుంది. ఫిబ్రవరి మూడున నామినేషన్ల ఉపసంహరణకు చివరి తేదీ. ఫిబ్రవరి 11న పోలింగ్ జరగనుంది. ఆ రోజు ఉదయం 7:00 గంటల నుంచి సాయంత్రం 5:00 గంటల వరకు పోలింగ్ నిర్వహిస్తారు. ఫిబ్రవరి 13న ఫలితాలు వెలువడనున్నాయి. ప్రస్తుతం అమెరికా పర్యటనలో ఉన్న సీఎం రేవంత్ రెడ్డి.. ఫిబ్రవరి 1న హైదరాబాద్‌కు రానున్నారు. ఆయన వచ్చాక పార్టీ ముఖ్య నేతలతో కీలక సమావేశం నిర్వహించి మున్సిపల్ ఎన్నికలు, ప్రస్తుత రాజకీయ పరిణామాలపై చర్చించనున్నట్లు సమాచారం. ఆపై ఫిబ్రవరి 3 నుంచి విస్తృతంగా ఎన్నికల ప్రచారం నిర్వహించనున్న సీఎం.. పలు జిల్లాల్లో నిర్వహించే ప్రచార సభల్లో పాల్గొననున్నట్లు కాంగ్రెస్ వర్గాలు చెబుతున్నాయి.

# చర్లపల్లి వద్ద విషాద ఘటన

**తల్లీ ఇద్దరు పిల్లలు ఆత్మహత్య.. రైలుకింద పడి బలవన్మరణం**





**హైదరాబాద్, జనవరి 31:** నగరంలో విషాద ఘటన చోటు చేసుకుంది. ఒకే కుటుంబానికి చెందిన ముగ్గురు ఆత్మహత్య చేసుకోవడం తీవ్ర కలకలం రేపుతోంది. రైలుకింద పడి ఓ కుటుంబం బలవన్మరణానికి పాల్పడింది. శనివారం తెల్లవారుజామున చర్లపల్లి – ఘట్కేసర్ రైల్వేస్టేషన్ల మధ్య ఈ ఘటన జరిగింది. ఎంఎంటీఎస్ డౌన్‌లైన్‌లో తల్లి, ఇద్దరు పిల్లలు ఆత్మహత్య చేసుకున్నట్టుగా రైల్వే పోలీసులు గుర్తించారు. మృతులు బోడుప్పల్ హరితహారం కాలనీకి చెందిన పిన్నింటి విజయశాంతి రెడ్డి, విశాల్ రెడ్డి, చైతన్య రెడ్డిగా తెలుస్తోంది. గూడ్స్ రైలు లోకో పైలట్ సమాచారంతో ఈ ఘటన వెలుగులోకి వచ్చింది. సమాచారం అందిన వెంటనే రైల్వే పోలీసులు అక్కడకు చేరుకుని మృతదేహాలను స్వాధీనం చేసుకుని.. పోస్టుమార్టం నిమిత్తం గాంధీ ఆస్పత్రికి తరలించారు. మృతుల వద్ద రైల్వే టికెట్లు, విలువైన వస్తువులు లేవని జీఆర్పీ పోలీసులు వెల్లడించారు. ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. కుటుంబం ఆత్మహత్యకు గల కారణాలు ఏంటి? ఆర్థికపరమైన ఇబ్బందులేమైనా ఉన్నాయా? ఇంకా ఇతర కారణాలా? అనే కోణంలో పోలీసులు విచారణ కొనసాగిస్తున్నారు. ఈ కుటుంబం ఆత్మహత్యతో బోడుప్పల్ హరితహారం కాలనీలో విషాద ఛాయలు అలుముకున్నాయి.

# గోదావరి పుష్కరాలకు సిద్ధం కావాలి

- పుష్కర ఘాట్లు, రహదారులు, దేవాలయ వసతులపై ప్రత్యేక దృష్టి
- విజన్-2047 లక్ష్య సాధనకు కార్యాచరణ ప్రణాళికలు సిద్ధం చేయాలి
- సీఎస్ కే. రామకృష్ణారావు



**హైదరాబాద్, జనవరి 31:** వచ్చే ఏడాది జరగనున్న గోదావరి పుష్కరాలకు సమగ్రంగా సిద్ధమవ్వాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కే. రామకృష్ణారావు అధికారులను ఆదేశించారు. పుష్కర ఘాట్ల అభివృద్ధి, రహదారుల విస్తరణ, మౌలిక వసతుల కల్పనపై తక్షణమే కార్యాచరణ ప్రణాళికలు రూపొందించాలని సూచించారు. గోదావరి నది తీరంలో 69 ప్రాంతాల్లో 74 పుష్కర ఘాట్లను గుర్తించినట్లు అధికారులు సీఎస్‌కు వివరించారు. శనివారం సచివాలయంలో విజన్‌ఉ2047 లక్ష్య సాధనలో భాగంగా రెవెన్యూ, దేవాదాయ, పర్యాటక, క్రీడలు, యువజన సర్వీసులు, రవాణా, ఆర్‌అండ్‌బీ, పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి తదితర శాఖలపై సీఎస్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా యాదాద్రి, వేములవాడ, ధర్మపురి వంటి ప్రముఖ దేవాలయాల్లో జరుగుతున్న అభివృద్ధి పనులు, భక్తులకు కల్పిస్తున్న వసతులు, పారిశుద్ధ్యం, భద్రత, దర్శన క్యూల నిర్వహణ, పార్కింగ్, తాగునీరు, టాయిలెట్లపై ప్రత్యేక దృష్టి పెట్టాలని ఆదేశించారు. 2036 ఒలింపిక్స్ నాటికి రాష్ట్రం నుంచి అంతర్జాతీయ స్థాయి క్రీడాకారులను తయారు చేయాలనే లక్ష్యంతో గ్రామస్థాయి నుంచే క్రీడా ప్రతిభను గుర్తించి శిక్షణ కార్యక్రమాలు చేపట్టాలని తెలిపారు. యంగ్ ఇండియా స్పోర్ట్స్ యూనివర్సిటీ ద్వారా క్రీడల అభివృద్ధికి యువతను మరింత ఆకర్షించే విధానాలు రూపొందించాలని సూచించారు. ఈ సందర్భంగా సీఎం కప్ వాట్సాప్ యాప్‌ను ఆవిష్కరించారు. రాష్ట్ర రహదారుల నిర్మాణం, నిర్వహణ, మరమ్మత్తులకు పెద్దపీట వేయాలని, గ్రామీణఉ పట్టణ ప్రాంతాలను అనుసంధానించే రోడ్ల పనులు వేగవంతం చేయాలని సీఎస్ ఆదేశించారు. అలాగే ప్రభుత్వ ఆసుపత్రులు, భవన నిర్మాణాలు నిర్ణీత గడువులో పూర్తి చేయాలని సూచించారు. ప్రభుత్వ పథకాలు ప్రజలకు సకాలంలో, పారదర్శకంగా అందేలా అధికారులు బాధ్యతతో పనిచేయాలని, వేసవిలో తాగునీటి ఇబ్బందులు తలెత్తకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని తెలిపారు.

# ప్రజాస్వామ్యానికి యువతే పునాది



- గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ
- ఘనంగా 'ఐవిజన్ యూత్ పార్లమెంట్-2025' గ్రాండ్ ఫినాలే
- మంత్రి పొన్నం ప్రభాకర్ హాజరు
- విద్యార్థులు రూపొందించిన 'వైట్ పేపర్'కు ప్రశంసలు



**హైదరాబాద్, జనవరి 31 :** పాఠశాల విద్యార్థుల్లో ప్రజాస్వామ్య విలువలు, పౌర బాధ్యతలపై అవగాహన పెంచే లక్ష్యంతో నిర్వహించిన 'ఐవిజన్ యూత్ పార్లమెంట్-2025' గ్రాండ్ ఫినాలే శనివారం బంజారాహిల్స్‌లోని బీజేఆర్ భవన్‌లో వైభవంగా జరిగింది. హైదరాబాద్ జిల్లా యంత్రాంగం, విద్యాశాఖ సంయుక్తంగా నిర్వహించిన ఈ కార్యక్రమానికి రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ ముఖ్య అతిథిగా, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌరవ అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా గవర్నర్ మాట్లాడుతూ.. యూత్ పార్లమెంట్‌లో పాల్గొన్న విద్యార్థులు కేవలం విద్యార్థులు మాత్రమే కాదని, దేశ భవిష్యత్తును నిర్ణయించే నాయకులు, విధానకర్తలని కొనియాడారు. 2047 లక్ష్యంగా విద్యార్థులు రూపొందించిన 'వైట్ పేపర్' భవిష్యత్ తరాల ఆకాంక్షలను ప్రతిబింబిస్తోందని ప్రశంసించారు. ముఖ్యంగా ఈ కార్యక్రమాల్లో 80 శాతం మంది బాలికలు పాల్గొనడం చూస్తుంటే, దేశంలో మహిళా సాధికారత ఒక నిశ్శబ్ద విప్లవంలా సాగుతోందని వ్యాఖ్యానించారు. అనంతరం ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ఆయన బహుమతులు అందజేశారు. మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ.. విద్యార్థి దశ నుంచే రాజకీయాలు, ప్రజా సమస్యలపై అవగాహన ఉండాలని పిలుపునిచ్చారు. యూత్ పార్లమెంట్, మాక్ అసెంబ్లీ వంటి కార్యక్రమాలు శాసన ప్రక్రియలపై ప్రాయోగిక జ్ఞానాన్ని అందిస్తాయని, ఇలాంటి పోటీలను రాష్ట్రంలోని అన్ని జిల్లాల్లో నిర్వహించాలని అధికారులకు సూచించారు. కలెక్టర్ మాట్లాడుతూ.. తరగతి గదులను ప్రజాస్వామ్యానికి జీవంత ప్రయోగశాలలుగా మార్చాలనే ఉద్దేశంతోనే 'ఐవిజన్' కార్యక్రమాన్ని రూపొందించినట్లు తెలిపారు. 6 నుంచి 11వ తరగతి విద్యార్థుల కోసం నిర్వహించిన ఈ పోటీల్లో 183 ప్రభుత్వ, 50 ప్రైవేట్ పాఠశాలల నుంచి సుమారు 2,000 మంది విద్యార్థులు పాల్గొన్నారని వివరించారు. జిల్లా విద్యాశాఖాధికారి రోహిణి నేతృత్వంలో జరిగిన ఈ కార్యక్రమంలో ఐక్షణ గ్రూప్ ప్రతినిధులు, రోటరీ క్లబ్ సభ్యులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# జీహెచ్ఎంసీ బడ్జెట్‌కు ఆమోదం

**రూ.11,460 కోట్ల బడ్జెట్ ప్రకటన**

**ఫిబ్రవరి 10తో ముగియనున్న పదవీకాలం**



**హైదరాబాద్, జనవరి 31:** గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ పాలక మండలి 2026-27 ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన రూ.11,460 కోట్ల బడ్జెట్‌కు ఆమోదం తెలిపింది. గ్రేటర్ పదవీకాలం ఫిబ్రవరి 10తో ముగియనుంది. ఈ నేపథ్యంలో శనివారం చివరి కౌన్సిల్ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో 2026-27 ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన రూ.11,460 కోట్ల బడ్జెట్‌కు కౌన్సిల్ ఆమోదం తెలిపింది. సమావేశంలో వివిధ పార్టీల కార్పొరేటర్ల మధ్య ఉద్రిక్త వాతావరణం నెలకొంది. కేసీఆర్ హయాంలో జీహెచ్ఎంసీ అప్పుల పాలైందని, అభివృద్ధి జరగలేదని కాంగ్రెస్ కార్పొరేటర్లు ఆరోపించారు. దీనికి వ్యతిరేకంగా బీఆర్ఎస్ కార్పొరేటర్లు ఆందోళన చేశారు. అయితే మేయర్ గద్వాల విజయలక్ష్మి నచ్చచెప్పడంతో ఇరు పార్టీల కార్పొరేటర్లు సర్దుమణిగారు. అనంతరం 2026-27 బడ్జెట్‌కు కౌన్సిల్ ఆమోద ముద్ర వేసింది. బడ్జెట్ పద్దుల్లో జీహెచ్ఎంసీకి వివిధ మార్గాల్లో వచ్చిన ఆదాయం : రూ.6,441కోట్లుగా చూపారు. ఇందులో జీహెచ్ఎంసీ ఖర్చు : రూ.4,057కోట్లు, రెవెన్యూ మిగులు : రూ.2,384 కోట్లు, జీహెచ్ఎంసీ రెవెన్యూ గ్రాంట్స్ : రూ.400 కోట్లుగా చూపారు. కొత్తగా విలీనమైన మున్సిపాలిటీల కోసం కేటాయింపులు: రూ.2,260 కోట్లుగా చూపారు. విలీనమైన 27 మున్సిపాలిటీల నుంచి వచ్చిన రెవెన్యూ : రూ.1,860 కోట్లుగా ప్రకటించారు. ఈ సందర్భంగా మేయర్ గద్వాల విజయలక్ష్మి మాట్లాడుతూ.. 'ఇది మా చివరి సమావేశం. భావోద్వేగంతో కూడుకున్నది. ప్రతి నిర్ణయం వెనుక మా బాధ్యత కనిపించింది. ఉద్యోగులు, సిబ్బంది సమర్థంగా పని చేశారు. నగర అభివృద్ధికి చేసిన కృషి మరువలేనిది. అంతా కలిసికట్టుగా పని చేశారు. ప్రజలకు మెరుగైన సేవల కోసం అనేక కార్యక్రమాలు చేపట్టాం. జాతీయ స్థాయిలో అవార్డులు, రివార్డులు లభించాయి. పదవి ముగిసినా నా బాధ్యత మరువను. నగరం మరింతగా అభివృద్ధి చెందేందుకు నా వంతు కృషి చేస్తాను' అని విజయలక్ష్మి వెల్లడించారు.

# కరీంనగర్ మేయర్ సీటు మాదే

**కేంద్రమంత్రి బండి సంజయ్ ధీమా**



**కరీంనగర్, జనవరి 31:** కరీంనగర్ మేయర్‌తో పాటు మూడు చైర్మన్ పీఠాలు తమవేనని బీజేపీ ఎంపీ, కేంద్ర మంత్రి బండి సంజయ్ ధీమా వ్యక్తం చేశారు. శనివారం కరీంనగర్ కార్పొరేషన్ డివిజన్ ఇంచార్జ్‌లు, కన్వీనర్లు, కో కన్వీనర్లు సమావేశంలో బండి సంజయ్ ఈ వ్యాఖ్యలు చేశారు. అత్యధిక స్థానాలను కైవసం చేసుకోవడమే మా లక్ష్యం. గెలిచే చోట కార్యకర్తలకే సీట్లు ఇస్తున్నాం. గెలిచే అవకాశం లేనిచోట మాత్రమే ప్రత్యామ్నాయ నేతలకు టిక్కెట్లుటిక్కెట్ రాని వారికి నామినేటెడ్, పార్టీ పదవులతో న్యాయం చేస్తాం. తొందరపడి భవిష్యత్తును నాశనం చేసుకోవద్దు. తప్పుడు ప్రచారాలు నమ్మకండి. డివిజన్లలో అందరినీ ఏకతాటిపైకి తీసుకొచ్చి పార్టీని గెలిపించండి' అని పిలుపునిచ్చారు. ఇదిలావుంటే కరీంనగర్ నగరపాలక సంస్థ కార్యాలయంలో నామినేషన్ల పరిశీలన పక్రియ కొనసాగింది. శనివారం డివిజన్ల వారీగా వచ్చిన నామినేషన్లను వేరు చేసి ఒక్కొక్కటిగా రిటర్నింగ్, సహాయ అధికారులు పరిశీలించారు. మొత్తం 1,257 నామినేషన్లు వచ్చాయి. దీనికి 736 మంది దరఖాస్తు చేశారు.



# బడ్జెట్‌లో తెలంగాణకు న్యాయం జరగాలి

**గతంలో లాగా కాకుండా కేటాయింపులు పెరగాలి**

**అన్యయాం జరిగితే బిజెపి ఎంపిలదే బాధ్యత**

**మీడియాతో మంత్రి పొన్నం ప్రభాకర్**

**హైదరాబాద్, జనవరి 31:** కేంద్ర ప్రభుత్వం నేడు ప్రవేశపెట్టే బడ్జెట్‌లో తెలంగాణను నిర్లక్ష్యం చేయొద్దని మంత్రి పొన్నం ప్రభాకర్ పేర్కొన్నారు. తెలంగాణపై కేంద్ర ప్రభుత్వానికి వివక్ష ఉందన్నారు. దానిని సరిదిద్ది కేటాయింపులు చేయాల్సి ఉందన్నారు. తెలంగాణపై బడ్జెట్‌లో వివక్షత చూపిస్తే బీజేపీ ఎంపీలే బాధ్యత వహించాలని చెప్పారు. శనివారం గాంధీభవన్‌లో మంత్రి పొన్నం ప్రభాకర్ మీడియాతో మాట్లాడారు. ఈ పౌర్ణమి తెలంగాణకు వెలుగులు తెస్తుందా..? , చీకటి ఇస్తుందా..? చూడాలని అన్నారు. కేంద్ర బడ్జెట్‌లో ప్రతిసారీ తెలంగాణకు అన్యాయం జరుగుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. కనీసం ఈ బడ్జెట్‌లోనైనా తెలంగాణకు న్యాయం చేయాలని మంత్రి పొన్నం ప్రభాకర్ డిమాండ్ చేశారు. తెలంగాణ ఏర్పాటు, ఉద్యమం పట్ల ప్రధాని నరేంద్రమోదీకి వ్యతిరేకత ఉందన్నారు. రింగ్ రోడ్డు, మెట్రో విస్తరణ, మూసీ ప్రక్షాళన వంటి తెలంగాణ ప్రతిపాదనలపై కేంద్ర ప్రభుత్వం సానుకూలంగా స్పందించాలని సూచించారు. ఈ విషయంపై కేంద్రానికి, బీజేపీకి చివరిసారిగా గుర్తు చేస్తున్నామని పేర్కొన్నారు. తెలంగాణలో ఎనిమిది మంది బీజేపీ ఎంపీలు ఉన్నప్పటికీ కేంద్రం ఎందుకు పట్టించుకోవడం లేదని ప్రశ్నించారు. కేంద్ర విద్యాసంస్థల స్థాపనకు మోదీ ప్రభుత్వం సహకరించాలని కోరారు. ప్రధాని మోదీ, కేంద్ర మంత్రులు తెలంగాణకి వస్తే తాము గౌరవంగా కలుస్తున్నామని ప్రస్తావించారు. పక్క రాష్ట్రాలకి నిధులు కేటాయిస్తే తాము తప్పు పట్టడం లేదని మంత్రి పొన్నం ప్రభాకర్ స్పష్టం చేశారు.

# ట్యాపింగ్ చేయమని ఏ సీఎం చెప్పరు

**ఫోన్ ట్యాపింగ్ పేరుతో రేవంత్ వేధింపులు**

**బీఆర్ఎస్ రాష్ట్ర పార్టీ ప్రధాన కార్యదర్శి ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్**



**సిద్దిపేట, జనవరి 31:** రాజకీయ నేతలకు ఫోన్ ట్యాపింగ్‌కు సంబంధం లేదని బీఆర్ఎస్ రాష్ట్ర పార్టీ ప్రధాన కార్యదర్శి, మాజీ ఐపిఎస్ అధికారి ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ అన్నారు. ఫోన్ నెంబర్లు ఇచ్చి ట్యాప్ చేయమని ఏ ముఖ్యమంత్రి కూడా చెప్పరని అన్నారు. రేవంత్ రెడ్డి అసలు సమస్యలను పక్కదారి పట్టించడం కోసం ఇలా డైవర్షన్ పాలిటిక్స్ చేస్తున్నారని ఆరోపించారు. సిద్దిపేట పట్టణంలోని రంగదాంపల్లి అమర వీరుల స్థూపం వద్ద బీఆర్ఎస్ నాయకులు ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ మీడియాతో మాట్లాడుతూ.. ఫోన్ ట్యాపింగ్ పేరుతో రెండేళ్ల నుంచి బీఆర్ఎస్‌పై వేధింపులు కొనసాగుతున్నాయి. తెలంగాణలో సమస్యలను పక్క దారి పట్టించి.. అలీబాబా 40దొంగలు తరహాలో కాంగ్రెస్ నాయకులు అనేక కుంభకోణాలు చేస్తున్నారు. బీఆర్ఎస్ నాయకుల గొంతు నొక్కడం కోసం సిట్ పేరిట కుట్రలు కొనసాగుతున్నారు. రాజకీయ నాయకులకు ట్యాపింగ్‌తో ఎలాంటి సంబంధం ఉండదు. 1875లోనే ట్యాపింగ్‌పై చట్టం వచ్చింది.ఏ ముఖ్యమంత్రి కూడా ట్యాపింగ్ చేయమని ఎవరికి చెప్పరు. ప్రతిపక్ష నాయకులను వేధించడం కోసం సిట్ వేశారు. విచారణ జరుగుతున్న క్రమంలో వ్యక్తిగత హననం చేసేలా మీడియాకి లీకులు ఇస్తున్నారు. కాంగ్రెస్ కుట్రల నుండి కేసీఆర్ తెలంగాణ తేవడమే నేరమా?. రేవంత్ రెడ్డి కక్షతోనే కేసీఆర్‌కి నోటీసులు ఇస్తూ వేధిస్తున్నారు. రాష్ట్ర మంత్రులు సమ్మక్క సారలమ్మ జాతరకి రమ్మని ఎర్రవెల్లికి వెళ్ళి ఆహ్వానిస్తారు. కానీ, పోలీస్ అధికారులు నంది నగర్ ఇంటి వెళ్లి నోటీసులు ఇస్తారు. ఇది దుర్మార్గమైన చర్య. ప్రతీకార వాంఛతో రేవంత్ రెడ్డి పనిచేస్తున్నారు. ఎలక్షన్ అఫిడవిట్‌లో హరీష్ రావు అడ్రస్ సిద్దిపేటలో ఉంటే హైదరాబాద్ ఇంటి అడ్రస్‌కి నోటీస్ ఇచ్చారు. కేసీఆర్‌కి మాత్రం హైదరాబాద్‌లో నోటీస్ ఇచ్చారు. రేవంత్ రెడ్డికి తెలంగాణ ప్రజలు శిక్ష వేయడం ఖాయం అని ఘాటు విమర్శలు చేశారు.

# బంతిపూల వనంలో గంజాయి మొక్కలు

**దేవాలయ ప్రాంగణలంలో పెంచుతున్న పూజారి**

**సంగారెడ్డి, జనవరి 31:** ఆయన ఒక పూజారి. అయితేనేం...ఏకంగా బంతిపూల వనంలో గంజాయి మొక్కలు పెంచాడు. విషయం తెలుసుకున్న పోలీసులు ఆ బంతిపూల వనంపై రైడ్ చేసి పట్టుకున్నారు. బంతి మొక్కల నడుమ ఉన్న గంజాయి మొక్కలను చూసి ఖంగుతిన్నారు. ఆ గంజాయి మొక్కలు అన్నింటినీ పీకి విలువ కట్టారు. వాటి విలువ సుమారుగా రూ.70 లక్షలు ఉంటుందని పోలీసులు తెలిపారు. సంగారెడ్డి జిల్లా నారాయణఖేడ్ మండలంలోని పంచగం గ్రామంలో ఈ ఘటన చోటుచేసుకుంది. గ్రామంలోని దేవాలయం ప్రాంగణంలోగల బంతిపూల మొక్కల్లో పూజారి ఈ గంజాయి మొక్కలను పెంచారు.






## సంపాదకీయం

# బడ్జెట్ అంటేనే..

## పన్నులు, రాయితీలు.. కోతలు!

బడ్జెట్ అంటేనే..పన్నులు, రాయితీలు..కోతలు..కేటాయింపులు అన్న సంగతి తెలిసిందే. అయితే ఎన్ని బడ్జెట్లు వచ్చినా సగటు భారతీయుడి బతుకుమారడం లేదు. ఉద్యం రాక కొందరు, చేసిన అప్పులు తీర్చ లేక కొందరు..పంటలకు గిట్టుబాటు లేక కొందరు రైతులు..పంటల కోసం చేసిన అప్పులు తీర్చలేక మరికొందరు రైతులు ఆత్మహత్యలు చేసుకుంటున్నారు. దేశంలో మౌళికంగా మార్పులు తీసుకుని వచ్చేలా బడ్జెట ప్రభావం చేయలేకపోతోంది. అనేక విధాలుగా చేసే అవకావం ఉన్నా ప్రభుత్వాలు అచేతనంగా ఉంటున్నాయి. గ్రామీణ ఆర్థిక వ్యవస్థను అర్థం చేసుకోని బడ్జెట్లు ఎన్ని ప్రవేశ పెట్టినా భారత్ ఆర్థిక ప్రగతి గొర్రతోక బెత్తెడే అన్న చందంగా ఉండిపోతోంది. యన ఆరథిక వ్యవస్థలను అర్థం చేసుకోలేక పోతున్నారు. వచ్చే సంపదను వృధా చేస్తున్నారు. ప్రధానంగా రాజకీయంగా వారి దుబారా ఖర్చులకు ఎక్కువ మొత్తం వృదా అవుతోంది. రాజకీయ నేతల జీతాలు, పెన్షన్ల, విమాన ప్రయాణాలు, అద్దెలు, అలవెన్సులు ఇలా చెప్పుకుంటూ పోతే చాంతాండంత జాబితా తయారవుతుంది. వీటిలో కోతపెట్టే పని ఏ బడ్జెట్ చేయలేక పోయింది. మోడీ గత 12 ఏళ్లుగా కూడా ఈ పనిచేయలేదు. ఇకముందు చేస్తారన్న గ్యారెంటీ లేదు. రాజకీయ నాయకుల విలాసాలకు ప్రజల డబ్బు ఖర్చు పెట్టాల్సి వస్తోంది. ప్రజలేమో అధికర ధరలు, పన్నులు, అప్పులతో తిప్పలు పడుతున్నారు. ఇక బడ్జెట్ విషయానికి వస్తే...గతంలో.. సంప్రదాయకంగా ఫిబ్రవరి చివరి రోజున సాయంత్రం 5 గంటలకు బడ్జెట్ ను ప్రవేశపెట్టేవారు. ఇంగ్లాండ్, భారత్ లలో ఒకేసారి ప్రకటనలు చేయగలిగే వలసరాజ్యాల యుగం నాటి సంప్రదాయంగా ఈ సమయం ఉంది. అయితే భారతదేశం లండన్ సమయం కంటే 4 గంటల 30 నిమిషాలు ముందుంది. కాబట్టి ఇండియాలో సాయంత్రం 5 గంటలకు బడ్జెట్ ను సమర్పించడం వల్ల యూకేలో మరుసటి రోజు ఉదయం పూట జరుగుతుంది. అయితే 1999లో అటల్ బిహారీ వాజ్‌పేయి ప్రభుత్వంలో అప్పటి ఆర్థిక మంత్రి యశ్వంత్ సిన్హా ఉదయం 11 గంటలకు బడ్జెట్‌ను ప్రవేశపెట్టి.. తొలిసారి సమయాన్ని మార్చారు. అప్పటి నుంచి బడ్జెట్‌లను ఉదయం 11 గంటలకు ప్రవేశపెడుతున్నారు. ఒకప్పుడు బడ్జెట్‌ను ఫిబ్రవరి నెల చివరి రోజున ప్రవేశపెట్టేవారు. ఇది బ్రిటీష్ కాలం నుంచి వస్తున్న ఆచారం. అయితే 2017లో మోదీ ప్రభుత్వం ఈ పాత సంప్రదాయాన్ని మార్చేసింది. నాటి ఆర్థిక మంత్రి అరుణ్ జైట్లీ బడ్జెట్ తేదీని ఫిబ్రవరి 1కి మార్చారు. మన దేశంలో కొత్త ఆర్థిక సంవత్సరం ఏప్రిల్ 1న మొదలవుతుంది. ఫిబ్రవరి చివరలోబడ్జెట్ ప్రవేశపెడితే, దానిపై చర్చలు ముగిసిన.. నిధులు విడుదలయ్యే సరికి మే లేదా జూన్ నెల వచ్చేది. దీనివల్ల కొత్త పథకాలు ప్రారంభం కావడానికి ఆలస్యమయ్యేది. అందువల్ల ఫిబ్రవరి 1నే బడ్జెట్ ప్రవేశపెడితే.. ఏప్రిల్ 1 నాటికి అన్ని పక్రియలు పూర్తవుతాయి. 2017 నుంచి ఈ కారణంతోనే ఫిబ్రవరి 1న బడ్జెట్ ప్రవేశ పెడుతున్నారు. ఇకపోతే దేశ చరిత్రలోనే తొలిసారిగా ఆదివారం నాడు కేంద్ర బడ్జెట్ ప్రవేశపెట్టబోతున్నారు. ఫిబ్రవరి 1 ఆదివారం అయినా సంప్రదాయం మేరకు బడ్జెట్ ప్రతిపాదనలకు పార్లమెంట్ సిద్దంగా ఉంది. వరుసగా 9వసారి ఫిబ్రవరి 1న ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ పార్లమెంటులో బడ్జెట్ ను ప్రవేశపెడతారు. ఆదాయపు పన్ను స్లాబ్‌లలో ఏవైనా మార్పులు ఉంటాయా? అని మధ్యతరగతి ప్రజలు ఆశగా ఎదురుచూస్తున్నారు. ముఖ్యంగా స్టాండర్డ్ డిడక్షన్ పరిమితిని పెంచుతారని ప్రచారం జరుగుతోంది. ఈ ప్రకటనలు మీ భవిష్యత్తు పొదుపు, పన్ను బాధ్యతలపై నేరుగా ప్రభావం చూపుతాయి. గ్యాస్ సిలిండర్ ధరల సవరణ ప్రతి నెల ఒకటో తేదీన ఆయిల్ కంపెనీలు ఎల్‌పీజీ ధరలను సమీక్షిస్తాయి. అంతర్జాతీయంగా క్రూడ్ ఆయిల్ ధరల్లో వస్తున్న మార్పుల వల్ల ఫిబ్రవరి 1 ఉదయం 6 గంటలకే కొత్త ధరలు వెల్లడికానున్నాయి. కమర్షియల్ సిలిండర్లతో పాటు డొమెస్టిక్ గ్యాస్ ధరలు తగ్గుతాయా లేదా పెరుగుతాయా అనేది నేడు తేలిపోతుంది.బ్యాంకింగ్, సేవింగ్స్ ఖాతాల్లో మార్పులు ఫిబ్రవరి 1 నుంచి ఐసీఐసీఐ , హెచ్‌డిఎఫ్‌సి వంటి ప్రధాన బ్యాంకులు తమ సేవా రుసుములను మార్చుతున్నాయి. ముఖ్యంగా క్రెడిట్ కార్డ్ రివార్డ్ పాయింట్లు, రెంట్ పేమెంట్స్‌పై అదనపు ఛార్జీలు , మినిమమ్ బ్యాలెన్స్ మెయింటెనెన్స్ నియమాలు మారబోతున్నాయి. కొన్ని బ్యాంకులు తమ ఫిక్స్‌డ్ డిపాజిట్ వడ్డీ రేట్లను కూడా సవరించే అవకాశం ఉంది. ఇవన్నీ ఇలావుంటే దేశ ద్రవ్యలోటు 2025 డిసెంబరు చివరకు రూ.8.55 లక్షల కోట్లుగా నమోదైంది. 2025-26 ఆర్థిక సంవత్సరానికి ద్రవ్యలోటు, జీడీపీలో 4.4శాతం లేదా రూ.15.69 లక్షల కోట్లుగా ఉండొచ్చని కేంద్రం అంచనా వేసింది. ఈ అంచనాల్లో తాజా గణాంకాలు 54.5 శాతానికి సమానం. 2024-25 ఇదే సమయంలో ద్రవ్యలోటు బడ్జెట్ లక్ష్యంలో 56.7 శాతంగా ఉంది. ప్రభుత్వ ఆదాయ, వ్యయాల వ్యత్యాసాన్ని ద్రవ్యలోటుగా పరిగణిస్తారు. కంట్రోలర్ జనరల్ ఆఫ్ అకౌంట్స్ గణాంకాల ప్రకారం.. డిసెంబరు చివరకు ప్రభుత్వానికి రూ.25.25 లక్షల కోట్ల ఆదాయం వచ్చింది. బడ్జెట్ అంచనాల్లో ఈ మొత్తం 72.2 శాతానికి సమానం. ఇందులో రూ.19.39 లక్షల కోట్లు పన్నుల రూపేణ, రూ.5.39 లక్షల కోట్లు పన్నేతర ఆదాయంగా లభించింది. రుణ రహిత పెట్టుబడి సాధనాల్లో రూ.46,047 కోట్లు సమకూరాయి. ఏప్రిల్- డిసెంబరు నెలల్లో పన్ను ఆదాయంలో వాటా రూపేణ రాష్ట్రాలకు రూ.10.38 లక్షల కోట్లు బదిలీ చేశారు. 2024-25 ఇదే కాలంలో బదిలీ చేసిన మొత్తం కంటే ఇది రూ.1.37 లక్షల కోట్లు అధికం. ఏప్రిల్-డిసెంబరులో మొత్తం ప్రభుత్వ వ్యయాలు రూ.33.8 లక్షల కోట్లకు చేరాయి. బ్జడెట్ అంచనాల్లో ఇవి 66.7 శాతానికి సమానం. ఇందులో రూ.25.93 లక్షల కోట్లు రెవెన్యూ వ్యయాలు కాగా.. రూ.7.87 లక్షల కోట్లు పెట్టుబడి వ్యయాలు. రెవెన్యూ వ్యయాల్లో రూ.9.11 లక్షల కోట్లు వడ్డీ చెల్లింపులకు, రూ.3.17 లక్షల కోట్లు ప్రధాన రాయితీలకు వెచ్చించారు. ఇంతగా లోటు ఉన్నప్పటికీ ఆదాయం బాగానే ఉంటోంది. అంటే వృధా ఖర్చుల కారణంగా ద్రవ్యలోటు పెరుగుతోంది. దీనికి నిర్మలమ్మ సమాధానం బడ్జెట్‌లో లభిస్తుందా లేదా అన్నది చూడాలి. వృధాఖర్చుల, అనవసర పథకాలు వంటివన్నీ పక్కన పెడితే తప్ప దేశం గట్టెక్కదు.

# నేడు పార్లమెంట్ ముందుకు బడ్జెట్

- 11 గంటలకు బడ్జెట్ ప్రసంగం
- ప్రవేశ పెట్టనున్న నిర్మలాసీతారామన్
- ఆదాయపు పన్ను మినహాయింపులపైనే అందరి చూపు



**న్యూఢిల్లీ, జనవరి 31 :** కేంద్రమంత్రి నిర్మలా సీతరామన్ ఆదివారం బడ్జెట్ ప్రవేశ పెట్టనున్నారు. ఈ వార్షిక బడ్జెట్ ఎప్పటిలాగే కొన్ని మెరుపులు, మరికొన్ని విరుపులు ఉండేలా ఉంటుందన్న చర్చ సాగుతోంది. పెద్దగా ప్రభావితం కాకపోవచ్చన్న అభిప్రాయాలు వ్యక్తం అవుతున్నాయి. ఉదయం 11 గంటలకు సభ ప్రారంభం కాగానే లోక్‌సభలో బడ్జెట్ ప్రవేశ పెడతారు. బడ్జెట్ ప్రసంగం అనంతరం సభ వాయిదా పడుతుంది. అయితే ఆదివారం ప్రవేశ పెట్టనున్న కేంద్ర ఆర్థిక బ్జడెట్ 2026 కోసం అందరూ ఎంతో ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు. ముఖ్యంగా పన్ను చెల్లింపుదారులు తమకు ఊరట లభించేలా బ్జడెట్ ఉంటుందనే ఆశతో ఉన్నారు. వారి ఆశలు నిజం చేసే దిశగానే కేంద్రం బ్జడెట్ ఉండనుందని సమాచారం. పన్నుల విషయంలో కీలక మార్పులు జరగవచ్చని ఆర్థిక నిపుణులు చెబుతున్నారు. బడ్జెట్ 2026లో ఆదాయపు పన్ను నిబంధనలో పలు మార్పులు రానున్నాయి. ముఖ్యంగా ఉద్యోగులు, స్వయం ఉపాధి పొందుతున్న వ్యక్తులు, సీనియర్ సిటిజన్లకు లాభం చేకూరేలా ఈ మార్పులను కేంద్రం తీసుకువస్తుందని సమాచారం. పన్ను నిర్మాణాన్ని సరళీకృతం చేయడం, పన్ను విషయంలో భారాన్ని తగ్గించడం, పారదర్శకత, డిజిటల్ పన్ను వ్యవస్థను ఎంచుకోవడానికి ఎక్కువ మందిని ప్రోత్సహించడమే లక్ష్యంగా బడ్జెట్ ఉండనుందన్న వార్తలు వస్తున్నాయి. పాత ఆదాయపు పన్ను చట్టం 1961 నుంచి.. కొత్త ఆదాయపు పన్ను చట్టం 2025 వరకు సరళమైన పరివర్తనలపై ప్రభుత్వం దృష్టి సారిస్తోంది. సత్వర పన్ను వాపసులు, సరళీకృత సమ్మతి కీలక లక్ష్యాలుగా ఉండనున్నాయని సమాచారం. వార్షిక సమాచార ప్రకటన, పన్ను చెల్లింపుదారుల సమాచార సారాంశం వంటి వ్యవస్థలు పన్ను దాఖలును సులభతరం చేశాయి. డిజిటల్ వ్యవస్థను మరింత నమ్మదగినదిగా, పారదర్శకంగా మార్చడంపై బడ్జెట్ 2026 దృష్టి సారించే అవకాశముంది. ఏఐని సరిగ్గా ఉపయోగించినట్లయితే పన్ను రిటర్న్‌లను ఆటోమేటిక్‌గా దాఖలు చేయొచ్చని, లోపాలను తగ్గించవచ్చని ఆర్థిక నిపుణులు అభిప్రాయపడుతున్నారు. పన్ను వాపసుల కోసం రియల్‌టైమ్ ట్రాకింగ్ వ్యవస్థ కూడా సాయపడనుంది. ఆదాయపు పన్ను కేసుల వేగవంతమైన పరిష్కారంపై ప్రాధాన్యం, క్రిప్టో, డిజిటల్ ఆస్తులపై స్పష్టమైన నియమాలకు ఉపయోగ పడుతుంది. మరోవైపు.. కొత్త పన్ను విధానం వచ్చినప్పటికీ కొన్ని అంశాల్లో పాత పన్ను విధానం అందుబాటులో ఉంటుందని సమాచారం. ముఖ్యంగా గృహ రుణాలు, బీమా ప్రీమియంలు, పదవీ విరమణ పొదుపులు, ఇతర పెట్టుబడులకు సంబంధించిన పన్ను తగ్గింపులకు సంబంధించి పాత విధానాలే ఉంటాయని తెలుస్తోంది. బాగా పన్ను రాయితీ కలిగిన వారు పాత పన్ను విధానం నుంచి ప్రయోజనం పొందడం కొనసాగించవచ్చు. అయితే తక్కువ పన్ను మినహాయింపులు ఉన్న వ్యక్తులు కొత్త విధానాన్ని మరింత ఆకర్షణీయంగా భావించవచ్చని నిపుణులు చెబుతున్నారు. సరైన విధానాన్ని ఎంచుకోవడం ప్రతి ఆర్థిక సంవత్సరంలో ఒక ముఖ్యమైన నిర్ణయం అవుతుంది. విద్యా, గృహ ఖర్చులు, రోజువారీ జీవన వ్యయాలను నిర్వహించే కుటుంబాలకు ఈ మార్పులు ఆర్థికంగా ఊపిరి పీల్చుకునే అవకాశాన్ని అందించవచ్చు. 2026లో ఆదాయపు పన్ను నియమాల మార్పు నుంచి సీనియర్ సిటిజన్లు కూడా ప్రయోజనం పొందవచ్చు. ముఖ్యంగా పెన్షన్ ఆదాయం, వాటి వడ్డీ ఆదాయాలపై సరళీకృత పన్ను విధించడం ద్వారా పన్ను దాఖలును సులభతరం చేస్తాయి. ఏది ఏమైనప్పటికీ.. ట్యాక్స్ ప్లేయర్లకు కేంద్రం శుభవార్త చెప్పనుందని ఆర్థిక నిపుణులు బలంగా చెబుతున్నారు. గత సంవత్సరం ప్రవేశ పెట్టిన పన్ను విధానం పెద్దగా ప్రయోజనకారిగా లేదన్న విమర్శలు వచ్చాయి.

# అమెరికాతో ఒప్పందంపై తొందరలేదు

## ఈయూతో ఒప్పందంతో దేశానికి మేలు

### అమలయ్యే తేదీని త్వరలో ప్రకటిస్తాం : వాణిజ్య మంత్రి పియూష్



**న్యూఢిల్లీ, జనవరి 31:** ఇటీవల భారత్ యూరోపియన్ యూనియన్‌తో స్వేచ్ఛా వాణిజ ఒప్పందం కుదుర్చుకుంది. ఈ పరిణామం తర్వాత అమెరికాతో కూడా స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందం భారత్ కుదుర్చుకుంటుందా? అనే ప్రశ్నకు భారత వాణిజ్య మంత్రి పియూష్ గోయల్ లేదని జవాబిచ్చారు. ఆయన ఓ జాతీయ పత్రికకు ఇచ్చిన ఇంటర్వ్యూలో పలు విషయాలను వెల్లడించారు. రష్యాతో చమురును కొనుగోలు చేస్తున్నందుకు భారత్‌పై అమెరికా 50 శాతం పన్నుల్ని విధిస్తున్నట్లు అమెరికా అధ్యక్షుడు ట్రంప్ ప్రకటించారు. అమెరికా బెదిరింపులకు లొంగి.. స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందానికి భారత్ లొంగిపోయిందనే వార్తలొచ్చాయి. అయితే.. అమెరికాతో వాణిజ్య ఒప్పందం ముగింపు దిశగా సాగుతుందని పీయుష్ గోయల్ తాజాగా అన్నారు. ఇయుతో భారత్ కుదుర్చుకున్నది మంచి ఒప్పందం. ఈ ఒప్పందం విషయంలో మేము చాలా చురుగ్గా పాల్గొన్నాము. ఈ ఒప్పందం విషయంలో ఇరుపక్షాలు సంతృప్తి చెందాయి. ఈ ఒప్పందం ఎప్పుడు అమల్లోకి వస్తుందో తేదీని త్వరలో ప్రకటించనున్నట్లు ఆయన ఈ ఇంటర్వ్యూలో చెప్పారు. ÷ూగా, అమెరికాతో భారత్ వాణిజ్య ఒప్పందం చేసుకుంటుందా? అని ప్రశ్నించగా.. అమెరికాతో ఒప్పందం విషయంలో కానీ.. ఆ దేశంతో పరిష్కరించుకోవాల్సిన సమస్యలు కానీ ఏమీ లేవని నేనకుటున్నాను. కానీ ప్రస్తుతం మేము అమెరికాతో ఒప్పందం చేసుకోకూడదని అనుకుంటున్నాము. ఆ దేశంతో ఒప్పందం ముగించాలనే ఆలోచిస్తున్నాము అని గోయల్ అన్నారు. ÷నడా ప్రధాని మార్క్ కార్నీ ఈ ఏడాది మార్చిలో భారత్‌లో పర్యటించనున్నారు. ఈ నేపథ్యంలో కెనడాతో భారత్ వాణిజ్య ఒప్పందం కుదుర్చుకునే అవకాశముందని గోయల్ తెలిపారు.



# డిపాజిట్లను, ఈక్విటీలను ఒకే రకంగా చూడాలి

### పన్నుల సమానత్వం పాటిస్తే మంచిది: ఎస్‌బీఐ చీఫ్

**ముంబయి, జనవరి 31:** బ్యాంకు డిపాజిట్లు, ఈక్విటీ ఇన్వెస్ట్‌మెంట్ల నుంచి వచ్చే రిటర్నులపై పన్ను విషయంలో సమానత్వం ఉండాలని ఎస్‌బిఐ ఛైర్మన్ కోరారు. ఈ మేరకు స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియాఛైర్మన్ చల్లా శ్రీనివాసులు శెట్టి కీలక వ్యాఖ్యలు చేశారు. మంబయిలో జరిగిన ఓ బ్యాంక్ ఈవెంట్‌లో పాల్గొన్న సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడారు. బడ్జెట్‌కు ముందు ఆయన చేసిన వ్యాఖ్యలు ప్రాధాన్యం సంతరించుకున్నాయి. పొదుపు సాధనాల విషయంలో ప్రపంచంలో ఎక్కడా అసమానతలు లేవని, భారత్‌లోనూ ఇదే విధానం ఉండాలన్నారు. ప్రస్తుతం బ్యాంకు డిపాజిట్లపై వచ్చే వడ్డీ ఆదాయంపై పన్ను శ్లాబు ప్రకారం 30 శాతం వరకు పన్ను పడుతోంది. అదే లిస్టెడ్ ఈక్విటీలపై లాంగ్-టర్మ్ క్యాపిటల్ గెయిన్స్ కింద రూ.1.25 లక్షలు దాటాక 12.5 శాతం, షార్ట్-టర్మ్ క్యాపిటల్ గెయిన్స్‌పై 15-20 శాతం మాత్రమే పన్ను పడుతోంది. ఈ కారణంగానే మదుపుదారులు ఎక్కువ రిటర్నుల కోసం ఈక్విటీ మార్కెట్లవైపు మొగ్గు చూపుతున్నారు. దీనివల్ల బ్యాంకుల్లో డిపాజిట్లు తగ్గుముఖం పడుతున్నాయని, రుణాల జారీకి నిధుల కొరత ఏర్పడుతోందని బ్యాంకర్లు చెబుతున్నారు. ఈ నేపథ్యంలో ఈక్విటీ, బ్యాంకు డిపాజిట్లను ఒకే విధంగా పరిగణించాలని శ్రీనివాసులు శెట్టి కోరారు. ఈక్విటీ ఇన్వెస్ట్‌మెంట్లకు గతంలో ఇచ్చిన పన్ను ప్రోత్సాహకాలు అప్పటి పరిస్థితులకు సరైనవే.. కావొచ్చుని, ఇప్పుడు ఈక్విటీ మార్కెట్లపై ఆసక్తి పెరిగిన నేపథ్యంలో ప్రత్యేకంగా చూడాల్సిన అవసరం లేదని అభిప్రాయపడ్డారు.

# బడ్జెట్ ఆమోదంలో కాంగ్రెస్ విఫలం

### మరోమారు అమెరికాకు తప్పని షట్‌డౌన్

**వాషింగ్టన్, జనవరి 31:** అమెరికా ప్రభుత్వం మరోసారి షట్ డౌన్ అయింది. 2026 బడ్జెట్ ఆమోదానికి విధించిన గడువు అర్ధరాత్రితో ముగియడంతో ప్రభుత్వ కార్యకలాపాలు పాక్షికంగా నిలిచి పోనున్నట్లు అంతర్జాతీయ మీడియా శనివారం వెల్లడించింది. అమెరికాలో డొనాల్డ్ ట్రంప్ సర్కార్ ప్రవేశపెట్టిన బడ్జెట్ ప్రతిపాదనలను ఆమోదించడంలో కాంగ్రెస్ విఫలం కావడంతో ప్రభుత్వం మరోసారి షట్ డౌన్ లోకి వెళ్లిపోయింది. 2026 సంవత్సరానికి ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ ను ఆమోదించడానికి అర్ధరాత్రి వరకూ గడువు ఉన్నా.. ఆ లోపు దాన్ని కాంగ్రెస్ ఆమోదించలేకపోయింది. ఈ నేపథ్యంలో నిర్ణీత గడువును కాంగ్రెస్ దాటవేయడంతో ప్రభుత్వం శనివారం పాక్షికంగా షట్ డౌన్ అయింది. దీంతో పలు సేవలు నిలిచిపోబోతున్నాయి. షట్‌డౌన్ స్వల్పకాలికంగా ఉండవచ్చని సెనేటర్లు చెబుతున్నారు. మరోవైపు గడువుకు ముందు బడ్జెట్ పై ఎలాంటి ఒప్పందం కుదరకపోవడంతో, తాత్కాలిక లేదా పూర్తి-సంవత్సర నిధుల చర్యను కాంగ్రెస్ ఆమోదించే వరకు కీలకం కాని పలు ప్రభుత్వ కార్యకలాపాల్ని నిలిపేస్తున్నారు. సభ తిరిగి సమావేశం అయ్యాక సెనేట్ మద్దతు ఉన్న ఒప్పందాన్ని ఆమోదించడానికి తగినంత మద్దతును కూడగట్టడానికి చట్టసభ సభ్యులు ప్రయత్నాలు కొనసాగిస్తున్నారు. తాజా పరిణామాల నేపథ్యంలో ?. అమెరికాలో దాదాపు మూడో వంతు ప్రభుత్వ కార్యకలాపాలు ప్రభావితమయ్యాయి.



విద్య, ఆరోగ్యం, గృహ నిర్మాణం, రక్షణను నిర్వహించే అనేక ఏజెన్సీలలో షట్‌డౌన్ చర్యలు ప్రారంభమయ్యాయి. ప్రభుత్వ విభాగాలు రాత్రికి రాత్రే షట్‌డౌన్ ప్రణాళికలను అమలు చేయడం ప్రారంభించాలని భావించాయి. కానీ ఇది తాత్కాలికమేనన్న అంచనాలతో ఆ ప్రతిపాదన విరమించుకున్నాయి. వచ్చే వారం ప్రారంభంలో కాంగ్రెస్ ఊహించిన విధంగా ప్యాకేజీని ఆమోదిస్తే, కొన్ని రోజుల్లో నిధుల పునరుద్ధరణ ఉంటుందని అంచనా వేస్తున్నారు. షట్‌డౌన్ కొనసాగితే మాత్రం పదివేల మంది ప్రభుత్వ కార్మికులు జీతం లేని సెలవును ఎదుర్కోవలసి రావచ్చు, లేదా నిధులు అందేవరకు జీతం లేకుండా పని చేయాల్సి రావచ్చు.

## మొక్కను నాటి..పుట్టినరోజు వేడుకలు



**కోస్గి మండలం, జనవరి,31(సమయం న్యూస్) :** ఓ చిన్నారి విద్యార్థి తన పుట్టినరోజున మొక్కను నాటి దానిని సంరక్షిస్తానని ప్రతిజ్ఞ చేసి తోటి విద్యార్థులకు ఆదర్శంగా నిలిచాడు. నారాయణపేట జిల్లా కోస్గి మండలం మీర్జాపూర్ గ్రామ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలోని ఎర్త్ క్లబ్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో ఆరవ తరగతి విద్యార్థి రోహిత్ కుమార్ శనివారం అరుదైన రకానికి చెందిన జామ మొక్కను పాఠశాల ఆవరణలో నాటి తన జన్మదిన వేడుకలను జరుపుకున్నాడు. పర్యావరణ పరిరక్షణ కోసం తన వంతు బాధ్యతగా మొక్కను నాటడం జరిగిందని ఈ సందర్భంగా విద్యార్థులతో రోహిత్ కుమార్ అన్నారు. అనంతరం తోటి మిత్రులకు మిఠాయిలు పంచి పెట్టగా అందుకు ప్రతిగా వారు బహుమతులు అందించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు జనార్దన్ రెడ్డి, ఎర్త్ క్లబ్ సమన్వయకర్త వార్ల మల్లేశం, ఉపాధ్యాయులు త్రిగుణాకర శాస్త్రి, సంతోష్ కుమార్, మల్లయ్య, భీమయ్య, రహమత్ పాష రాజమణి తదితరులు పాల్గొన్నారు.

## ఐఐటీ హైదరాబాద్ ఎక్స్‌పోజర్ విజిట్ కు తరలివెళ్లిన పారిశుద్ధ్య కార్మికుల పిల్లలు



**హైదరాబాద్, జనవరి 31( సమయం న్యూస్) :** జీహెచ్ఎంసీ పారిశుద్ధ్య కార్మికుల పిల్లల జీవితాల్లో ఆశల దీపం వెలిగించే వినూత్న కార్యక్రమానికి తొలిసారి శ్రీకారం చుట్టింది.

శనివారం దేశంలోని ప్రతిష్టాత్మక విద్యా సంస్థలలో ఒకటైన ఐఐటీ హైదరాబాద్ కు పారిశుద్ధ్య కార్మికుల పిల్లల ను ఎక్స్‌పోజర్ విజిట్ జీహెచ్ఎంసీ తీసుకెళ్ళింది. ప్రతి సర్కిల్ నుంచి ముగ్గురు చొప్పున సుమారు 180 మందిని 6 బస్సు ల ద్వారా ఐఐటీ హైదరాబాద్ క్యాంపస్ సందర్శనకు జీహెచ్ఎంసీ అధికారులు తీసుకెళ్లనున్నారు. ఉదయం 10:30 గంటల నుండి సాయంత్రం 4:30 గంటల వరకు ఈ విజిట్ కొనసాగుంది. ఈ విజిట్ ద్వారాఐఐటీ అధ్యాపకులు, విద్యార్థులతో పరస్పర చర్య, అకడమిక్ భవనాలు, గ్రంథాలయాలు, ఇన్నోవేషన్ సెంటర్ల సందర్శన, ప్రేరణాత్మక సమావేశాల ద్వారా ఈ పిల్లలకు ఒక ప్రపంచ స్థాయి విద్యా వాతావరణాన్ని జీహెచ్ఎంసీ పరిచయం చేయనుంది. చాలా మంది పిల్లలు తొలిసారి ప్రపంచ స్థాయి విద్యా సంస్థను సందర్శించనున్నారు. ఈ కార్యక్రమాన్ని ఐఐటీ హైదరాబాద్‌లోని ఈ-సెల్ సహకారంతో నిర్వహిస్తున్నట్లు జీహెచ్ఎంసీ నిర్వహిస్తుంది. రవాణా, భోజనం, భద్రత, మార్గదర్శక సహాయం వంటి అన్ని ఏర్పాట్లు ప్రత్యేకంగా చేపట్టి, ప్రతి పిల్లవాడికి ఆత్మవిశ్వాసం కలిగించేలా జిహెచ్ఎంసి చర్యలు తీసుకుంటుంది. జీహెచ్ఎంసీ పారిశుద్ధ్య కార్మికుల పిల్లల ను ఐఐటీ హైదరాబాద్ క్యాంపస్ ఎక్స్పోజర్ విజిట్ కు తీసుకెళుతుండడం పట్ల జిహెచ్ఎంసినిపలువురు ప్రశంసిస్తున్నారు.

## పుడమి తల్లికి హారం వృక్ష సంపద



**సంగారెడ్డి, జనవరి 31( సమయం న్యూస్). :** తారా ప్రభుత్వ కళాశాల సంగారెడ్డిలో ఎకో క్లబ్ ఆధ్వర్యంలో మదర్ ట్రీ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగిందని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ప్రవీణ తెలిపారు. వృక్ష సంపద పుడమి తల్లి రక్షణ వంటిదని, వృక్షాలను కాపాడి పర్యావరణాన్ని పరిరక్షించే బాధ్యత మన అందరిని వృక్షాలు మానవ జీవన విధానంలో ఒక భాగమని తెలిపినారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఈ చెట్టుకు పూజా కార్యక్రమాలు నిర్వహించి వృక్షాలను కాపాడుతామని జీవరాశి మొనగాడు లో భాగస్వాముల మోగుతామని వాతావరణ కాలుష్యాన్ని తొలగించడానికి తమ వంతు కృషి చేస్తామని వృక్షా జంతువు జీవజాల మనుగడను కాపాడుతామని పుడమి తల్లి అభివృద్ధిలో భాగస్వాముల మవుతామని ప్రతిజ్ఞ చేయించడం జరిగింది. వృక్షాలు కూడమి తల్లికి హారము వంటివని ప్రకృతి పరిశుద్ధంగా ఉంటుందని ప్రకృతి అందాలు జంతు జీవరాశి కి ప్రశాంతతను కలిగిస్తాయని తెలిపినారు ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపల్స్, ఏకో క్లబ్ కన్వీనర్ డాక్టర్ సోఫియా రాణి, ఎన్ఎస్ఎస్ అధికారులు, ఎన్సిసి అధికారి, కళాశాల వివిధ విభాగ దిపతులు, అధ్యాపక బృందము, విద్యార్థులు పాల్గొన్నారు.

## ప్రజావాణి తాత్కాలిక వాయిదా



**మెదక్ జనవరి31( సమయం న్యూస్) :** మున్సిపల్ ఎన్నికలు పూర్తయ్యే వరకు కలెక్టరేట్ కార్యాలయం తో పాటు మున్సిపల్ ఎన్నికలు జరుగు మున్సిపాలిటీ ఏరియాలలో ప్రతి సోమవారం నిర్వహించే ప్రజావాణి తాత్కాలిక వాయిదా. జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్మున్సిపల్ ఎన్నికల నిర్వహణ ప్రక్రియ కొనసాగుతున్న నేపథ్యంలో, ఎన్నికలు పూర్తయ్యే ప్రజావాణి కార్యక్రమాన్ని కలెక్టరేట్ కార్యాలయంతో పాటు, ఎన్నికలు జరుగు మున్సిపాలిటీ ఏరియాలలో తాత్కాలికంగా వాయిదా చేసినట్లు జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ తెలిపారు. జిల్లా యంత్రాంగం మొత్తం పురపాలక ఎన్నికల విధుల్లో నిమగ్నమై ఉన్నందున ప్రతి సోమవారం కలెక్టరేట్ కార్యాలయంతో పాటు ఎన్నికల జరుగు మున్సిపాలిటీ ఏరియాలలో నిర్వహించే ప్రజావాణి కార్యక్రమాన్ని తాత్కాలికంగా వాయిదా వేసినట్లు ఆయన పేర్కొన్నారు. ఎన్నికల ప్రక్రియ ముగిసిన అనంతరం ప్రతి సోమవారం జరిగే ప్రజావాణి కార్యక్రమాన్ని కలెక్టరేట్ కార్యాలయంతో పాటు, మున్సిపాలిటీ ఏరియాలలో కూడా యధావిధిగా నిర్వహిస్తామని తెలిపారు. ప్రస్తుతానికి మండలాలలో ప్రజావాణి యధావిధిగా కొనసాగుతుందని ప్రజల వినియోగించుకోవాలని వెల్లడించారు. ప్రజలు ఈ విషయాన్ని గమనించి యంత్రాంగానికి సహకరించాలని ఆయన సూచించారు.

# ప్రజల నడకకు సౌకర్యం, భద్రత గా ఫుట్ పాత్‌లు

- జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి



**ఖమ్మం, జనవరి 31: ( సమయం న్యూస్ ) :** ఖమ్మం నగరంలో ఆధునిక మౌళిక వసతులతో పాటు ప్రజలకు నడకలో సౌకర్యం, ఆర్యోగం, భద్రత కల్పించే విధంగా ఫుట్ పాత్ ల నిర్మాణం చేపట్టాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు. నగరంలో చేపడుతున్న అభివృద్ధి పనుల పురోగతిని శనివారం మున్సిపల్ కార్పొరేషన్ కమీషనర్ అభిషేక్ అగస్త్య తో కలిసి జిల్లా కలెక్టర్ తనిఖీలు చేశారు. ఎస్ఆర్ ఊబీజిఎన్ఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల పరిసర ప్రాంతం నుండి చేపట్టనున్న ఫుట్‌పాత్ పై వినూత్నంగా గ్రానైట్ రాళ్లతో ఏర్పాటు చేసే పనులను, టైల్స్ డిజైన్ అకృతులను కలెక్టర్ పరిశీలించారు. ఫుట్‌పాత్ నిర్మాణంలో నాణ్యతా ప్రమాణాలు తప్పనిసరిగా పాటించాలని సూచించారు ఫుట్‌పాత్‌లు ప్రజలకు సౌకర్యవంతంగా, భద్రతతో ఉండేలా నిర్మించాలని, చిన్న పిల్లలు, వికలాంగులు, వృద్ధులు సైతం ఎలాంటి ఇబ్బంది లేకుండా నడిచే విధంగా పనులు చేపట్టాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ నగర అభివృద్ధి అనేది కేవలం రోడ్లు, భవనాల నిర్మాణంతోనే కాకుండా ప్రజల రోజువారీ జీవితాన్ని సులభతరం చేసే మౌళిక వసతులతో ముడిపడి ఉంటుందని తెలిపారు. ముఖ్యంగా ఫుట్‌పాత్‌లు నడక ద్వారా ప్రజల భద్రతకు, ఆరోగ్యానికి అత్యంత కీలకమని అన్నారు. విద్యార్థులు, ప్రజలు నడుచుకుంటూ వెళ్లే పరిస్థితులు, పిల్లలు, వృద్ధులు, వికలాంగులు ఎదుర్కొనే ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని ఫుట్‌పాత్‌లు అత్యంత నాణ్యతతో, సౌకర్యవంతంగా నిర్మించాల్సిన అవసరం ఉందన్నారు. ఎక్కడా నాణ్యతలో రాజీ పడకుండా పనులు జరగాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. నగరంలో తొలిసా రిగా వినూత్నంగా గ్రానైట్ రాళ్లతో ఫుట్‌పాత్‌లు నిర్మిస్తున్నట్లు తెలిపారు. లైట్ గ్రే రంగులో గ్రానైట్ రాళ్లు ఉపయోగించడం వలన ఆకర్షణీయంగా ఉండటమే కాకుండా వర్షం, ఎండ వంటి వాతావరణ పరిస్థితులకు అనుకూలంగా, దీర్ఘకాలికంగా నిలిచి ఉపయోగపడతాయని అన్నారు. దివ్యాంగులు, వృద్ధులు సులభంగా నడిచేలా స్లోప్‌లు, ఎడ్జ్‌లు సరిగ్గా రూపకల్పన చేయాలని, ప్రజలకు వెలుతురు వలన ఏలాంటి ఇబ్బందులు కలగకుండా, రాత్రి వేళ అసౌకర్యం లేకుండా లైటింగ్ పోల్స్ ఏర్పాటు చేయాలన్నారు. నగరం అంతా ఒకే విధమైన డిజైన్‌తో గ్రానైట్ ఫుట్‌పాత్‌లు ఉండేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. నగరంలో ఫుట్‌పాత్‌ల అభివృద్ధి వల్ల ప్రజలు నడక వైపు మొగ్గు చూపుతారని, దీని ద్వారా శారీరక ఆరోగ్యం మెరుగుపడుతుందని, వాహనాలపై ఆధారపడకుండా నడకకు అనుకూలమైన మౌళిక వసతులు కల్పించడం ద్వారా కాలుష్యం కూడా తగ్గుతుందని కలెక్టర్ తెలిపారు. జరుగుతున్న నిర్మాణ అభివృద్ధి పనుల అమలులో ఎక్కడా నిర్లక్ష్యం చోటు చేసుకోకుండా పూర్తి బాధ్యతతో పర్యవేక్షణ చేస్తూ పనులు పూర్తిచేయాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఎఈ యాకుబ్ అలీ, ఖమ్మం గ్రానైట్ యాజమాన్యాలు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## అందుబాటులోకి మన ఇసుక వాహనం ఆన్లైన్ బుకింగ్ యాప్

- జిల్లాలో ప్రయోగాత్మక అమలుకు శ్రీకారం
- మ్యానువల్ విధానానికి ఇకపై చెల్లుచీటీ
- కలెక్టర్ ఇలా త్రిపాఠి వెల్లడి
- ఇందిరమ్మ ఇండ్లకు ఉచితంగా ఇసుక కేటాయింపు




**నిజామాబాద్, జనవరి 31( సమయం న్యూస్) :** ఇసుక అక్రమ రవాణాను అరికట్టడమే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం సరికొత్తగా ప్రవేశపెట్టిన మన ఇసుక వాహనం ఆన్లైన్ బుకింగ్ యాప్ విధానాన్ని నిజామాబాద్ జిల్లాలో అందుబాటులోకి తెచ్చామని కలెక్టర్ ఇలా త్రిపాఠి తెలిపారు. శనివారం ఆమె సబ్ కలెక్టర్లు, తహసీల్దార్లు, ఎంపీడీఓలు, గ్రామ పంచాయతీ కార్యదర్శులు, మైనింగ్, గ్రౌండ్ వాటర్ తదితర శాఖల అధికారులతో టెలీ కాన్ఫరెన్స్ ద్వారా ఈ నూతన విధానం అమలుకు సంబంధించిన ఏర్పాట్లపై సమీక్ష జరిపారు. మ్యానువల్ విధానానికి స్వస్తి పలుకుతూ, ఇక నుండి పూర్తిగా ఆన్లైన్ విధానంలోనే ఇసుక బుకింగ్ చేసుకునేలా చర్యలు తీసుకున్నామని కలెక్టర్ వెల్లడించారు. ప్రయోగత్మకంగా నిజామాబాద్ జిల్లాలో ఈ విధానాన్ని ప్రవేశపెట్టినందున, పూర్తి స్థాయిలో విజయవంతం అయ్యేలా అధికారులు చిత్తశుద్ధితో కృషి చేయాలని సూచించారు. ఇసుక అవసరమైన వారందరూ ఆన్లైన్ బుకింగ్ యాప్ ను సద్వినియోగం చేసుకునేలా విస్తృత స్థాయిలో అవగాహన కల్పించాలని అన్నారు. రెవెన్యూ, పోలీస్, పంచాయతీరాజ్, రవాణా శాఖల అధికారులు సమన్వయంతో పని చేయాలని కలెక్టర్ సూచించారు. 'మన ఇసుక వాహనం' యాప్ ద్వారా ఆన్‌లైన్ లో ఇసుక బుకింగ్ విధానం వల్ల మధ్యవర్తుల ప్రమేయం లేకుండా వినియోగదారులకు మరింత పారదర్శకంగా, నేరుగా ఇసుక అందుతుందని కలెక్టర్ స్పష్టం చేశారు. ఇందిరమ్మ ఇళ్ళ నిర్మాణాల కోసం లబ్దిదారులకు ఉచితంగా ఇసుకను కేటాయించడం జరుగుతుందని తెలిపారు. ఇసుక లోడింగ్, విలేజ్ ఫండ్ కింద ఒక ఇసుక ట్రాక్టర్ లోడ్ కు కేవలం 612 రూపాయలను మాత్రమే ఇందిరమ్మ ఇళ్ళ లబ్దిదారులు చెల్లించాల్సి ఉంటుందన్నారు. ఇతర గృహ నిర్మాణదారులు, ప్రభుత్వ పనులకు అవసరమైన ఇసుక కోసం 1173 రూపాయలు చెల్లించాలన్నారు. ఆన్లైన్ లోనే యూ.పీ.ఐ పేమెంట్ చేయాలని సూచించారు. అయితే ఇసుక తరలింపు కోసం వినియోగదారులే ట్రాక్టర్ వాహనాన్ని సమకూర్చుకోవాల్సి ఉంటుందని స్పష్టం చేశారు. స్మార్ట్ ఫోన్ కలిగి ఉన్న వినియోగదారులు ప్లేస్టోర్ నుండి మన ఇసుక వాహనం యాప్ ను డౌన్ లోడ్ చేసుకుని నేరుగా ఇసుక బుకింగ్ చేసుకోవచ్చని సూచించారు. ఆ వివరాలు పంచాయతీ కార్యదర్శికి చేరుతాయని, ఆయన వాటిని పరిశీలించి తహసిల్దార్ కు ఫార్వార్డ్ చేస్తారని అన్నారు. ఇసుక పరిమాణంకు అనుగుణంగా యూపీఐ ద్వారా చెల్లింపు ప్రక్రియను పూర్తి చేసిన అనంతరం డిజిటల్ విధానంలో క్యూఆర్ కోడ్ ద్వారా అనుమతి మంజూరు చేస్తారని తెలిపారు. స్మార్ట్ ఫోన్లు లేని వారు గ్రామ పంచాయతీ కార్యదర్శులని సంప్రదించి వారి లాగిన్ ద్వారా ఇసుక బుకింగ్ చేసుకోవచ్చని సూచించారు. ఎట్టి పరిస్థితుల్లోనూ మ్యానువల్ రసీదులు, అనుమతులు ఇవ్వకూడదని అధికారులకు సూచించారు. ఇసుకను ట్రాక్టర్ ద్వారానే తీసుకేల్లెందుకు అనుమతించాలని, టిప్పర్లు, లారీలు వంటి వాహనాలకు అనుమతి లేదని అన్నారు. అదేవిధంగా ఇసుక రీచ్ లలో కూడా జే.సీ.బీలు, డోజర్లు వంటి యంత్రాలను వినియోగించకూడదని, కూలీల ద్వారానే ట్రాక్టర్ ట్రాలీలో నిర్ణీత పరిమాణం మేరకు ఇసుక లోడింగ్ చేయాలని సూచించారు. మన ఇసుక వాహనం ఆన్లైన్ బుకింగ్ విధానం అమలు కోసం జిల్లాను ఎంపిక చేసినందున అధికారులు నిబద్ధతతో పనిచేసి నూటికి నూరు శాతం విజయవంతం అయ్యేలా చొరవ చూపాలన్నారు. తహశీల్దార్లు పకడ్బందీగా విధులు నిర్వర్తించాలని, ఆర్డీవోలు కట్టుదిట్టమైన పర్యవేక్షణ జరపాలని కలెక్టర్ ఆదేశించారు. టెలీ కాన్ఫరెన్స్ లో అదనపు కలెక్టర్ కిరణ్ కుమార్, బోధన్ ఆర్మూర్ సబ్ కలెక్టర్లు వికాస్ మహతో, అభిగ్యాన్ మాల్వియ, నిజామాబాద్ ఆర్డీఓ రాజేంద్ర కుమార్, మైనింగ్ శాఖ ఏ.డీ జి.సంజయ్ కుమార్, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.




## ఓటరు మ్యాపింగ్ ప్రక్రియలో వేగం పెంచాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్

**నిర్మల్ జనవరి 31( సమయం న్యూస్) :** జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్, శనివారం సాయంత్రం, కలెక్టరేట్ లోని వీసీ హాలు నుంచి, రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి సుదర్శన్ రెడ్డి, అన్ని జిల్లాల కలెక్టర్లతో నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ సమావేశం అనంతరం కలెక్టర్ అధికారులతో మాట్లాడుతూ, ఓటరు ప్రోజెని మ్యాపింగ్ ప్రక్రియలో వేగం పెంచాలని ఆదేశించారు. 2002 వివరాలతో, ప్రస్తుత వివరాలు సరి పోల్చి మ్యాపింగ్ ప్రక్రియను తర్వాతగతిన పూర్తి చేయాలని అన్నారు. బూత్ స్థాయి అధికారులు (బిఎల్ఓ లు) తప్పనిసరిగా క్షేత్రస్థాయిలో వెళ్లి ప్రక్రియను చేపట్టాలని తెలిపారు. బిఎల్ఓ లు రోజువారీగా చేపట్టి ప్రోజెని మ్యాపింగ్ వివరాలను తమకు అందిస్తూ ఉండాలని పేర్కొన్నారు. బిఎల్ఓ లకు ప్రోజెని మ్యాపింగ్ ప్రక్రియ నిర్వహణలో ఎబిఎల్ఓ లు సహకారం అందించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఎక్కడైనా పోలింగ్ బూత్ లలో ఈ ప్రక్రియలో ఇబ్బందులు ఎదురైతే సంబంధిత బూత్ లకు చెందిన బిఎల్ఓ లు అందరూ సమన్వయం చేసుకుంటే ఇబ్బందులు తొలగుతాయని చెప్పారు. నిర్ణిత గడువులోగా ఈ ప్రోజెని మ్యాపింగ్ ప్రక్రియను పూర్తి చేయాలని తెలిపారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కిషోర్ కుమార్, ఆర్డీఓ రత్నకళ్యాణి, నిర్మల్, ఖానాపూర్ మున్సిపల్ కమిషనర్ లు జగదీశ్వర్ గౌడ్, సుందర్ సింగ్, తహసిల్దార్ లు, ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.




## 'రోడ్డు భద్రతా అవగాహన 2ఖ రన్'

**అదిలాబాద్ జనవరి31 ( సమయం న్యూస్) :** రోడ్డు భద్రత మనందరి బాధ్యత అని, ప్రతి ఒక్కరు రోడ్డు భద్రత నియమ,నిబంధనలు పాటించాలని జిల్లా కలెక్టర్ రాజర్షిషా అన్నారు. శనివారం రవాణా శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన జాతీయ రోడ్డు భద్రతా మాసోత్సవాల ముగింపు వేడుకల్లో భాగంగా పట్టణంలో '2ఖ రన్' నిర్వహించారు. ఈ పరుగు స్థానిక ఆర్.టి.ఓ. కార్యాలయం నుండి ప్రారంభమై ప్రియదర్శిని స్టేడియం వరకు రోడ్డు భద్రతా నినాదాలతో చేపట్టిన ప్రదర్శన ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ఈ సందర్భంగా స్థానిక ఇందిరా ప్రియదర్శిని క్రీడా మైదానంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో కలెక్టర్ ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగిస్తూ... రోడ్డు నిబంధనలు పాటించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని, హెల్మెట్ ధరించడం, అతివేగాన్ని నియంత్రించడం ద్వారా ప్రాణ నష్టాన్ని నివారించవచ్చని అన్నారు. ప్రతి సంవత్సరం దేశవ్యాప్తంగా సుమారు లక్షల మంది రోడ్డు ప్రమాదాల కారణంగా ప్రాణాలు కోల్పోతున్నారని, విద్యార్థులు, యువత, ప్రజలు తప్పనిసరిగా రోడ్డు భద్రతా నియమాలను పాటించాలని, విద్యార్థులు తమ తల్లితండ్రులకు, బంధుమిత్రులకు రహదారి భద్రత అవగాహన కల్పించాలని సూచించారు. నెల రోజుల పాటు రవాణా శాఖ చేపట్టిన ఈ అవగాహన కార్యక్రమాలు ప్రశంసనీయమని కలెక్టర్ అధికారులను అభినందించారు. తదుపరి 2కే రన్‌లో విజేతలకు, అతిథులకు బహుమతులు, జ్ఞాపికలను అందజేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక అదనపు కలెక్టర్ రాజేశ్వర్, ఉప రవాణా కమిషనర్ రవీందర్ కుమార్, డివైఎస్ఓ శ్రీనివాస్ గారు, జిల్లా వైద్య,ఆరోగ్య అధికారి నరేందర్ రాథోడ్, జిల్లా రవాణా అధికారి ఎస్.శ్రీనివాస్, విద్యార్థులు, యువత, ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి ఒక్కరూ రోడ్డు భద్రతా నియమాలు పాటించాలి

● డీఎస్పీ నల్లపు లింగయ్య



**నారాయణపేట, జనవరి,31(సమయం న్యూస్) :** రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా రోడ్డు భద్రతా నియమాలు పాటించాలని డీఎస్పీ నల్లపు లింగయ్య ప్రజలకు విజ్ఞప్తి చేశారు. రోడ్డు భద్రత అనేది ప్రభుత్వ బాధ్యత మాత్రమే కాకుండా ప్రతి పౌరుడి వ్యక్తిగత బాధ్యత అని ఆయన స్పష్టం చేశారు. శనివారం రోడ్డు భద్రత మాసోత్సవాలు--2026 సందర్భంగా నారాయణపేట జిల్లా కేంద్రంలో రోడ్డు ప్రమాదాల నివారణే ముఖ్య లక్ష్యంగా నెల రోజుల పాటు రోడ్డు భద్రత నియమాలు, ట్రాఫిక్ రూల్స్‌పై విస్తృత అవగాహన కార్యక్రమాలు నిర్వహించామని తెలిపారు. ఈ అవగాహన కార్యక్రమాలను రోడ్డు రవాణా శాఖ అధికారులు, జిల్లా పోలీస్ శాఖ సంయుక్తంగా నెల రోజులపాటు వివిధ రూపాల్లో ప్రజల్లోకి తీసుకెళ్లినట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా నారాయణపేట జిల్లా కేంద్రంలోని మినీ స్టేడియం గ్రౌండ్ నుండి ఓల్డ్ బస్టాండ్ మీదుగా సత్యనారాయణ చౌరస్తా వరకు భారీ అవగాహన ర్యాలీని మద్యం వద్దు ప్రాణం ముఖ్యం, హెల్మెట్ ధరిస్తే ప్రాణాలకు భద్రత, సీట్ బెల్టు కట్టుకోండి సురక్షితంగా గమ్యానికి చేరుకోండి, అధిక వేగం ప్రమాదానికి ఆహ్వానం వంటి నినాదాలు చేస్తూ ప్రజల్లో రోడ్డు భద్రతపై చైతన్యం కల్పించారు. ఈ ర్యాలీ ద్వారా ప్రజల్లో రోడ్డు భద్రతపై చైతన్యం పెంచడం, ట్రాఫిక్ నియమాల ప్రాముఖ్యతను తెలియజేయడం ముఖ్య ఉద్దేశ్యమని తెలిపారు. ఈ సందర్భంగా డీఎస్పీ నల్లపు లింగయ్య మాట్లాడుతూ... ముఖ్యంగా రోడ్డు ప్రమాదాలకు ప్రధాన కారణాలు అధికవేగం, మద్యం సేవించి వాహనాలు నడపడం, రాష్ డ్రైవింగ్ చేయడం, నిర్లక్ష్యంగా వాహనాలు నడపడం వంటి కారణాలు ఉన్నాయని, రోడ్డు ప్రమాదాలు నివారించడానికి ప్రతి ఒక్కరు తప్పనిసరిగా ట్రాఫిక్ నియమాలు, రోడ్డు భద్రత నియమాలు పాటించాలని అవి ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలి, నాలుగు చక్రాల వాహనదారులు సీటు బెల్ట్ వినియోగించాలి, మద్యం సేవించి వాహనాలు నడపకూడదని, అధిక వేగంతో వాహనాలు నడపడం ప్రమాదకరమని హెచ్చరించారు. చిన్న నిర్లక్ష్యం కూడా ప్రాణాంతక ప్రమాదాలకు దారి తీస్తుందని పేర్కొంటూ ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నియమాలను కచ్చితంగా పాటించాలని సూచించారు. ఈ సందర్భంగా మాట్లాడిన ఆర్టీఏ మెంబర్ పోషల్ రాజేష్ మాట్లాడుతూ... రోడ్డు భద్రత నియమాల పాటింపు ద్వారా అనేక ప్రాణాలను కాపాడవచ్చని తెలిపారు. ముఖ్యంగా విద్యార్థులు, యువత రోడ్డు భద్రతపై అవగాహన కలిగి ఉండాలని, తమ ఇంట్లో తల్లిదండ్రులకు అన్నదమ్ములకు అక్కచెల్లెళ్లకు, ఇరుగు పొరుగు వారికి, రోడ్డు భద్రత నియమాలు పాటించాలని వాళ్లకు అవగాహన కలిగేలా ఇంట్లో చెప్పాలని సూచించారు. అనంతరం సత్యనారాయణ చౌరస్తాలో మానవహారంగా ఏర్పడి విద్యార్థులు ప్రజలు వాహనదారులు అధికారులు రోడ్డు భద్రత నియమాలు పాటిస్తామని ప్రతిజ్ఞ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో డిటీఓ మెగా గాంధీ, ఆర్టీసీ డిపో మేనేజర్ లావణ్య, సీఐ శివశంకర్, ఎం వి ఐ బోధి శ్రీ, ఆర్ డబీ ఈ ఈ వెంకటరమణ, ఆర్టీఏ మెంబర్ పోషల్ రాజేష్, ఎస్సై లు వెంకటేశ్వర్లు, కృష్ణ చైతన్య, (ఏ ఎంవిఐలు సాయి తేజ రెడ్డి, ఉపాధ్యాయులు, విద్యార్థులు మరియు ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు

# హైదరాబాద్‌లో ఘనంగా ఐవిజన్ యూత్ పార్లమెంట్--2025 గ్రాండ్ ఫినాలే



**హైదరాబాద్ జనవరి31( సమయం న్యూస్) :** పాఠశాల విద్యార్థుల్లో ప్రజాస్వామ్య విలువలు, పౌర అవగాహన పెంపొందించాలనే లక్ష్యంతో నిర్వహించిన ఐవిజన్ యూత్ పార్లమెంట్--2025 గ్రాండ్ ఫినాలే కార్యక్రమం శనివారం బంజారాహిల్స్‌లోని బీజేఆర్ భవన్‌లో ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమాన్ని హైదరాబాద్ జిల్లా పరిపాలన మార్గదర్శకత్వంలో జిల్లా విద్యాశాఖ బృందం నిర్వహించింది. ఈ కార్యక్రమానికి తెలంగాణ రాష్ట్ర గౌరవనీయులైన గవర్నర్ శ్రీ జిష్ణుదేవ్ వర్మ ముఖ్య అతిథిగా, రవాణా మరియు బీసీ సంక్షేమ శాఖ గౌరవ మంత్రి శ్రీ పొన్నం ప్రభాకర్ గౌరవ అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా గవర్నర్ మాట్లాడుతూ, యూత్ పార్లమెంట్‌లో పాల్గొన్న విద్యార్థులు భవిష్యత్ నాయకులు, విధాన నిర్ధారకులు, యువ మార్పు కారకులని పేర్కొన్నారు. దేశం, రాష్ట్ర భవిష్యత్తును నిర్ణయించే అత్యున్నత ప్రజాస్వామ్య సంస్థలు పార్లమెంట్, శాసనసభలని అన్నారు. జాతీయ విద్యా విధానం (చీజూ)కు అనుగుణంగా అనుభవాధారిత విద్య ఎంతో కీలకమని పేర్కొంటూ, విద్యార్థులే రూపొందించిన వైట్ పేపర్ను ప్రశంసించారు. ఇది 2047 దిశగా భవిష్యత్ తరాల ఆకాంక్షలను ప్రతిబింబించే ఆశావహ పత్రంగా ఉందని అన్నారు. సమకాలీన పరిపాలన, అభివృద్ధి అంశాలను వైట్ పేపర్ స్పృశించిందని తెలిపారు. యూత్ పార్లమెంట్‌లో బాలికల భాగస్వామ్యం అధికంగా ఉండటాన్ని అభినందిస్తూ, భారతదేశంలో మహిళా సాధికారత ఒక నిశ్శబ్దమైన కానీ ప్రభావవంతమైన ప్రజాస్వామ్య విప్లవంగా మారిందని వ్యాఖ్యానించారు. ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు గవర్నర్ బహుమతులు, సర్టిఫికెట్లు అందజేశారు. రవాణా మరియు బీసీ సంక్షేమ శాఖ మంత్రి శ్రీ పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ, ప్రజాస్వామ్యాన్ని బలోపేతం చేయడంలో యువత క్రియాశీల భాగస్వామ్యం అత్యంత అవసరమని అన్నారు. విద్యార్థి రాజకీయాల నుంచి ప్రజాజీవితానికి వచ్చిన తన అనుభవాన్ని గుర్తుచేస్తూ, చదువుకున్న, అవగాహన కలిగిన యువత ప్రజాస్వామ్య సంస్థల్లో చురుగ్గా పాల్గొనాలని పిలుపునిచ్చారు. యూత్ పార్లమెంట్, మాక్ అసెంబ్లీ, మోడల్ యునైటెడ్ నేషన్స్ వంటి కార్యక్రమాలు శాసన ప్రక్రియలు, ప్రజా విధానాలు, పరిపాలనపై ప్రాయోగిక అవగాహన కల్పిస్తాయని తెలిపారు. ఇటువంటి కార్యక్రమాలను రాష్ట్రంలోని అన్ని జిల్లాల్లో అమలు చేయాలని సూచించారు. ఈ కార్యక్రమం ఉద్దేశ్యాన్ని వివరిస్తూ జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, పాఠ్యపుస్తక పరిమితులను దాటి తరగతి గదులను ప్రజాస్వామ్యానికి జీవంత ప్రయోగశాలలుగా మార్చాలనే లక్ష్యంతో ఐవిజన్ యూత్ పార్లమెంట్ను రూపొందించామని తెలిపారు. తరగతులు ఎ× నుంచి శ× వరకు విద్యార్థుల కోసం రూపొందించిన ఈ కార్యక్రమం జాతీయ విద్యా విధానం మరియు స్థిరమైన అభివృద్ధి లక్ష్యాలకు (౨ణ+ం) అనుగుణంగా అమలయ్యిందన్నారు. హైదరాబాద్ జిల్లాలోని 183 ప్రభుత్వ పాఠశాలలు, 50కు పైగా ప్రైవేట్ పాఠశాలల నుంచి 2,000 మందికిపైగా విద్యార్థులు పాఠశాల, మండల స్థాయిల్లో పాల్గొనగా, 183 మంది జిల్లా స్థాయి ఫైనల్‌కు ఎంపికయ్యారని తెలిపారు. కమిటీల్లో క్రియాశీలంగా పాల్గొన్న వారిలో సుమారు 80 శాతం బాలికలే ఉండటం యువతుల్లో పెరుగుతున్న నాయకత్వ గుణాలకు నిదర్శనమని జిల్లా కలెక్టర్ తెలిపారు. విద్యార్థుల అభ్యాస ఫలితాలు వైట్ పేపర్ రూపంలో 2047 విజన్‌కు అనుగుణంగా భవిష్యత్ తరాల ఆలోచనలు, ఆశయాలను ప్రతిబింబించాయని అన్నారు. యూత్ పార్లమెంట్, తెలంగాణ శాసనసభ అనుకరణ కార్యక్రమాలు, ౨ణ+ంపై కేంద్రీకృతమైన మోడల్ యునైటెడ్ నేషన్స్ సమావేశాల్లో విద్యార్థులు ప్రదర్శించిన క్రమశిక్షణ, పార్లమెంటరీ పద్ధతుల పట్ల గౌరవం ప్రజాస్వామ్య భవిష్యత్తును బలోపేతం చేస్తాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమాన్ని జిల్లా విద్యాశాఖ, జిల్లా విద్యాశాఖాధికారి శ్రీమతి రోహిణి నేతృత్వంలో నిర్వహించగా, ఐక్షణ గ్రూప్ తరఫున అంజలి గుప్తా, అంకూర్ గుప్తా, రోటరీ లేక్ డిస్ట్రిక్ట్ తరఫున రోటేరియన్లు సునీల్ సరాఫ్, రాజ్ శేఖర్ సహకారం అందించారు.





# ముగిసిన సీఎం కప్ క్రీడోత్సవాలు

**ఖమ్మం జనవరి 31 : ( సమయం న్యూస్ ) :** గత మూడు రోజులుగా స్థానిక సర్దార్ పటేల్ స్టేడియంలో కొనసాగుతున్న ఖమ్మం మున్సిపల్ కార్పొరేషన్ స్థాయి సీఎం కప్ క్రీడలు శనివారం ముగిసాయి. చివరి రోజు ఫుట్బాల్ , అథ్లెటిక్స్ విజేతలకు ఖమ్మం మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ పూనకోలు నీరజ ,డిప్యూటీ మేయర్ ఫాతిమా, డివైస్ ఓ సునీల్ రెడ్డి, డిప్యూటీ కమిషనర్ కే. శ్రీనివాస్ రావు, అసిస్టెంట్ కమిషనర్ అనిల్, మండల విద్యాశాఖ అధికారిని శైలజలక్ష్మి, టూ టౌన్ సిఐ బాలకృష్ణ, అథ్లెటిక్స్ కోచ్ గౌస్ చేతుల మీదుగా బహుమతి ప్రధానం చేశారు. కాగా ఖమ్మం కార్పొరేషన్ ఆర్గనైజింగ్ సెక్రటరీ బియ్యని కృష్ణయ్య ఈ సందర్భంగా మాట్లాడుతూ విజేతల వివరాలు వెల్లడించారు. ఫుట్బాల్ గర్ల్స్ విన్నర్స్ జెడ్పిహెచ్ఎస్ మల్లెమడుగు, రన్నర్స్ జిహెచ్ఎస్ ఇందిరానగర్, ఫుట్బాల్ బాయ్స్ విన్నెర్స్ న్యూ విజన్ స్కూల్ , రన్నర్స్ స్టేడియం టీం లు. ఈ కార్యక్రమంలో ఖమ్మం కార్పొరేషన్ పరిధిలోని అఫీషియల్స్ పారిజాత, లాలయ్య, నాగుల మీద, రాము, రోజా, విజయకుమారి, సంపత్, నాగప్రసాద్, మల్లయ్య, నాగేశ్వరరావు, నాగరాజు, రజిత, సిఎం కప్ కోఆర్డినేటర్ ఆదర్శ్ కుమార్, అసిస్టెంట్ కమిషనర్ అనిల్, కోచ్ నోహెల్, ప్రేమ్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.



# నామినేషన్ల పరిశీలన ప్రక్రియను పారదర్శకంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ రాజర్షిషా

**ఆదిలాబాద్ జనవరి31( సమయ్దం న్యూస్) :** శనివారం మున్సిపల్ ఎన్నికల ప్రక్రియలో భాగంగా వార్డుల వారీగా ఏర్పాటు చేసిన స్క్రూటినీ (నామినేషన్ల పరిశీలన) కేంద్రాలను సందర్శించి, సౌకర్యాలను, భద్రతా ఏర్పాట్లపై ఆయన పలు ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. ఎన్నికల నిబంధనల మేరకు నామినేషన్ల పరిశీలన ప్రక్రియను అత్యంత పారదర్శకంగా నిర్వహించాలని అధికారులను ఆదేశించారు. అభ్యర్థుల అర్హతలు, సమర్పించిన పత్రాలను నిశితంగా తనిఖీ చేయాలని సూచించారు. కేంద్రాల వద్ద సిబ్బందికి కావాల్సిన ఎన్నికల మౌలిక వసతుల్లో ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలని అధికారులకు దిశానిర్దేశం చేశారు. అనంతరం వార్డుల వారీగా ఏర్పాటు చేసిన కేంద్రాల్లో స్క్రూటినీ ప్రక్రియను కలెక్టర్ పరిశీలించి అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ రాజేశ్వర్, మున్సిపల్ కమిషనర్ రాజు, మాస్టర్ ట్రైనర్ లక్ష్మణ్, ఎన్నికల విభాగం సిబ్బంది, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## పదవీ విరమణ పొందిన ఇద్దరు పోలీసు అధికారులను ఘనంగా సత్కరించిన జిల్లా ఎస్పీ రోహిత్ రాజు



**కొత్తగూడెం జనవరి31( సమయం న్యూస్) :** పోలీస్ శాఖలో ఎన్నో ఏళ్లుగా పనిచేస్తూ ఎనలేని సేవలందించి శనివారం తో పదవీ విరమణ పొందిన ఒక ఏఎస్సై, ఒక ఏఆర్ఎస్సై ను ఈ రోజు జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఎస్పీ కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్ నందు ఘనంగా సత్కరించారు. 43 సంవత్సరాలు పోలీసు శాఖలో పనిచేసి ప్రస్తుతం స్పెషల్ బ్రాంచ్ నందు విధులు నిర్వర్తిస్తూ పదవీ విరమణ పొందిన ఏఎస్సై మంచా నాయక్ ను, 41 సంవత్సరాలు తమ సేవలను అందించి జిల్లా పోలీస్ హెడ్ క్వార్టర్స్ నందు విధులు నిర్వర్తిస్తూ పదవీ విరమణ పొందిన ఏఆర్ఎస్సై సూర్యనారాయణ లు శనివారం పదవీ విరమణ పొందడం జరిగింది. పదవీ విరమణ పొందిన ఈ ఇద్దరు అధికారులను జిల్లా ఎస్పీ రోహిత్ రాజు శాలువాలతో మరియు పూలమాలతో ఘనంగా సత్కరించడం జరిగింది. అనంతరం పోలీస్ శాఖలో వీరి అనుభవాలను జిల్లా ఎస్పీతో పంచుకున్నారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ పదవీ విరమణ పొందిన పోలీసు అధికారులు తమ శేషజీవితాన్ని కుటుంబ సభ్యులతో కలసి ఆనందంగా గడపాలని ఆకాంక్షించారు. ఎంతో కాలంగా పోలీస్ శాఖలో పనిచేస్తూ ప్రజలకు సేవలందించిన అధికారుల అనుభవాలను నూతనంగా పోలీస్ శాఖలో భర్తీ అయిన అధికారులు సిబ్బంది స్ఫూర్తిగా తీసుకోవాలని అన్నారు. పోలీసు శాఖ నుండి పదవీ విరమణ పొందిన అధికారులు మరియు సిబ్బందికి ఎలాంటి సమస్యలు ఎదురైనా వెంటనే తమ దృష్టికి తీసుకురావాలని సూచించారు. తమ దైనందిన కార్యక్రమాలలో వ్యాయామం, యోగా, ధ్యానం వంటి వాటిని అనుసరిస్తూ తమ ఆరోగ్యాల పట్ల ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని సూచించారు. అనంతరం పదవీ విరమణ పొందిన ఇద్దరు అధికారులకు ప్రశంసాపత్రాలను అందజేశారు. పదవీ విరమణ అనంతరం వారికి ప్రభుత్వం నుంచి అందవలసిన ప్రతిఫలాలు త్వరితగతిన అందేలా చూడాలని కార్యాలయ అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో అడ్మిన్ ఆర్ఐ లాల్ బాబు, ఎంటిఓ సుధాకర్, జిల్లా పోలీస్ అధికారుల సంఘం సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

## మంగలి రమేష్ కుటుంబానికి కాంగ్రెస్ నేతల పరామర్శ



**రాయ పోల్, జనవరి 31:** రాయపోల్ మండలం పరిధిలోని మశీతూర్ గ్రామానికి చెందిన మంగలి రమేష్ అనారోగ్యం తో బాధపడుతూ శనివారం ఉదయం మరణించడంతో ఆయన కుటుంబాన్ని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు తప్పెట సు ధాకర్, సీనియర్ నాయకుడు పాల రామాగౌడ్ లు పరామర్శించారు. ఈ సందర్భంగా మృతుని కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పి, కాంగ్రెస్ పార్టీ తరఫున ఆర్థిక సహాయం అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ మంగలి రమేష్ మృతి పట్ల తీవ్ర సంతాపం వ్యక్తం చేస్తూ, కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. ఇలాంటి విషాదకర పరిస్థితుల్లో మానవతా దృక్పథంతో ముందుకు రావడం కాంగ్రెస్ పార్టీ సంప్రదాయమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, గ్రామస్థులు పాల్గొని మృతుని కుటుంబానికి సానుభూతి తెలిపారు.

## నరసింహ రెడ్డి నగర్ లో దాదాపు 40 లక్షల రూపాయలతో సీసీ రోడ్డు పనులను పరిశీలించిన మల్కాజిగిరి కార్పొరేటర్ శ్రవణ్

● విష్ణుపరి లో పార్కు శుభ్రం చేయించిన శ్రవణ్

**మల్కాజిగిరి( సమయం న్యూస్).** ఈరోజు మల్కాజ్గిరి కార్పొరేటర్ శ్రవణ్ నరసింహారెడ్డి నగర్ లో ఇటీవల నూతన పైప్ లైన్ పనులను చేపట్టడం తెలిసినదే. రోడ్డు బాగు కొరకు అదనంగా దాదాపు 40 లక్షల రూపాయల వ్యయంతో సిసి రోడ్డు పనులను మొదలుపెట్టడం జరిగినది. ఆ పనులను జిహెచ్ఎంసి అధికారులతో కలిసి మల్కాజిగిరి కార్పొరేటర్ శ్రవణ్ పరిశీలించడం జరిగింది. ఈ సందర్భంగా శ్రవణ్ ప్రజలకు ఇబ్బంది కలకుండా పనులు పూర్తి చేయాలని అధికారులను కోరడం జరిగింది. అదేవిధంగా విష్ణుపురి కాలనీలో పార్కును శానిటైజషన్ సిబ్బందితో శుభ్రం చేయించడం జరిగినది.

పార్కు మరమ్మతులకు సంబంధించిన పనులను వెంటనే మొదలుపెట్టాలని హార్టికల్చర్ అధికారిని మహేశ్వరిని కోరడం జరిగింది.

## ప్రజావాణి తాత్కాలికంగా వాయిదా



**నిజామాబాద్, జనవరి 31( సమయం న్యూస్)** మున్సిపల్ ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమలులో ఉన్నందున జిల్లా కలెక్టరేట్ నందు ప్రతి సోమవారం నిర్వహించే ప్రజావాణి కార్యక్రమాన్ని. తాత్కాలికంగా వాయిదా వేస్తున్నట్లు కలెక్టర్ ఇలా త్రిపాఠి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. మున్సిపల్ ఎన్నికలు ముగిసిన తర్వాత ప్రజావాణి కార్యక్రమం యధావిధిగా కొనసాగుతుందని తెలిపారు. జిల్లా ప్రజలు, పిర్యాదుదారులు ఈ విషయాన్ని గమనించి జిల్లా యంత్రాంగానికి సహకరించాలని కలెక్టర్ కోరారు.

## మున్సిపల్ క్రిటికల్ పోలింగ్ కేంద్రాలను తనిఖీ చేసిన ఎన్నికల పరిశీలకురాలు.



**మహబూబ్ నగర్ జనవరి 31( సమయ్దం న్యూస్).:** రెండవ సాధారణ మున్సిపల్ ఎన్నికలు సజావుగా నిర్వహించేందుకు చర్యలు తీసుకోవాలని సాధారణ ఎన్నికల పరిశీలకులు శ్రీమతి కాత్యాయని దేవి సూచించారు. శనివారం మహబూబ్ నగర్ జిల్లా కేంద్రం లో ఏనుగొండ లో మున్సిపల్ డివిజన్ కార్యాలయం,భూత్పూర్ మండలం అమిస్తాపూర్ లో గల దయానంద విద్యా మందిరం పాఠశాలలో ఏర్పాటు చేసిన క్రిటికల్ పోలింగ్ కేంద్రాల లొకేషన్ ను పరిశీలించారు పోలింగ్ కేంద్రాలలో వెబ్ క్యాస్టింగ్,మైక్రో ఆబ్జర్వర్ లను నియామకం చేసి పోలింగ్ ప్రక్రియను నిశితంగా పరిశీలన చేయనున్నట్లు తెలిపారు. క్రిటికల్ పోలింగ్ కేంద్రం లొకేషన్ లో పోలీస్ అధికారులు శాంతి భద్రతల సమస్య లేకుండా పకడ్బందీ చర్యలు తీసుకోవాలని ఆదేశించారు

## ప్రతి సోమవారం నిర్వహించే ప్రజావాణి రద్దు

● జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్



**నారాయణపేట, జనవరి,31(సమయం న్యూస్) :** 2వ సాధారణ మున్సిపల్ ఎన్నికలు- 2026 దృష్ట్యా ప్రతి సోమవారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో నిర్వహించే ప్రజావాణి కార్యక్రమం రద్దు చేయడం జరిగిందని జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ ఒక ప్రకటనలో తెలిపారు. ఎన్నికల అనంతరం ప్రజావాణి కార్యక్రమం తిరిగి నిర్వహించు వివరాలను పత్రిక ప్రకటన ద్వారా తెలియజేయడం జరుగుతుందని, ప్రజలు, దరఖాస్తుదారులు ఈ విషయాన్ని గమనించి సహకరించాలని కోరారు..

## అమ్మకు అక్షరమాల ద్వారా వయోజన విద్యాభివృద్ధి

● జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి కిషన్



**మంచిర్యాల జనవరి31( సమయం న్యూస్).:** ప్రభుత్వం చేపట్టిన అమ్మకు అక్షరమాల కార్యక్రమం ద్వారా వయోజన విద్య అభివృద్ధికి చర్యలు తీసుకోవడం జరుగుతుందని జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి కిషన్ అన్నారు. జిల్లాలోని హాజీపూర్ మండలం రాపల్లి గ్రామంలో జిల్లా వయోజన విద్యాధికారి పురుషోత్తం నాయక్, జిల్లా పరిషత్ ముఖ్య కార్యనిర్వహణ అధికారి గణపతి, లీడ్ డిస్ట్రిక్ట్ మేనేజర్ తిరుపతి, గ్రామపంచాయతీ సర్పంచ్ మిట్టపల్లి రామ్ రెడ్డి లతో కలిసి ఉల్లాస్ అక్షరాస్యత కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి మాట్లాడుతూ అక్షరాలు దిద్ది చదువు నేర్చుకోవడానికి వయసుతో సంబంధం లేదని, 15 నుండి 60 సంవత్సరాల లోపు వారందరూ చదువుకోవాలని, అప్పుడే సమాజంలో గౌరవ స్థానం లభిస్తుందని అన్నారు. ఉల్లాస్ అక్షరాస్యత కేంద్రాలకు నిరక్షరాస్యులు ప్రతి ఒక్కరు రావడమే కాకుండా చదువు నేర్చుకుని 100 రోజుల్లో అక్షరాస్యులుగా తయారు కావాలని, అక్షర వికాసం పుస్తకంలోని 16 చాప్టర్ లను 100 రోజులలో పూర్తి చేయాలని తెలిపారు. వయోజన విద్య నేర్చుకుంటున్న మహిళా సంఘ సభ్యులు అక్షరాస్యతతో కీలక జీవన నైపుణ్యాలు నేర్చుకోవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమం విజయవంతం చేయడానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలతో పాటు జిల్లా అధికార యంత్రాంగం కృషి చేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో అక్షర కేంద్రం వాలంటీర్లు శిరీష, దాసరి శ్యామల, జె డి ఎం రామచందర్, ఎ పి ఎం వెంకటేష్, సి సి లు మోహన్, కృపవర్ణ, రాజమణి, వి ఓ ఎ లు, సంఘ సభ్యులు పాల్గొన్నారు.

## మిలిటరీ ఇంజనీర్ సర్వీసెస్ అధికారుల బృందం తో కలెక్టర్ భేటీ



**నారాయణపేట, జనవరి,31(సమయం న్యూస్) :** మిలిటరీ ఇంజనీర్ సర్వీసెస్ ఎంసీఆర్ హెచ్ ఆర్ డీ శిక్షణ కేంద్రం, హైదరాబాద్ నుంచి వచ్చిన అధికారులతో శనివారం జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ భేటీ అయ్యారు. ఆ అధికారుల కోసం 8వ ఫౌండేషన్ కోర్సు లో భాగంగా ఈ నెల నుంచి 31 వరకు విలేజ్ విజిట్ కార్యక్రమం నిర్వహించారు. వారం రోజుల పాటు అధికారులు 4 బృందాలుగా ఏర్పడి జిల్లాలో ఎంపిక చేసిన నాగిరెడ్డి పల్లి( మద్దూరు),సింగారం ( నారాయణ పేట మండలం) మరికల్, ఉట్కూర్, దామర గిద్ద మండల కేంద్రాలతో పాటు నారాయణ పేట మున్సిపాలిటీలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న సంక్షేమ పథకాల పై సోషల్ ఎకనామిక్ అండ్ డెవలప్ మెంట్ స్కీమ్ సర్వే నిర్వహించారు. శనివారం జిల్లా కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో ఆ అధికారుల బృందం తో కలెక్టర్ భేటీ అయి, సర్వే ఎలా సాగిందని అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయా బృందాల ముఖ్యులు తాము వారం రోజుల పాటు గ్రామాల్లో చేసిన సర్వే నివేదిక ను కలెక్టర్ కు అందజేశారు.

## గ్రామ స్థాయి అధికారుల మహిళల పాత్ర అత్యంత కీలకం.



**కామారెడ్డి జనవరి31( సమయం న్యూస్).:** గ్రామ ప్రజలతో మమేకమైన పంచాయితి కార్యదర్శులు, అంగన్వాడి టీచర్లు, ఆశ వర్కర్లు, సెల్ఫ్ అండ్ హెల్ప్ గ్రూప్ సభ్యులు బాల్య వివాహాలు అరికట్టడం, చిన్నారులకు పోషకాహారం అందించడం , అవగాహన కల్పించడం లో ముఖ్యపాత్ర :వహించాలితెలంగాణ రాష్ట్ర హైకోర్టు న్యాయమూర్తి , తెలంగాణ రాష్ట్ర లీగల్ సర్వీసెస్ అథారిటీ కార్య నిర్వాహక చైర్మన్ జస్టిస్ పి. సామ్ కోషీ శనివారం జిల్లా కేంద్రం లోని కళా భారతి లో తెలంగాణ రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ హైదరాబాద్, జిల్లా న్యాయ సేవాధికారి సంస్థ కామారెడ్డి , మహిళ శిశు సంక్షేమ శాఖ వారి సంయుక్త ఆద్వర్యం లో మహిళలు , పిల్లల రక్షణ -- సామాజిక బాధ్యత అనే అంశంపై గ్రామ సెక్రటరీలు, కమ్యూనిటీ పెద్దలు, అంగన్వాడీ కార్యకర్తలు, ఆశా కార్యకర్తలు, స్వయం సహాయక సంఘాల సభ్యులు , కళాశాల విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి తెలంగాణ రాష్ట్ర హైకోర్టు న్యాయమూర్తి , తెలంగాణ రాష్ట్ర లీగల్ సర్వీసెస్ అథారిటీ కార్యనిర్వాహక చైర్మన్ గౌరవనీయులు జస్టిస్ పి. సామ్ కోషీ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. అలాగే కామారెడ్డి జిల్లా పరిపాలనా న్యాయమూర్తి గౌరవనీయులు శ్రీ జస్టిస్ నర్సింగ్ రావు నందికొండ అతిథి గౌరవంగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా గౌరవనీయ అతిథులను జూనియర్ సివిల్ జడ్జి శ్రీమతి ఎం. సుష్మ వేదిక పైకి ఆహ్వానించారు. అనంతరం దీప ప్రజ్వలన గావించి ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి స్వాగత ఉపన్యాసం ప్రిన్సిపల్ జిల్లా సెషన్స్ జడ్జి డా. చి. వి. ఆర్. ఆర్. వరప్రసాద్ అందించారు. జిల్లా ఎస్పీ ఎం. రాజేష్ చంద్ర ,అదనపు జిల్లా కలెక్టర్ వి. విక్టర్ , బార్ అసోసియేషన్ అధ్యక్షులు నంద రమేష్ , జిల్లా సంక్షేమ అధికారి ప్రమీల తమ ప్రసంగాల్లో మహిళలు, పిల్లలపై జరుగుతున్న అఘాయిత్యాలను నివారించడంలో సమాజం కీలక పాత్ర పోషించాలని పిలుపునిచ్చారు. అతిథి గౌరవంగా హాజరైన జస్టిస్ నర్సింగ్ రావు నందికొండ మాట్లాడుతూ, బాల్య వివాహాల నివారణ, మహిళలపై వేధింపుల నిరోధానికి చట్టాలపై అవగాహన ప్రతి ఒక్కరికీ అవసరమని తెలిపారు. ముఖ్య అతిథి గౌరవనీయులు జస్టిస్ పి. సామ్ కోషీ మాట్లాడుతూ, బాల్య వివాహాలు సమాజానికి శాపంగా మారాయని, ఇవి చట్టరీత్యా నేరమని బాల్య వివాహాల వల్ల బాలికల ఆరోగ్యం, విద్య, భవిష్యత్ తీవ్రంగా దెబ్బతింటుందని తెలిపారు. 18 సంవత్సరాలు నిండని బాలికకు, 21 సంవత్సరాలు నిండని బాలుడికి వివాహం చేయడం చట్ట విరుద్ధమని, దీనికి పాల్పడిన తల్లిదండ్రులు, పెద్దలు, మధ్యవర్తుల పై చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని అన్నారు. బాల్య వివాహాలను అడ్డుకోవడంలో ప్రతి పౌరుడు బాధ్యత వహించాలని, ఇలాంటి ఘటనలు గమనించిన వెంటనే చైల్డ్ లైన్ 1098 లేదా సంబంధిత అధికారులకు సమాచారం ఇవ్వాలని కోరారు. బాలికల హక్కులను కాపాడటానికి, వారి విద్యను ప్రోత్సహించడానికి సమాజం మొత్తం ముందుకు రావాలని పిలుపునిచ్చారు .POSH చట్టం , బాల్య వివాహాల నిషేధ చట్టాల అమలులో ప్రభుత్వ యంత్రాంగంతో పాటు ప్రజల సహకారం అత్యంత అవసరమని పేర్కొన్నారు. మహిళలు, పిల్లల హక్కుల పరిరక్షణలో న్యాయ సేవల సంస్థలు అందిస్తున్న సేవలను వివరించారు. ఈ సందర్భంగా మళ్ళీ వచ్చే ఏడాది సమావేశం లో కామారెడ్డి జిల్లాలో ఎలాంటి కేసులు ఉండకుండా జిల్లాను ముందుంచాలని అన్నారు. ఈ సందర్భంగా,ూూాం చట్టం , బాల్య వివాహాల నిషేధంపై రూపొందించిన పోస్టర్లను ఆవిష్కరించారు. బాల్య వివాహాల నుంచి రక్షించబడిన పిల్లలు (3), కేజీబీవీ పాఠశాలల ప్రత్యేక అధికారులు (6), బాన్సువాడ కమ్యూనిటీ మధ్యవర్తిత్వ వాలంటీర్లు (5) సోషల్ మీడియా అవగాహన కార్యక్రమాల్లో కృషి చేసిన ఉపాధ్యాయుడికి ప్రశంసా పత్రాలు అందజేశారు. అలాగే జిల్లా సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఇద్దరు వృద్ధులకు వీల్ చైర్లు, "పీపుల్ ఫర్ ఇండియా డెవలప్మెంట్ సెంటర్" అనే ఎన్‌జీఓ ద్వారా ఐదుగురు మహిళా లబ్ధిదారులకు కుట్టు మిషన్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో పోలీస్ కళాజాత బృందం మహిళలు, పిల్లల రక్షణపై అవగాహన కలిగించే స్కిట్‌ను ప్రదర్శించింది. చివరగా సీనియర్ సివిల్ జడ్జి డా. సుర సుమలత వందన సమర్పణ అనంతరం న్యాయ సేవా కార్యాలయం లో మధర్ ఫీడింగ్ క్యాబిన్ ప్రారంభించి, బార్ అసోసియేషన్ సమావేశం నిర్వహించారు.

## పోలీస్ అధికారులతో ఆన్లైన్ ఓరియంటేషన్ సమావేశం

● జిల్లా ఎస్పీ స్నేహ మెహ్రా,ఐపీఎస్




**వికారాబాద్ జనవరి,31(సమయం న్యూస్) :** జిల్లాలో మునిసిపల్ ఎన్నికలను నిష్పక్షపాతంగా, పారదర్శకంగా మరియు ప్రశాంతమైన వాతావరణంలో నిర్వహించడమే పోలీసు యంత్రాంగం యొక్క ప్రధాన లక్ష్యమని జిల్లా ఎస్పీ స్నేహ మెహ్రా,ఐపీఎస్ స్పష్టం చేశారు. శనివారం జిల్లా పోలీస్ కార్యాలయంలో పోలీస్ అధికారులతో ఆన్లైన్ లో నిర్వహించిన ప్రత్యేక ఓరియంటేషన్ సమావేశంలో ఎస్పీ మాట్లాడుతూ ప్రతి అధికారి ఎన్నికల నియమావళిని (వీశీసవత్రీ జశీసవ శీట జశీఅసబష్) తు.చ. తప్పకుండా అమలు చేయాలని ఆదేశించారు. క్షేత్రస్థాయిలో ఉన్న ప్రతి పోలింగ్ బూత్‌కు సంబంధించి అత్యంత సున్నితమైన, సున్నితమైన ప్రాంతాలను గుర్తించి, అక్కడ అదనపు బలగాలను మోహరించేలా ముందస్తు ప్రణాళికలు సిద్ధం చేయాలన్నారు. ప్రతి బూత్ పరిధిలో ఉన్న భౌగోళిక పరిస్థితులు, గత ఎన్నికల చరిత్ర మరియు ఓటర్ల వివరాలను సేకరించి నిరంతరం అప్రమత్తంగా ఉండాలని అధికారులకు సూచించారు. నేర చరిత్ర కలిగిన వ్యక్తులు మరియు ఎన్నికల సమయంలో శాంతిభద్రతలకు విఘాతం కలిగించే రౌడీ షీటర్లు, సస్పెక్ట్స్ పై ప్రత్యేక నిఘా ఉంచాలని, వారి కదలికలను ఎప్పటికప్పుడు గమనిస్తూ అవసరమైతే వెంటనే బైండోవర్ ప్రక్రియను పూర్తి చేయాలని ఎస్పీ ఆదేశించారు. అలాగే, ఎన్నికల ప్రభావితం చేసే అక్రమ మద్యం రవాణా, నగదు పంపిణీ మరియు ఉచితాల పంపిణీని అరికట్టాలని, లైసెన్స్ ఆయుధాలను తక్షణమే డిపాజిట్ చేసేలా చర్యలు తీసుకోవాలని, అక్రమ ఆయుధాల విక్రయాలు లేదా వినియోగంపై కఠినంగా వ్యవహరించాలని అధికారులకు దిశానిర్దేశం చేశారు. ప్రజలందరూ నిర్భయంగా తమ ఓటు హక్కును వినియోగించుకునేలా పోలీస్ ఫ్లాగ్ మార్చ్ లు నిర్వహించి భరోసా కల్పించాలని కోరారు. సిబ్బంది అందరూ సమన్వయంతో పనిచేసి ఎన్నికలను విజయవ ంతం చేయాలని ఎస్పీ స్నేహ మెహ్రా తెలియజేయడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో జిల్లా అదనపు ఎస్పీ బి. రాములు నాయక్, జిల్లా లోని డీఎస్పీ లు,సీఐ లు,ఆర్ఐ లు ఎస్సైలు,ఆర్ఎస్ఐ లు,సిబ్బంది తదితరులు పాల్గొనడం జరిగింది.

## రోడ్డు ప్రమాదాలు జరిగినప్పుడు పోలీసుల తక్షణ సహాయం కోసం ప్రత్యేక హెల్ప్‌లైన్

● నెంబర్ 8889808182:జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్ ఐపీఎస్







**నారాయణపేట, జనవరి,31(సమయం న్యూస్):** నారాయణపేట జిల్లా పరిధిలో రోడ్డు ప్రమాదాలు జరిగిన సందర్భాల్లో బాధితులకు తక్షణ సహాయం అందించేందుకు జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్ ఐపీఎస్ ప్రత్యేకంగా హెల్ప్‌లైన్ నెంబర్ 8889808182ను ప్రారంభించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ....నారాయణపేట జిల్లా పరిధిలో ఎక్కడైనా రోడ్డు ప్రమాదాలు జరిగినప్పుడు ప్రజలు వెంటనే ఈ ప్రత్యేక హెల్ప్‌లైన్ సెల్ నెంబర్ 8889808182ను సంప్రదించాలని సూచించారు. రోడ్డు ప్రమాదం జరిగినప్పుడు అక్కడుగా వెళ్లే వారు లేదా ప్రత్యక్షంగా చూసిన వ్యక్తులు పై నెంబర్‌కు కాల్ చేసి సమాచారం ఇవ్వడంతో పాటు, ప్రమాదానికి సంబంధించిన ఫోటోలు తీసి వాట్సాప్ ద్వారా పంపితే మరింత వేగంగా స్పందించేందుకు అవకాశం ఉంటుందని తెలిపారు. హెల్ప్‌లైన్‌కు అందిన సమాచారాన్ని పోలీస్ కంట్రోల్ రూమ్‌లో 24ఐ7 విధులు నిర్వర్తిస్తున్న సిబ్బంది వెంటనే స్వీకరించి, సంబంధిత లోకల్ పోలీస్ స్టేషన్ మరియు పెట్రోలింగ్ పోలీసులకు సమాచారం అందిస్తారని చెప్పారు. సమాచారం అందిన వెంటనే పోలీసు సిబ్బంది సంఘటన స్థలానికి చేరుకొని, రోడ్డు ప్రమాదంలో గాయపడిన క్షతగాత్రులకు ప్రథమ చికిత్స అందించి, అవసరమైతే వెంటనే సమీప ఆసుపత్రికి తరలించి ప్రాణాలు కాపాడే చర్యలు చేపడతారని ఎస్పీ వివరించారు. అలాగే, రోడ్డు ప్రమాద సమాచారం అందించిన వ్యక్తులకు ఎలాంటి వేధింపులు ఉండవని, వారి వివరాలు గోప్యంగా ఉంచబడతాయని ఎస్పీ స్పష్టం చేశారు. మంచి మనసుతో ప్రమాదానికి గురైన వారికి సహాయం చేసిన వారిని ప్రోత్సహించాలనే ఉద్దేశంతో, సమాచారం అందించి ప్రాణాలను కాపాడడంలో సహకరించిన వ్యక్తులకు జిల్లా పోలీస్ శాఖ తరఫున ప్రోత్సాహక బహుమతి మరియు ప్రశంసా పత్రం (సర్టిఫికెట్) అందజేయడం జరుగుతుందని తెలిపారు. రోడ్డు ప్రమాదాల సమయంలో ప్రజల సహకారం అత్యంత కీలకమని, ఒక్క ఫోన్ కాల్‌తో ఒక విలువైన ప్రాణాన్ని కాపాడవచ్చని పేర్కొంటూ, ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా స్పందించి ఈ హెల్ప్‌లైన్‌ను వినియోగించుకోవాలని జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్ ఐపీఎస్ ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

## ప్రజల సమస్యల పరిష్కారమే ప్రథమ ప్రాధాన్యత

● జిల్లా ఎస్పీ స్నేహ మెహ్రా, IPS.



**వికారాబాద్ జనవరి,31(సమయం న్యూస్) :** జిల్లా పోలీస్ కార్యాలయంలో జిల్లా ఎస్పీ స్నేహ మెహ్రా, IPS ఫిర్యాదుదారులతో ముఖాముఖి సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. జనవరి నెలలో ఇప్పటివరకు మొత్తం 52 ఫిర్యాదులు అందినట్లు తెలియజేశారు. జిల్లా నలుమూలల నుండి వచ్చిన బాధితుల సమస్యలను ఓపికగా విన్న ఎస్పీ, వారు సమర్పించిన అర్జీలను క్షుణ్ణంగా పరిశీలించారు. బాధితులకు త్వరితగతిన న్యాయం అందించడమే పోలీస్ శాఖ ప్రధాన ఉద్దేశమని ఆమె ఈ సందర్భంగా స్పష్టం చేశారు. వివిధ సమస్యలపై వచ్చిన ఫిర్యాదులను సంబంధిత పోలీస్ స్టేషన్ అధికారులకు బదిలీ చేస్తూ, నిర్ణీత గడువులోగా వాటిని పరిష్కరించి నివేదిక సమర్పించాలని ఆదేశించారు. ప్రజల కోసం జిల్లా ఎస్పీ తో పాటుగా జిల్లా లోని పోలీస్ అధికారులు అందరూ ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటారని మరియు ప్రత్యేకంగా జిల్లా పోలీస్ కార్యాలయంలో ప్రతి మంగళవారం మరియు గురువారం నిర్వహించే 'ప్రజావాణి' కార్యక్రమం ద్వారా క్లిష్టమైన, ప్రతికూల ఫిర్యాదులను నేరుగా తన దృష్టికి తీసుకురావచ్చని ఎస్పీ సూచించారు. అనంతరం పోలీస్ అధికారులకు కీలక సూచనలు చేస్తూ.. క్షేత్రస్థాయిలో ఉన్న అధికారులు ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండాలని, కార్యాలయానికి వచ్చే బాధితులతో మర్యాదపూర్వకంగా ప్రవర్తించాలని ఆదేశించారు. ఫిర్యాదుల విషయంలో ఎలాంటి నిర్లక్ష్యం వహించకూడదని, ప్రతి ఫిర్యాదుపై తక్షణమే స్పందించి విచారణ చేపట్టాలని స్పష్టం చేశారు. ముఖ్యంగా మహిళలు, వృద్ధులు పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని తెలిపారు. ప్రజలకు పోలీసు వ్యవస్థపై నమ్మకం కలిగేలా పారదర్శకమైన సేవలు అందించాలని, శాంతిభద్రతల పరిరక్షణలో ప్రజల భాగస్వామ్యం ఎంతో కీలకమని ఎస్పీ స్నేహ మెహ్రా ఈ సందర్భంగా పేర్కొన్నారు.

# రవాణా, పోలీస్ శాఖ ఆధ్వర్యంలో డ్రైవర్లకు ఉచిత కంటి వైద్య శిబిరం

- ముఖ్యఅతిథిగా పాల్గొన్న పరిగి డీఎస్పీ శ్రీనివాస్
- ప్రతి ఒక్కరూ రోడ్డు భద్రత నియమాలను తప్పనిసరిగా పాటించాలి- డీఎస్పీ
- కంటి వైద్య శిబిరాన్ని డ్రైవర్లు, ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి
- మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ వీరేంద్ర నాయక్







**పరిగి మున్సిపల్, జనవరి,31(సమయం న్యూస్(** :జాతీయ రోడ్డు భద్రతా మాసోత్సవాల్లో భాగంగా రవాణా శాఖ, పోలీస్ శాఖ ఆధ్వర్యంలో ఛత్రాజీ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ సౌజన్యంతో స్కూల్ బస్, మాక్సీ క్యాబ్, ఆటో డ్రైవర్లకు ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన పరిగి డీఎస్పీ శ్రీనివాస్ మాట్లాడుతూ, ప్రతి ఒక్కరూ రోడ్డు భద్రతా నియమాలను తప్పనిసరిగా పాటించాలని సూచించారు. ప్రయాణికులను సురక్షితంగా గమ్యస్థానాలకు చేర్చడం డ్రైవర్ల బాధ్యత అని అన్నారు. ఛత్రాజీ హాస్పిటల్‌లో నెల రోజుల పాటు ఉచితంగా నిర్వహిస్తున్న ఈ కంటి వైద్య శిబిరాన్ని డ్రైవర్లు, ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. మోటార్ వెహికిల్ ఇన్‌స్పెక్టర్ వీరేంద్ర నాయక్ మాట్లాడుతూ, "సర్వేంద్రియానాం నయనం ప్రధానం" అని తెలుపుతూ డ్రైవర్లు తప్పనిసరిగా కంటి పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. రోడ్డు భద్రత ప్రజలందరి బాధ్యత అని గుర్తుచేశారు. రోడ్డు భద్రతా మాసోత్సవాల్లో భాగంగా వివిధ కార్యక్రమాల ద్వారా ప్రజలకు అవగాహన కల్పిస్తున్నామని తెలిపారు. ఈ సందర్భంగా డ్రైవర్లు, ప్రజలకు ఉచిత కంటి పరీక్షలు నిర్వహించి కళ్లద్దాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పరిగి సీఐ శ్రీనివాస్ రెడ్డి,ఎస్సై మోహన్ కృష్ణ, పోలీస్ సిబ్బంది తో పాటు ఛత్రాజీ హాస్పిటల్ ఎండీ డాక్టర్ సారా రాజేందర్‌తో పాటు రవాణా శాఖ అధికారులు పాల్గొన్నారు.

# ఖమ్మం లో పలు అభివృద్ధి పనులకు తుమ్మల శంకుస్థాపన



**ఖమ్మం, జనవరి 31:( సమయం న్యూస్ ):** జిల్లా కేంద్రమైన ఖమ్మం నగరంలో గల 6, 7 డివిజన్లలో కోటీ యాభై లక్షల అంచనా వ్యయంతో నిర్మించనున్న సిసి రోడ్ల నిర్మాణ పనులకు శనివారం రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత, జౌళీ శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వరరావు శంఖుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నగర జనాభా ఐదు లక్షలతో శరవేగంగా విస్తరిస్తోందని, అందుకనుగుణంగా రహదారులు, త్రాగునీరు, మౌళిక సదుపాయాల కల్పన చేస్తున్నట్లు తెలిపారు. చేపట్టిన పనులు పది కాలాలపాటు ఉపయోగపడేటట్టుగా చూడాలన్నారు. ప్రజలు సుఖశాంతులతోటి సంతోషంగా ఉండాలంటే మన పరిసరాలు పరిశుభ్రంగా ఉండాలని, ఖాళీ స్థలాల్లో చెత్తాచెదారం లేకుండా, నీరు నిల్వకుండా చూడాలని అన్నారు. విద్యా, వైద్య సౌకర్యాలు రాష్ట్రంలో ఎక్కడా లేనటువంటి విధంగా ఖమ్మం లో ఉన్నాయన్నారు. దేశంలో పేరున్న స్వామి నారాయణ విశ్వవిద్యాలయం మన దగ్గరనే ఏర్పాటు చేశామన్నారు. మెడికల్ కాలేజీ కూడా రేపు రాబోయే కొద్ది రోజుల్లో ముఖ్యమంత్రి తోటి ప్రారంభోత్సవం చేస్తారని, అదేవిధంగా ఇంటిగ్రేటెడ్ స్కూలు నిర్మాణం జరుగుతుందని అన్నారు. ఆర్థిక పరమైన ఇబ్బందులు ఉన్నప్పటికీ ఎంతవరకు వీలు ఉంటే అంతవరకు అభివృద్ధి చేస్తున్నామన్నారు. మౌలిక వసతులకు పెద్ద పీట వేస్తున్నామని, డ్రైనేజీ, అండర్ డ్రైనేజ్ కు ప్రాధాన్యత ఇస్తూన్నామని తెలిపారు. రోడ్ల వెడల్పు చేస్తేనే అభివృద్ధి జరుగుతుందని మంత్రి అన్నారు. గోశాల కు రోడ్డు వెడల్పు చేస్తామని తెలిపారు. ప్రజలందరూ సుఖశాంతులతో సంతోషంగా జీవించాలని కోరుకుంటున్నట్టు మంత్రి అన్నారు. హైదరాబాద్ కంటే ఆసుపత్రులు,విద్యా వ్యవస్థను బలోపేతం చేస్తున్నామన్నారు. ఖమ్మం లో నివసించాలని ఆంధ్ర వాళ్ళు కూడా ఇక్కడికి వస్తున్నారని తెలిపారు. రహదారులు, డ్రైనేజీ ప్రధాన సమస్యలని గుర్తించి అమృత్ పథకం కింద రూ. 200 కోట్లు, యూజీడీ కింద రూ.250 కోట్లు మంజూరు చేశామని మంత్రి తెలిపారు. కొత్తగా విలీనమైన పంచాయతీల్లో రహదారులు, డ్రైన్లు నిర్మించి ప్రజలకు ఇబ్బందులు లేకుండా చేస్తామని మంత్రి అన్నారు. రహదారుల విస్తరణ, డ్రైనేజీ పనులు పక్కాగా దీర్ఘకాలం ఉపయోగపడేలా చేస్తామని తెలిపారు. ప్రతి ప్రాంతంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల నిర్మాణం చేపడుతున్నామని తెలిపారు. విద్య, వైద్యం మెరుగ్గా ఉండటంతో ఇతర జిల్లాల ప్రజలు కూడా ఖమ్మంలో స్థిరపడుతున్నారని అన్నారు. ఖమ్మాన్ని శుభ్రమైన పట్టణంగా, సౌకర్యాలున్న నగరంగా అభివృద్ధి చేస్తామని మంత్రి అన్నారు. సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో ఖమ్మం అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని మంత్రి తుమ్మల స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో నగర మేయర్ పునుకొల్లు నీరజ, ఖమ్మం మునిసిపల్ కార్పొరేషన్ కమీషనర్ అభిషేక్ అగస్త్య, ఖమ్మం మార్కెట్ కమిటీ చైర్మన్ హన్మంతరావు, కార్పొరేటర్లు, ప్రజాప్రతినిధులు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు





# గ్రామీణ క్రీడాకారులను ప్రోత్సహించేందుకే సీఎం-కప్

### క్రీడా పోటీలను ప్రభుత్వం నిర్వహిస్తుంది-ఎంపీడీఓ శ్రీనిజ

**యాలాల మండలం, జనవరి,31(సమయం న్యూస్) :** గ్రామీణ ప్రాంతంలోని క్రీడాకారులను ప్రోత్సహించేందుకు సీఎం క్రీడా పోటీలను ప్రభుత్వం నిర్వహిస్తుందని ఎంపీడీఓ శ్రీనిజ అన్నారు. శనివారం యాలాల మండల కేంద్రంలోని పీఎం శ్రీ బాలుర ఉన్నత పాఠశాలలో సీఎం కప్-2026 క్రీడా పోటీలను తాహసిల్దార్ వెంకటస్వామి, ఎస్సై విఠల్ రెడ్డి, యాలాల సర్పంచ్ శివయ్యతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంపిడిఓ మాట్లాడుతూ... గ్రామీణ ప్రాంతాల్లో నైపుణ్యం కలిగిన ఎంతో మంది క్రీడాకారులు ఉన్నారన్నారు. వారి నైపుణ్యాన్ని వెలికి తీసేందుకు ఇటువంటి క్రీడా పోటీలు ఎంతగానో ఉపయేగా పడతాయన్నారు. క్రీడా పోటీల్లో విద్యార్థులు గెలుపోటములను అనుకూలంగా తీసుకొని ఉన్నత లక్ష్యాలతో ముందుకు సాగాలని కోరారు. అనంతరం కబడ్డీ, ఖోఖో,అథ్లెటిక్స్, వాలీబాల్ తదితర పోటీలను టాస్ వేసి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో స్థానిక పాఠశాల హెచ్ ఎం సిద్రామేశ్వర్, పీటీలు ఎస్ జీ ఎఫ్ జిల్లా కార్యదర్శి అనంతయ్య, రాజశేఖర్, భాస్కర్, హరికృష్ణ తదితరులు ఉన్నారు.



# చట్టాలపై ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలి

- పోలీసు, రెవిన్యూ అధికారులు.
- జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్ IPS ఆదేశాల మేరకు

**నారాయణపేట, జనవరి,31(సమయం న్యూస్):** ప్రతి నెల చివరి తేదిన పౌర హక్కుల దినోత్సవం (సివిల్ రైట్స్ డే) నిర్వహించడం జరుగుతుంది అని నారాయణపేట జిల్లాలో అన్ని పోలీస్ స్టేషన్ల పరిధిలో పోలీస్, రెవెన్యూ అధికారులు కొన్ని గ్రామాలను సందర్శించి ప్రతి నెల చివర పౌర హక్కుల దినోత్సవం నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. కొన్ని సంవత్సరముల క్రితం కుల వివక్ష ఉండేది అని ప్రస్తుతం అంతగా లేనప్పటికీ అక్కడక్కడ గ్రామాలలో ఉన్న అసమానతలను అంటరానితనాన్ని,కుల వివక్షను నిర్మూలించవలసిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని దానికి కృషి చేయాలని అన్నారు. కుల నిర్మూలనకు, ఎస్సీ ఎస్టీ కులాల వారిని చైతన్య పరుచుటకు, వారిని అభివృద్ధి వైపు నడిపించుటకు పోలీస్ శాఖ గ్రామాలలో రెవెన్యూ శాఖ అధికారుల సమన్వయంతో పౌరహక్కుల రక్షణ దినోత్సవం నిర్వహించడం జరుగుతుంది అని అన్ని కులాలకు చెందిన వారిని గ్రామాలలో సమావేశం నిర్వహించి చట్టాలను అమలు చేయు విధానం గురించి అవగాహన కల్పించి వారిలో చైతన్యం తీసుకురావడం కుల వివక్ష నిర్మూలనపై అవగాహన కల్పించడం వల్ల అందరికి అవగాహన చైతన్యం ఉంటుందని అన్నారు. పౌర హక్కుల దినం నిర్వహించడం గ్రామాల్లో ఇంకా కుల వివక్ష అంటరానితనము దళితుల భూవివాదాలు మహిళలపై అత్యాచారాలు నిరోధించడం జరుగుతుందన్నారు. కులం పేరుతో ఎవరినైనా దూషిస్తే చట్టపరమైన చర్యలు తప్పవని, అంటరానితనం నేరమన్నారు. కులమతాల్లో తేడా లేకుండా అందరూ కలిసికట్టుగా ఐకమత్యశీగా ఉండాలని అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో పోలీసు, రెవెన్యూ అధికారులు గ్రామ ప్రజలు మొదలగు వారు పాల్గొన్నారు.

# దోమలు ఈగలకు కారణమైన కళింగ గుడ్ల ఫామ్ ను మూసివేయాలి

- కాలుష్య నివారణ చర్యలు చేపట్టని కళింగ ఫామ్
- కళింగ ఫామ్ ముందు తిమ్మాపూర్ ప్రజలు ధర్నా



**సమయం న్యూస్ గజ్వేల్ జనవరి 31 :** తిమ్మాపూర్ గ్రామంలో దోమలకు ఈగలకు కారణమైన కళింగ గుడ్ల ఫారం ను మూసి వేయాలని తిమ్మాపూర్ గ్రామ ప్రజలు ధర్నా కు దిగారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కళింగ ఫామ్ తిమ్మాపూర్ కు కేవలం 800 మీటర్ల దూరంలో ఉన్నది ఈ ఫామ్ వదులుతున్న వ్యర్థాల వల్ల తిమ్మాపూర్ గ్రామంలో విపరీతంగా ఈగలు దోమలు పెరిగాయని ప్రజలు తెలిపారు కళింగ ఫామ్ యజమానియానికి ఎన్నిసార్లు చెప్పినా పట్టించుకోవడంలేదని తెలిపారు గతంలో ఈగలు దోమలు పెరిగి గ్రామంలో విష జ్వరాలు పెరిగి గ్రామ ప్రజలు మొత్తం హాస్పిటల్ లో పాలయ్యామని ఆవేదన వ్యక్తం చేశారు అదే సందర్భంగా డెంగ్యూ జ్వరం వచ్చి ఇద్దరు యువకులు తిమ్మాపూర్ లో మరణించారని తెలిపారు అర్ధరాత్రి అందరు పడుకున్నాక అందరూ పడుకున్నాక గ్యాస్ ను గాల్లో వదులుతున్నారు విపరీతమైన వాసనతో గాలి కలుషితమవుతుంది పొలాల దగ్గర సద్ది తిందాం అన్న ఈగలు విపరీతంగా చుట్టు చేరుతున్నాయి స్కూళ్లలో పిల్లలకు కూడా మధ్యాహ్నం అన్నం తిందామంటే ఈగలు చుట్టు చేరుతున్నాయి ఇండ్లలో విపరీతంగా పెరిగిపోయినాయి కళింగ గుడ్ల ఫామ్ యజమాన్యం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నది కనీసం పారిశుద్ధ నివారణ చర్యలు కూడా చేపట్టడం లేదు అధికారులు వెంటనే స్పందించి ఇండస్ట్రియల్ చట్టాలను తుంగలో తొక్కి ప్రజల ప్రాణాలకు కారణమైతున్న కలింగ గుడ్ల ఫామ్ యజమాన్యం పైన చర్యలు తీసుకోవాలని తెలిపారు ఈ కార్యక్రమంలో గుంద్రు నర్సింలు పోసాన్పల్లి స్వామి కొంతం లక్ష్మయ్య బుచ్చోళ్ళ కనకయ్య బోన్ల కనకయ్య పోసానిపల్లి కనకయ్య పోసానిపల్లి రమేష్ దండు సత్యనారాయణ తలకొక్కుల సత్యనారాయణ గుంద్రు ఉప్పలయ్య రసమల్ల శ్రీకాంత్ గుంద్రు స్వామి తదితరులు పాల్గొన్నారు

# బాదితునికి నిత్యావసర సరుకులు ఐదు వేల రూ.ఆర్థిక సహాయం అందజేత



**యాలాల మండలం, జనవరి,31(సమయం న్యూస్) :** యాలాల మండల్ కేంద్రంలో గడ్డమీది సాయిలు ఇల్లు షాట్ సర్కిట్ వల్ల కలిపోవడంతో ఆ కుటుంబానికి యాలాల మండల్ కాంగ్రెస్ సీనియర్ నాయకులు పేరి రాజేందర్ రెడ్డి ఆధ్వర్యంలో నిత్యాఆవసరా సరుకులు మరియు 5,000రూ ఆర్థిక సహాయం చేస్తున్న గ్రామ సర్పంచ్ సి.హెచ్.శివయ్య ,ఉపసర్పంచ్ మల్కిరెడ్డి శోభారాజు రెడ్డి , వికారాబాద్ జిల్లా మాజీ కో-అప్షన్ అధ్యక్షులు అక్బర్ బాబ,వార్డ్ నెంబర్లు గడ్డం బస్వారాజ్ గౌడ్, ఉమేష్,గ్రామ కమిటీ అధ్యక్షులు రాపోల్ నాగయ్య, గ్రామ కమిటీ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు మారుతి,యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు అశోక్ నాయి రాజు రెడ్డి, బుర్ణపూరి నర్సిములు, మ్యాదరి బాలు, సత్యప్పా గౌడ్,సాయిలు, గొల్ల శ్రీనివాస్,రవి, మన్సూర్,రజాక్ తదితరులు పాల్గొన్నారు

# రోడ్డు ప్రమాదాల నివారణకు అధికారుల బృందం క్షేత్రస్థాయి పరిశీలన

- సీఐ శివ శంకర్



**నారాయణపేట, జనవరి,31(సమయం న్యూస్) :** నారాయణపేట మున్సిపాలిటీ పరిధిలో రోడ్డు ప్రమాదాల నివారణే ప్రధాన లక్ష్యంగా అధికారుల బృందం పట్టణ కేంద్రంలో క్షేత్రస్థాయిలో విస్తృతంగా పర్యటించి పరిశీలనలు నిర్వహించినట్లు నారాయణపేట సీఐ శివ శంకర్ తెలిపారు. ఈ సందర్భంగా పట్టణంలోని రోడ్డు ప్రమాదాలు ఎక్కువగా సంభవిస్తున్న బ్లాక్ స్పాట్స్ మరియు యాక్సిడెంట్ ప్రోన్ ఏరియాలను గుర్తించి, ఆయా ప్రాంతాల్లో ప్రమాదాలకు గల కారణాలను సమీక్షించినట్లు తెలిపారు. ముఖ్యంగా ఓవర్ స్పీడింగ్, ట్రాఫిక్ నియమాల ఉల్లంఘన, రోడ్డు వెడల్పు లోపం, స్పీడ్ బ్రేకర్ల లేమి, సరైన సైన్ బోర్డులు లేకపోవడం, రోడ్డు పై పార్కింగ్ వంటి అంశాలపై అధికారుల బృందం దృష్టి సారించినట్లు పేర్కొన్నారు. ఈ పరిశీలనలో గుర్తించిన సమస్యలను త్వరలో నిర్వహించే రోడ్ సేఫ్టీ మీటింగ్లో చర్చించి, సంబంధిత శాఖల సమన్వయంతో రోడ్డు ప్రమాదాల నివారణకు పటిష్టమైన చర్యలు తీసుకుంటామని సీఐ శివ శంకర్ స్పష్టం చేశారు. అవసరమైన చోట్ల స్పీడ్ బ్రేకర్లు ఏర్పాటు చేయడం, రోడ్డు మరమ్మతులు, ట్రాఫిక్ సూచిక బోర్డుల ఏర్పాటు, అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం వంటి చర్యలు చేపట్టనున్నట్లు తెలిపారు. అలాగే వాహనదారులు తప్పనిసరిగా ట్రాఫిక్ నియమాలు పాటించాలని, హెల్మెట్, సీట్ బెల్ట్ వినియోగం చేయాలని, ఓవర్ స్పీడ్ చేయకుండా జాగ్రత్తలు తీసుకోవాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ప్రజల సహకారంతోనే రోడ్డు ప్రమాదాలను పూర్తిగా తగ్గించవచ్చని అన్నారు. ఈ పరిశీలన కార్యక్రమంలోటౌన్ ఎస్ వెంకటేశ్వర్లు, AMVI సాయి తేజ రెడ్డి, = ఉ దీ డీఈ శ్రీహరి, మున్సిపాలిటీ ఏఈ మహేష్ తదితర అధికారులు పాల్గొన్నారు.

## బాధితునికి నిత్యావసర సరుకులు ఐదు వేల రూ.ఆర్థిక సహాయం అందజేత



**యాలాల మండలం, జనవరి,31(సమయం న్యూస్) :** యాలాల మండల్ కేంద్రంలో గడ్డమీది సాయిలు ఇల్లు షాట్ సర్కిట్ వల్ల కలిపోవడంతో ఆ కుటుంబానికి యాలాల మండల్ కాంగ్రెస్ సీనియర్ నాయకులు పేరి రాజేందర్ రెడ్డి ఆధ్వర్యంలో నిత్యాఆవసరా సరుకులు మరియు 5,000రూ ఆర్థిక సహాయం చేస్తున్న గ్రామ సర్పంచ్ సి.హెచ్.శివయ్య ,ఉపసర్పంచ్ మల్కిరెడ్డి శోభారాజు రెడ్డి , వికారాబాద్ జిల్లా మాజీ కో-ఆప్షన్ అధ్యక్షులు అక్బర్ బాబ,వార్డ్ నెంబర్లు గడ్డం బస్వారాజ్ గౌడ్, ఉమేష్,గ్రామ కమిటీ అధ్యక్షులు రాపోల్ నాగయ్య, గ్రామ కమిటీ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు మారుతి,యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు అశోక్ నాయి రాజు రెడ్డి, బుర్ణపూరి నర్సిములు, మ్యాదరి బాలు, సత్యప్పా గౌడ్,సాయిలు, గొల్ల శ్రీనివాస్,రవి, మన్సూర్,రజాక్ తదితరులు పాల్గొన్నారు

## పల్లె నుండి ప్రపంచ స్థాయి విజేతలుగా ఎదగటానికి సీఎం కప్.

సీఎం కప్ - 2026 : శంకర్పల్లి లో క్రీడా విజేతలకు బహుమతులు అందజేసిన ఎమ్మెల్యే




**చేవెళ్ల , జనవరి, 31:( సమయం న్యూస్:)** తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహించిన "సీఎం కప్ -2026" రెండో ఎడిషన్ పోటీలు చేవెళ్ల నియోజకవర్గంలోని శంకరపల్లి మండలం మొకిల తెలంగాణ క్రీడ ప్రాంగణంలో జరిగాయి. ఈ పోటీల్లో కబడ్డీ, ఖోఖో, వాలీబాల్ విజేతలకు చేవెళ్ల శాసనసభ్యులు కాలే యాదయ్య ,తో కలిసి రంగారెడ్డి జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ ఎలుగంటి మధుసూదన్ రెడ్డి , బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో చేవెళ్ల ఏసీపి కిషన్ , ఎంపీడీవో, ఎంఈఓ, శంకరపల్లి మార్కెట్ చైర్మన్ గోవిందమ్మా గోపాల్ రెడ్డి, సర్పంచులు, పార్టీ నాయకులు, క్రీడాకారులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## శంకర్పల్లిలో టిప్పర్‌కు అగ్నిప్రమాదం



**చేవెళ్ల,జనవరి: 31: ( సమయం న్యూస్):** శంకర్పల్లి మండలంలోని మోకిలా నుండి తెల్లాపూర్ వెళ్లే రోడ్డులో టిప్పర్ లారీ లో మంటలు చెలరేగాయి. ఈ ఘటన జరిగిన సమయంలో చుట్టుపక్కల ఎవరు లేనందున ఎటువంటి ప్రాణ నష్టంగానే జరగలేదు. లారీ డ్రైవర్ కూడా సురక్షితంగా బయటపడ్డాడు. పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని పరిస్థితిని అదుపులోకి తీసుకున్నారు. ఈ అగ్ని ప్రమాదానికి గల కారణాలపై పోలీసులు విచారిస్తున్నారు.

## ప్రచారంలో దూసుకుపోతున్న ఎర్రజెండా సిపిఐ పార్టీ

- సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు నియోజకవర్గ ఇన్చార్జి కే రామస్వామి




**చేవెళ్ల, జనవరి,31:(సమయం న్యూస్) :** ఈరోజు చేవెళ్ల మునిసిపాలిటీ లోని 17వ వార్డులో భారత కమ్యూనిస్టు పార్టీ తరపున పోటీలో ఉన్న సాగ్రా వెంకటేష్ కు మద్దతుగా కంకి కొడవలి గుర్తుకు ఓటు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని ఈరోజు రంగారెడ్డి నగర్ కాలనీ భగత్ సింగ్ నగర్ కాలనీలో ఇంటింటి ప్రచారం నిర్వహిస్తున్న సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు నియోజకవర్గం ఇన్చార్జి రామస్వామి . సిపిఐ పార్టీ తోటే సామాజిక న్యాయం జరుగుతుందని వారు చెప్పారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు వడ్ల సత్యనారాయణ, మండల పార్టీ కార్యదర్శి ఎం సత్తిరెడ్డి, ఇన్సాబ్ జిల్లా అధ్యక్షుడు ఎండి మక్బూల్ , ఏఐకేఎస్ రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు సుధాకర్ గౌడ్ ,బి కే ఎం యు జిల్లా అధ్యక్షుడు జే అంజయ్య, ఎన్ఎఫ్ఐ డబ్ల్యు జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ వడ్ల మంజుల ,పాపయ్య ,శివ , సత్తయ్య, వెంకటేష్, దర్శన్ ,మాధవి, రవి ,శ్రీను ,వెంకటమ్మ, తదితరులు పాల్గొన్నారు.

## వైరా ఏసీపీగా బాధ్యతలు స్వీకరించిన ఎస్. సారంగపాణి



**ఖమ్మం జనవరి 31 : ( సమయం న్యూస్ ) :** వైరా ఏసీపీగా ఎస్. సారంగపాణి బాధ్యతలు స్వీకరించారు. అనంతరం పోలీస్ కమిషనర్ కార్యాలయంలో పోలీస్ కమిషనర్ సునీల్ దత్ని మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు.

# మ్యాపింగ్ ప్రక్రియ పకడ్బందీగా చేపట్టాలి

రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి




**నారాయణపేట, జనవరి,31(సమయం న్యూస్) :** ప్రత్యేక సమగ్ర సవరణ కార్యక్రమంలో భాగంగా మ్యాపింగ్ ప్రక్రియ పకడ్బందీగా చేపట్టాలని రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి అన్నారు. శనివారం హైదరాబాద్ నుండి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అన్ని జిల్లాల ఎన్నికల అధికారులు- కలెక్టర్లు, ఈ. ఆర్. ఓ. లతో స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ కు ముందు గా చేపట్టిన మ్యాపింగ్ ప్రక్రియపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి మాట్లాడుతూ భారత ఎన్నికల సంఘం ఆధ్వర్యంలో చేపడుతున్న ప్రత్యేక సమగ్ర సవరణ కార్యక్రమాన్ని సమర్థవంతంగా నిర్వహించాలని తెలిపారు. బూత్ స్థాయి అధికారులకు సహాయ సహకారాలు అందిస్తూ మ్యాపింగ్ ప్రక్రియ పూర్తిచేసేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. బూత్ స్థాయి అధికారులు ఇంటింటికి తిరిగి మ్యాపింగ్ ప్రక్రియ పూర్తి చేయాలని, ఇందుకుగాను గ్రామ పాలన అధికారులు, ఇతర అధికారులను బూత్ స్థాయి అధికారులకు మ్యాపింగ్ లో సహాయకులుగా నియమించి మ్యాపింగ్ ప్రక్రియ త్వరగా పూర్తయ్యేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులతో మాట్లాడి వారి పార్టీ నుంచి బూత్ స్థాయి ఏజెంట్లను నియమించేలా అవగాహన కల్పించాలని తెలిపారు. బూత్ స్థాయి అధికారులు క్షేత్రస్థాయిలో తిరుగుతూ మ్యాపింగ్ ప్రక్రియ చేపట్టాలని, బూత్ స్థాయి అధికారుల పర్యవేక్షకులు, ఏ ఈ ఆర్ ఓ లు వారికి మ్యాపింగ్ చేయడంలో సహాయ సహకారాలు అందించి ఎలాంటి పొరపాట్లకు తావు లేకుండా జరిగేలా పకడ్బందీగా ప్రక్రియ చేయాలని తెలిపారు. 40 సంవత్సరాల లోపల ఉన్న మహిళల మ్యాపింగ్ ను వారి తల్లిదండ్రుల వివరాల ఆధారంగా చేయాలని, బూత్ స్థాయి అధికారుల వివరాలు ప్రజలకు తెలిసేలా ప్రచారం నిర్వహించాలని తెలిపారు. పెండింగ్ లో ఉన్న ఫారం 6, 7, 8 దరఖాస్తులను త్వరిత గతిన పరిష్కరించాలని, బ్లర్డ్ ఫొటోస్, డబుల్ ఎంట్రీలపై దృష్టి సాధించాలని తెలిపారు. జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ సిక్తా పట్నాయక్ మాట్లాడుతూ రాష్ట్ర ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. జిల్లాలోని బూత్ స్థాయి అధికారులు ప్రతి ఇంటికి వెళ్లి పరిశీలించడం జరుగుతుందని, బూత్ స్థాయి అధికారులతో మ్యాపింగ్ ప్రక్రియ పకడ్బందీగా నిర్వహించేలా పర్యవేక్షిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అదనపు కలెక్టర్ శ్రీను, ఆర్డీవో రామచందర్ నాయక్, తహసిల్దార్ అమరేంద్ర కృష్ణ, సీ సెక్షన్ అధికారినిలు జయసుధ రాణి దేవి, ఎన్నికల అధికారులు పాల్గొన్నారు.

## నేడు కొడంగల్ నియోజకవర్గం వ్యాప్తంగా బీఆర్ఎస్ పార్టీ నిరసనకార్యక్రమలు

కేటీఆర్ పిలుపు మేరకు మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్ రెడ్డి ఆదేశాల మేరకు నిరసనలు



**కొడంగల్ మున్సిపల్, జనవరి,31(సమయం న్యూస్) :** కేసీఆర్ పై కాంగ్రెస్ సర్కార్ రాజకీయ వేధింపులకు నిరసనగా పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపు మేరకు, మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్ రెడ్డి ఆదేశంతో కొడంగల్ నియోజక వర్గం అన్ని మండలాల ముఖ్య నాయకులు కార్యకర్తలు శాంతియుతంగా ఎక్కడికక్కడ నిరసన కార్యక్రమాలు జరపాలని తెలియచేశారు. నేడు ప్రతి గ్రామంలో,మున్సిపల్ మరియు నియోజకవర్గ మండల కేంద్రాల్లో మోటార్ సైకిల్ ర్యాలీలు, నల్ల జెండాలతో నిరసనలు, ధర్నాలు మరియు రాస్తారోకోలు చేపట్టాలని బిఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకులకు కార్యకర్తలకు అభిమానులకు కొడంగల్ మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్ రెడ్డి ఆదేశించారు.

## కొడంగల్ లో బీఆర్ఎస్ పార్టీలోకి చేరికలు

కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించిన మాజీ ఎమ్మెల్యే



**కొడంగల్ మున్సిపల్ (మం)జనవరి,31(సమయం న్యూస్) :** కోడంగల్ మున్సిపల్ ఎన్నికలలో భాగంగా కొడంగల్ మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్ రెడ్డి మరియు కొడంగల్ మున్సిపల్ ఎన్నికలలో భాగంగా తెలంగాణ బిఆర్ఎస్ పార్టీ అధిష్టానం నియమించిన ఇన్చార్జ్ గట్టు రామచంద్ర రావు ఆధ్వర్యంలో బిఆర్ఎస్ పార్టీలో చేరిన సాకలి అశోక్, పాత కొడంగల్ తండా రవి నాయక్, పాత కొడంగల్ తండా రాజు, కాంగ్రెస్ పార్టీ నుంచి జావీద్ తదితరులు పార్టీలో చేరడం జరిగింది. వారికి గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించిన మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్ రెడ్డి

## "దేవుడి గుడికి దారి నోచుకోలేదు:

నాగరగూడ గ్రామంలో కులవివక్ష కలకలం"



**చేవెళ్ల ,జనవరి' 31: ( సమయం న్యూస్) :** షాబాద్ మండలం నాగర్ గూడ గ్రామంలో దేవుడి గుడికి దారి వివాదంలో రెండు వర్గాల మధ్య నాలుగు రోజులుగా వివాదం

దళితులు ప్రజాసంఘాలు, కులసంఘాలతో కలిసి ఎమ్మార్వో, ఆర్డివోలకు పిర్యాదు

సమాధుల మధ్యనుండి దళితులు వేసుకున్న దారికి ప్రత్యామ్నాయంగా పక్కనుండి దారి కల్పిస్తామని దళితులకు చెప్పారుకాని వారు ఒప్పుకోలేదు, అధికారులు చూపించిన మరో దారి భవిష్యత్తులో వివాదాలకు దారితీసే అవకాశం ఉందని ఆవేదన

**స్మశానవాటిక దావితులకేనా?:** రానున్న రోజుల్లో స్మశానవాటికలకు భూమి సరిపోదనే ఉద్దేశ్యంతో కోట్లరుపాయలతో అన్నివర్గాల ప్రజల అవసరనిమిత్తం రాష్ట్ర ,కేంద్ర,ప్రం ప్రభుత్వలు ప్రతి గ్రామానికో స్మశానవాటిక అభివృద్ధి చేసారుకాని గ్రామాలలో వివక్ష ఇంకా కొనసాగుతూనే ఉందిఇప్పటికైనా అధికారులు గ్రామస్తులతో మాట్లాడి వారి సమస్యను త్వరగా పరిష్కరించాలని గ్రామస్తులు కోరుకుంటున్నారుఈ కార్యక్రమంలో షాబాద్ మండల్ ఎమ్మార్వో, సిఐ , గ్రామ సర్పంచ్, మాజీ సర్పంచ్, గ్రామ పెద్దలు, వివిధ గ్రామాల కుల సంఘాల నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రమాదంలో మరణించిన కుటుంబానికి అండగా నిలిచిన తెలంగాణ స్వచ్ఛ ఆటో టిప్పర్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు కలమడుగు రాజేందర్





**హైదరాబాద్, జనవరి 31(సమయం న్యూస్) :** యూసుఫ్ గూడా డంపింగ్ యార్డ్ లో ఈ నెల 24న కార్మికుడు సుధాకర్ ప్రమాదవశాత్తు బిన్నులో పడి చనిపోయిన కారణంగా రామ్ కి మేనేజ్మెంట్ వారితో తెలంగాణ స్వచ్ఛ ఆటో టిప్పర్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు కలమడుగు రాజేందర్ చర్చలు జరిపి కార్మికుడి కుటుంబానికి 15 లక్షల 50 వేలు నష్టపరిహారం ఇప్పించడం జరిగింది. నష్టపరిహారం మాత్రమే కాకుండా బాధితుడి కుటుంబంలో ఇద్దరికీ 20 వేల జీతం కంటే తగ్గకుండా రెండు ఉద్యోగాలు, అలాగే మానవత్వంతోటి అవకాశం ఉంటే చెత్త సేకరణకు ఉపయోగపడే ఆటోను ఆ కుటుంబానికి ఇవ్వాలని రాంకీ వారిని ఒప్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో గోపాల్ నాయక్, సూరన్న, హంసరాజు అర్జున్, మచ్చగిరి, బాలు,శేఖర్, రంగనాయకులు, రేణుకుమార్ రంగన్న, తిరుమలేష్, బోరబండ రాజు, దేవా,చెక్కశీను, చెక్క రాజు, చెక్క నాగప్ప, రాము తదితరులు పాల్గొన్నారు

## మేడారం శ్రీ సమ్మక్క సారలమ్మ తల్లులను దర్శించుకున్న ఎన్పీడీసీఎల్ సీఎండీ శ్రీ కర్నాటి వరుణ్ రెడ్డి.



**మేడారం జనవరి31( సమయ్దం న్యూస్) :** ఈ సందర్భంగా సీఎండీ మాట్లాడుతూ తల్లుల దీవెనలతో ఎటువంటి ఆటంకము లేకుండా నిరంతర విద్యుత్ సరఫరా చేయడంలో ప్రతి ఒక్క అధికారి, ఉద్యోగి కృషి ఉందని అన్నారు . అహర్నిశలు నిబ్బద్దత్తో కష్టపడి జాతర విజయవంతం చేయడం కోసం పనిచేసిన వారందరికి శుభాకాంక్షలు తెలిపారు . ఇదే స్ఫూర్తి తో ప్రతి జాతరను సక్సెస్ చేయాలని పిలుపునిచ్చారు .

## ఎన్నికల ప్రవర్తనా నియమావళి దృష్ట్యా ప్రజావాణి రద్దు

జిల్లా కలెక్టర్ రాజార్షి షా



**అదిలాబాద్ జనవరి 31( సమయం న్యూస్) :** జిల్లాలో మున్సిపల్ ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమలులో ఉన్న నేపథ్యంలో కలెక్టరేట్‌లో ప్రతి సోమవారం నిర్వహించే ప్రజావాణి కార్యక్రమాన్ని తాత్కాలికంగా రద్దు చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ రాజార్షి షా శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఎలక్షన్ కోడ్ ముగిసే వరకు ప్రజావాణి కార్యక్రమం నిలిపివేస్తామని, కోడ్ ముగిసిన వెంటనే యథావిధిగా తిరిగి నిర్వహిస్తామని పేర్కొన్నారు. ప్రజలు ఈ విషయాన్ని గమనించాలని కలెక్టర్ విజ్ఞప్తి చేశారు.

# కివీస్‌పై భారత్ ఘన విజయం





4-1తో సిరీస్ కైవసం

ఇషాన్ కిషన్ మెరుపు సెంచరీ.. అర్ష్‌దీప్ ఐదు వికెట్లు

న్యూజిలాండ్‌పై 46 పరుగుల తేడాతో గెలుపు

తిరువనంతపురంలోని గ్రీన్ ఫీల్డ్ అంతర్జాతీయ స్టేడియం వేదికగా జరిగిన ఐదవ, చివరి టీ20 మ్యాచ్‌లో భారత జట్టు అద్భుత విజయం సాధించింది. పర్యాటక న్యూజిలాండ్ జట్టుపై 46 పరుగుల తేడాతో గెలుపొంది, ఐదు మ్యాచ్‌ల సిరీస్‌ను 4-1 తేడాతో సొంతం చేసుకుంది. బ్యాటింగ్‌లో ఇషాన్ కిషన్, బౌలింగ్‌లో అర్ష్‌దీప్ సింగ్ చెలరేగడంతో భారత్ భారీ విజయాన్ని నమోదు చేసింది.

**తిరువనంతపురం, జనవరి 31:** టాస్ గెలిచి బ్యాటింగ్ ఎంచుకున్న భారత జట్టు నిర్ణీత 20 ఓవర్లలో 5 వికెట్ల నష్టానికి 271 పరుగుల భారీ స్కోరు సాధించింది. యువ ఓపెనర్ ఇషాన్ కిషన్ ఆకాశమే హద్దుగా చెలరేగి, కేవలం 43 బంతుల్లోనే 103 పరుగులు చేసి తన తొలి టీ20 అంతర్జాతీయ సెంచరీని నమోదు చేశాడు. ఆయన ఇన్నింగ్స్‌లో 10 సిక్సర్లు, 6 ఫోర్లు ఉన్నాయి. కిషన్‌కు తోడుగా కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్ 30 బంతుల్లో 63 పరుగులు, హార్దిక్ పాండ్యా 17 బంతుల్లో 42 పరుగులతో రాణించడంతో స్కోరు బోర్డు పరుగులు పెట్టింది. ఇన్నింగ్స్ చివరి బంతికి శివమ్ దూబే సిక్సర్ కొట్టి ఇన్నింగ్స్‌ను ఘనంగా ముగించాడు.

### పోరాడి ఓడిన కివీస్

అనంతరం 272 పరుగుల భారీ లక్ష్యంతో బరిలోకి దిగిన న్యూజిలాండ్ జట్టు 19.4 ఓవర్లలో 225 పరుగులకు ఆలౌట్ అయింది. కివీస్ ఓపెనర్ ఫిన్ అలెన్ 38 బంతుల్లో 80 పరుగులు చేసి భారత బౌలర్లపై విరుచుకుపడి ఒంటరి పోరాటం చేసినా, ఇతర బ్యాటర్ల నుంచి అతనికి సరైన సహకారం లభించలేదు. భారత బౌలర్ అర్ష్‌దీప్ సింగ్ తన బౌలింగ్‌తో మ్యాజిక్ చేశారు. 4 ఓవర్లలో 51 పరుగులు ఇచ్చినప్పటికీ, కీలకమైన 5 వికెట్లు పడగొట్టి కివీస్ నడ్డి విరిచారు. అక్షర్ పటేల్ కూడా 3 వికెట్లతో రాణించారు. విశాఖపట్నంలో జరిగిన నాలుగో టీ20లో ఓటమి చవిచూసినా, చివరి మ్యాచ్‌లో బౌన్స్ బ్యాక్ అయిన భారత జట్టు.. 2026 టీ20 ప్రపంచ కప్‌నకు తమ సన్నాహాలు బలంగా ఉన్నాయని చాటిచెప్పింది. మెరుపు సెంచరీ సాధించిన ఇషాన్ కిషన్ 'ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్'గా నిలిచాడు.

# టీ20 వరల్డ్ కప్‌కు కమ్మిన్స్ దూరం

గాయంతో వైదొలిగిన స్టార్ పేసర్

తుది జట్టులో రెండు మార్పులు

కెప్టెన్‌గా మిచెల్ మార్ష్

**సిడ్నీ, ఫిబ్రవరి 1:** భారత్, శ్రీలంక వేదికగా జరగనున్న టీ20 ప్రపంచ కప్ 2026 ప్రారంభానికి ముందే ఆస్ట్రేలియా జట్టుకు భారీ ఎదురుదెబ్బ తగిలింది. స్టార్ పేసర్, మాజీ కెప్టెన్ పాట్ కమ్మిన్స్ గాయం కారణంగా మెగా టోర్నీ నుంచి వైదొలిగాడు. వెన్నునొప్పితో (లంబర్ స్ట్రెస్ ఇంజురీ) బాధపడుతున్న కమ్మిన్స్ టోర్నీ సమయానికి కోలుకుంటారని భావించి తొలుత ప్రాథమిక జట్టులో ఎంపిక చేశారు. అయితే అతను పూర్తి ఫిట్‌నెస్ సాధించకపోవడంతో తాజాగా ప్రకటించిన తుది జట్టులో అతడిని తప్పించారు.

### రెండు మార్పులు

జనవరి 31తో జట్టు మార్పులకు గడువు ముగియడంతో క్రికెట్ ఆస్ట్రేలియా తుది జట్టును ప్రకటించింది. ఇందులో పాట్ కమ్మిన్స్‌తో పాటు మాథ్యూ షార్ట్‌ను కూడా తప్పించారు. వీరి స్థానంలో మ్యాట్ రెన్‌షా, బెన్ ద్వార్షుయిస్‌లకు చోటు కల్పించారు. కమ్మిన్స్ లాంటి అనుభవజ్ఞుడు లేకపోవడం జట్టుకు లోటే అయినప్పటికీ మిచెల్ మార్ష్ నాయకత్వంలోని ఆసీస్ జట్టు పటిష్టంగానే కనిపిస్తోంది. ఫిబ్రవరి 7 నుంచి టోర్నీ ప్రారంభం కానుండగా ఆస్ట్రేలియా గ్రూప్-డీలో ఉంది. లీగ్ మ్యాచ్‌లన్నీ శ్రీలంకలో జరగనున్నాయి.

### ఆస్ట్రేలియా టీ20 జట్టు ఇదే..

మిచెల్ మార్ష్ (కెప్టెన్), జేవియర్ బార్ట్‌లెట్, టిమ్ డేవిడ్, కూపర్ కనోలీ, బెన్ ద్వార్షుయిస్, కామెరాన్ గ్రీన్, ట్రావిస్ హెడ్, జోష్ హేజిల్ వుడ్, నాథన్ ఎల్లిస్, జోష్ ఇంగ్లిస్, మాథ్యూ కుహ్నెమన్, గ్లెన్ మ్యాక్స్‌వెల్, మార్కస్ స్టోయినిస్, మాథ్యూ రెన్‌షా, ఆడమ్ జంపా.



# టీ20 వరల్డ్ కప్ ప్రోమోలో పాకిస్థాన్‌ను ఆడుకున్న ఇండియా

### నెట్టింట వైరల్ అవుతున్న స్టార్ స్పోర్ట్స్ వీడియో

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 1:** క్రికెట్ ప్రపంచంలో భారత్, పాకిస్థాన్ మ్యాచ్ అంటేనే పూనకం. గ్రౌండ్‌లో బంతి పడకముందే సోషల్ మీడియాలో యుద్ధం మొదలైపోతుంది. తాజాగా ఫిబ్రవరి 15న జరగబోయే హై-వోల్టేజ్ మ్యాచ్ కోసం స్టార్ స్పోర్ట్స్ వదిలిన ఒక వీడియో ఇప్పుడు నెట్టింట మంట పుట్టిస్తోంది. ఈ మధ్యకాలంలో యాడ్స్, ప్రోమోలతో పాకిస్థాన్ క్రికెట్ బోర్డు చేస్తున్న అతికి మన వాళ్లు గట్టి కౌంటర్ ఇచ్చారు. స్టార్ స్పోర్ట్స్ విడుదల చేసిన లేటెస్ట్ టీ20 వరల్డ్ కప్ ప్రోమోలో మన యూట్యూబర్ అభిషేక్ మల్హాన్ పాకిస్థాన్ అభిమానిని ఓ రేంజ్‌లో ట్రోల్ చేశారు. మన జెర్సీలు వేసుకున్న ఫ్యాన్స్‌తో కలిసి అభిషేక్ వేసిన సెటైర్లు వైరల్ అవుతున్నాయి. భారత్ మీద గెలవడం మీవల్ల కాదులే అనే అర్థం వచ్చేలా ఉన్న ఈ వీడియో పాత మౌకా యాడ్స్‌కి పర్ఫెక్ట్ రివెంజ్ అని ఫ్యాన్స్ కామెంట్స్ చేస్తున్నారు. రీసెంట్ రికార్డులు చూస్తే పాకిస్థాన్ పరిస్థితి దారుణంగా ఉంది. ఇటీవల జరిగిన ఆసియా కప్‌లో భారత్ ఏకంగా మూడుసార్లు ఆ జట్టును చిత్తుగా ఓడించింది. గత 15 ఏళ్ల రికార్డ్స్ పరిశీలిస్తే.. రెండు జట్ల మధ్య జరిగిన 32 మ్యాచ్‌ల్లో ఇండియా ఏకంగా 24 సార్లు గెలిచి ఆధిపత్యం ప్రదర్శించింది. ఎప్పుడో అరుదుగా పాకిస్థాన్ గెలిస్తే అది అప్సెట్ కింద లెక్కే తప్ప వారి డామినేషన్ ఎక్కడా కనిపించడం లేదని విశ్లేషకులు అంటున్నారు. ఈ మెగా టోర్నీ ఫిబ్రవరి 7 నుంచి మార్చి 8 వరకు జరగనుంది. టీమిండియా తన తొలి మ్యాచ్‌ను ఫిబ్రవరి 7న యూఎస్ఏతో ఆడనుంది. ఈ టోర్నీలోని ప్రతీ ఇండియన్ మ్యాచ్ భారత కాలమానం ప్రకారం సాయంత్రం 7 గంటలకు ప్రారంభం కానుండగా, టాస్ 6:30 గంటలకు పడుతుంది.



# ఆస్ట్రేలియా ఓపెన్ క్వీన్ రైబకినా

### సబలెంకాపై ప్రతీకారం.. కెరీర్‌లో రెండో గ్రాండ్‌స్లామ్.. హోరాహోరీ పోరులో విజయం



**మెల్‌బోర్న్, ఫిబ్రవరి 1:** ప్రతిష్టాత్మక టెన్నిస్ గ్రాండ్‌స్లామ్ టోర్నీ ఆస్ట్రేలియా ఓపెన్ 2026 మహిళల సింగిల్స్ విజేతగా కజకిస్థాన్ స్టార్ ఎలెనా రైబకినా నిలిచింది. శనివారం జరిగిన ఫైనల్లో టాప్ సీడ్, వరల్డ్ నెంబర్ వన్ అరీనా సబలెంకాపై 6-4, 4-6, 6-4 తేడాతో విజయం సాధించి ట్రోఫీని ఎగరేసుకుపోయింది. అద్వితీయమైన ప్రదర్శనతో సబలెంకాకు షాకిచ్చిన ఐదో సీడ్ రైబకినా కెరీర్‌లో తొలిసారి ఆస్ట్రేలియా ఓపెన్ టైటిల్‌ను ముద్దాడింది. మొత్తంగా ఆమెకు ఇది రెండో గ్రాండ్‌స్లామ్ కాగా, గతంలో 2022లో వింబుల్డన్ టైటిల్ గెలిచింది. తాజా విజయంతో 2023 ఆస్ట్రేలియా ఓపెన్ ఫైనల్లో సబలెంకా చేతిలో ఎదురైన పరాజయానికి రైబకినా ప్రతీకారం తీర్చుకున్నట్లయింది. సుమారు 2 గంటల 18 నిమిషాల పాటు సాగిన ఈ మ్యాచ్ ఆద్యంతం ఉత్కంఠభరితంగా సాగింది. తొలి సెట్‌లో ఆధిపత్యం చెలాయించిన రైబకినా 37 నిమిషాల్లోనే 6-4తో గెలిచింది. రెండో సెట్‌లో సబలెంకా పుంజుకోవడంతో పోరు హోరాహోరీగా మారింది. 55 నిమిషాల పోరాటం తర్వాత 6-4తో సబలెంకా రెండో సెట్ కైవసం చేసుకుంది. దీంతో మ్యాచ్ నిర్ణయాత్మక మూడో సెట్‌కు దారితీసింది. మూడో సెట్‌లో ఒక దశలో 0-3తో వెనుకంజలో నిలిచిన రైబకినా, నేలకు కొట్టిన బంతిలా పుంజుకుంది. వరుస గేమ్‌లు గెలిచి 46 నిమిషాల్లో సెట్‌తో పాటు మ్యాచ్‌ను సొంతం చేసుకుంది. ఈ సీజన్‌లో ఒక్క సెట్ కూడా కోల్పోకుండా ఫైనల్ చేరిన సబలెంకా విజయాల పరంపరకు రైబకినా బ్రేక్ వేసింది. ఓటమిని తట్టుకోలేక సబలెంకా కన్నీటి పర్యంతమైంది.

### భారీ ప్రైజ్‌మనీ

విజేతగా నిలిచిన రైబకినాకు రూ.25 కోట్ల 25 లక్షల రూపాయల ప్రైజ్‌మనీ లభించింది. ఈ గెలుపుతో ఆమె తన కెరీర్ బెస్ట్ ర్యాంకింగ్ నెంబర్ 3కి చేరుకోనుంది. 2001, 2002 ఆస్ట్రేలియా ఓపెన్ ఛాంపియన్ జెన్నిఫర్ కాప్రియాటి చేతుల మీదుగా రైబకినా టైటిల్ అందుకుంది.




# పల్లెటూరి అమ్మాయిగా ఫరియా అబ్దుల్లా

## భగవంతుడి మూవీలో డిఫరెంట్ రోల్

'జాతిరత్నాలు'తో ఒక్కసారిగా ప్రేక్షకుల దృష్టిని ఆకర్షించిన ఫరియా అబ్దుల్లా పేరు చెబితే ఇప్పటికీ చాలామందికి చిట్టి పాత్రే గుర్తొస్తుంది. ఆ సినిమాతో వచ్చిన క్రేజ్ తర్వాత ఆమె కెరీర్ గ్రాఫ్ ఊహించినంత వేగంగా ముందుకెళ్లకపోయినా, ఫరియా మాత్రం తనకంటూ ప్రత్యేకమైన ఇమేజ్‌ను నిలబెట్టుకునే ప్రయత్నం చేస్తూనే ఉంది. మధ్యలో కొన్ని సినిమాలు చేసినా అవి పెద్దగా వర్కౌట్ కాలేదు. అయితే వెండితెరపై బ్రేక్ లేకపోయినా, సోషల్ మీడియాలో మాత్రం ఆమె యాక్టివిటీ ఎప్పుడూ తగ్గలేదు. గ్లామరస్ ఫోటోలు, వీడియోలతో ఫ్యాన్స్‌కు దగ్గరగానే ఉంటూ తన పాపులారిటీని కంటిన్యూ చేస్తోంది. ఇప్పటికే తిరువీర్ హీరోగా నటిస్తున్న 'భగవంతుడు' సినిమా టీజర్ విడుదల కావడంతో ఫరియా మళ్లీ చర్చలోకి వచ్చింది. ఈ టీజర్‌లో ఆమె లుక్, పాత్ర డిజైన్ ప్రేక్షకులను ఆశ్చర్యపరిచింది. ఒకవైపు సంప్రదాయ పల్లెటూరి అమ్మాయిలా లంగా ఓణీలో కనిపిస్తూనే, మరోవైపు కథ డిమాండ్ మేరకు బోల్డ్ షేడ్స్ ఉన్న సీన్స్‌లోనూ ఆమె కనిపించడం హైలైట్‌గా నిలిచింది. ముఖ్యంగా రొమాంటిక్ సీన్స్, లిప్‌లాక్ షాట్, చివర్లో రౌడీలకు ఎదురెళ్లే ధీటైన ఎక్స్‌ప్రెషన్స్ చూస్తే, ఫరియాను ఇప్పటివరకు చూసిన ఇమేజ్‌కు పూర్తిగా భిన్నంగా చూపించారని చెప్పొచ్చు.కంటెంట్ బలంగా ఉంటే గ్లామర్ రోల్స్ చేయడంలో తనకు ఎలాంటి అభ్యంతరం లేదని ఫరియా ఇప్పటికే పలుమార్లు చెప్పింది. అదే మాటకు తగ్గట్టుగానే రూరల్ డ్రామాలో ఆమె పాత్రను డిజైన్ చేసినట్లు టీజర్ ద్వారా అర్థమవుతోంది. గ్లామర్‌ను మాత్రమే కాకుండా, ఎమోషన్, ఆగ్రహం, అమాయకత్వం అన్నీ కలిపిన పాత్రగా ఇది కనిపిస్తోంది. ఈ సినిమాలో ఆమెకు నటన పరంగా కూడా మంచి స్కోప్ ఉన్నట్టు టీజర్ స్పష్టంగా చెబుతోంది. ఒకవైపు ప్లలెటూరి అమ్మాయి అమాయకత్వం, మరోవైపు ధైర్యంగా నిలబడే మహిళగా ఆమె చూపించబోయే షేడ్స్ ప్రేక్షకులను ఆకట్టుకునేలా ఉన్నాయి.జిజి విహారి దర్శకత్వంలో తెరకెక్కుతున్న ఈ సినిమాతో ఫరియా మళ్లీ ఫామ్‌లోకి వస్తుందా లేదా అన్నది చూడాలి.

# మరోమారు జంటగా శివాజీ, లయ

## నేరుగా ఓటిటిలోకి సాంప్రదాయిని సుప్పిని సుద్దపూసని'.

టాలీవుడ్ సీనియర్ నటీనటులు శివాజీ, లయ చాలా కాలం తర్వాత జంటగా నటించిన క్రైమ్ కామెడీ చిత్రం 'సాంప్రదాయిని సుప్పిని సుద్దపూసని'. సుధీర్ శ్రీరామ్ దర్శకత్వంలో తెరకెక్కిన ఈ చిత్రం థియేటర్లకు రాకుండా నేరుగా డిజిటల్ వేదికగా విడుదలవుతోంది. అయితే ఈ సినిమా హక్కులను ప్రముఖ ఓటీటీ ప్లాట్‌ఫామ్ ఈటీవీ విన్ దక్కించుకోగా.. తాజాగా స్ట్రీమింగ్ వివరాలను వెల్లడించింది. ఈ సినిమాను ఫిబ్రవరి 12 నుంచి స్ట్రీమింగ్ చేయబోతున్నట్లు ప్రకటించింది.ఒకప్పుడు వెండితెరపై సూపర్ హిట్ జోడీగా పేరు తెచ్చుకున్న శివాజీ, లయ కాంబినేషన్ అనగానే ప్రేక్షకుల్లో మంచి అంచనాలు నెలకొన్నాయి. 'స్వయంవరం', 'టాటా బిర్లా మధ్యలో లైలా' వంటి చిత్రాల్లో వీరి కెమిస్ట్రీకి మంచి గుర్తింపు దక్కింది. ఇప్పుడు మళ్ళీ ఒక వెరైటీ టైటిల్‌తో, క్రైమ్ ఎలిమెంట్స్ కలిసిన కామెడీ ఎంటర్‌టైనర్‌తో వీరు రాబోతుండటం విశేషం. ఇప్పటికే విడుదలైన పోస్టర్లు, ప్రమోషనల్ కంటెంట్ సినిమాపై ఆసక్తిని పెంచాయి.







# చిత్రపరిశ్రమలో సెక్స్ వేధింపులు

## తమ్మారెడ్డి వ్యాఖ్యలతో కుదుపు



చిత్రసీమలో మరోమారు క్యాసింగ్ కౌచ్ దుమారం రేపుతోంది. తాజగా నిర్మాత తమ్మారెడ్డి భరద్వాజ చేసిన వ్యాఖ్యలు ఒక్కరిగా చిత్ర పరిశ్రమను కుదిపేశాయి. క్యాస్టింగ్ కౌచ్ లేదని చిరంజీవి అనగనే, గాయని చిన్మయి ఉ ందనేశారు. 'కాస్టింగ్ కౌచ్' లేదని మెగాస్టార్ చిరంజీవి చేసిన వ్యాఖ్యలు ఇప్పుడు టాలీవుడ్‌లో హాట్ టాపిక్‌గా మారిన సంగతి తెలిసిందే. ఈ విషయంపై సీనియర్ నిర్మాత, దర్శకుడు తమ్మారెడ్డి భరద్వాజ స్పందిస్తూ సంచలన వ్యాఖ్యలు చేశారు. ఇండస్ట్రీలో వేధింపులు లేవని కొట్టిపారేయలేమని ఆయన స్పష్టం చేశారు. అంతే కాదు ఒకప్పుడు జమిందారులు, రాజులు కేవలం అమ్మాయిలను అనుభవించడానికే సినిమాలు తీసేవారని, ఆ పరిస్థితి ఇప్పటికీ కొందరిలో కొనసాగుతోందని ఆయన కుండబద్దలు కొట్టారు. ప్రస్తుతం ఏడాదికి 200 సినిమాలు వస్తున్నాయని, అందులో కొందరు ఎందుకు సినిమాలు తీస్తున్నారో వాళ్లకే తెలియదని.. కేవలం అమ్మాయిలను లోబర్చుకోవడానికే అలాంటి వారు ఇండస్ట్రీలోకి వస్తుంటారని తమ్మారెడ్డి విమర్శించారు. అయితే, సీరియస్‌గా సినిమాలు తీసే పెద్ద దర్శకులు, నటులు వీటికి దూరంగా ఉంటారని ఆయన అభిప్రాయపడ్డారు. గాయని చిన్మయి గురించి మాట్లాడుతూ.. ఆమె వేధింపులపై పోరాడితే నిషేధం విధించడం దారుణమని, ఆమెను చూసి మహిళలు స్ఫూర్తి పొందాలని సూచించారు. పరిశ్రమలో వేధింపులు ఉన్న మాట వాస్తవమే అని, కానీ టాలెంట్ ఉంటే ఎవరూ తొక్కలేరని ఆయన పేర్కొన్నారు. ఎవరికైనా సమస్య వస్తే తాము అండగా ఉంటామని, అందరం కలిసి ఈ సమస్యను పరిష్కరించాలని ఆయన పిలుపునిచ్చారు.



# శ్రీవారిని దర్శించుకున్న అనిల్ రావిపూడి

## తదుపరి చిత్రం వివరాలు త్వరలోనే వెల్లడిస్తా

టాలీవుడ్ సక్సెస్ ఫుల్ డైరెక్టర్ అనిల్ రావిపూడి శనివారం తిరుమల శ్రీవారిని దర్శించుకున్నారు. ఆయన దర్శకత్వంలో మెగాస్టార్ చిరంజీవి కథానాయకుడిగా వచ్చిన 'మన శంకర వరప్రసాద్ గారు' చిత్రం భారీ విజయం పట్ల కృతజ్ఞతగా స్వామివారికి మొక్కులు చెల్లించుకోవడానికి ఆయన తిరుమల వచ్చారు. శ్రీవారి దర్శనం అనంతరం ఆలయం వెలుపల మీడియాతో మాట్లాడిన అనిల్ రావిపూడి తన తదుపరి ప్రాజెక్ట్ గురించి ఆసక్తికర విషయాలు పంచుకున్నారు. తన నెక్స్ట్ మూవీపై ప్రస్తుతం చర్చలు జరుగుతున్నాయని, మరో 10 నుంచి 15 రోజుల్లో అధికారికంగా అప్‌డేట్ ఇస్తానని ఆయన స్పష్టం చేశారు. ఫిల్మ్ నగర్ సమాచారం ప్రకారం, అనిల్ తన తదుపరి చిత్రాన్ని విక్టరీ వెంకటేష్‌తో చేసే అవకాశం ఉంది. ఇది ఒక భారీ మల్టీస్టారర్ అని, ఇందులో తమిళ స్టార్ కార్తీ లేదా మలయాళ నటుడు ఫహద్ ఫాజిల్ నటించే ఛాన్స్ ఉ ందనే ప్రచారం జరుగుతోంది. ఇప్పటివరకు ఎక్కువగా ఎంట్టంల్గ÷న్మెంట్ చిత్రాలే అందించిన అనిల్, ఈసారి పూర్తిగా కొత్త జానర్‌లో ప్రేక్షకులను పలకరించడానికి సిద్ధమవుతున్నారు. ప్రస్తుతం ఈ చిత్రానికి సంబంధించిన స్క్రిప్ట్ వర్క్ వేగంగా జరుగుతోంది.

# అమ్మానాన్నల విడాకులు పాఠం నేర్పాయి

## నటి శృతిహాసన్ భావోద్వేగం

కమల్ హాసన్ వారసురాలిగా ఇండస్ట్రీలోకి అడుగుపెట్టిన శృతి హాసన్, ప్రస్తుతం స్టార్ హీరోయిన్‌గా తనకంటూ ఒక ప్రత్యేక గుర్తింపు తెచ్చుకుంది. అయితే, వెండితెరపై ఆమె గ్లామర్ వెనుక ఎంతో కష్టం.. భావోద్వేగమైన గతం ఉందని ఆమె తాజాగా ఒక ఇంటర్వ్యూలో బయటపెట్టారు. తన తల్లిదండ్రులు కమల్ హాసన్, సారిక విడిపోవడం తన జీవితాన్ని ఎలా మార్చేసిందో శృతి వివరించారు. తల్లిదండ్రుల విడాకుల తర్వాత తన జీవితం ఒక్కసారిగా తలకిందులైందని శృతి చెప్పారు. 'చెన్నైలో మెర్సిడెస్ బెంజ్ కార్లలో తిరిగిన నేను, అమ్మతో కలిసి ముంబై వచ్చాక లోకల్ ట్రైన్లలో ప్రయాణించాల్సి వచ్చింది. లగ్జరీ జీవితాన్ని, అలాగే కష్టాలను కూడా చూశాను' అని ఆమె తెలిపారు. అయితే, ఈ విడాకులు తనకు ఒక గొప్ప జీవిత పాఠాన్ని నేర్పాయని ఆమె అభిప్రాయపడ్డారు. ముఖ్యంగా ఒక స్త్రీ ఆర్థికంగా, మానసికంగా స్వతంత్రంగా ఉండటం ఎంత ముఖ్యమో తనకు అప్పుడే అర్థమైందని చెప్పుకొచ్చింది.. 'ఇద్దరు వ్యక్తులు కలిసి సంతోషంగా ఉండలేనప్పుడు, బలవంతంగా ఒకే ఇంట్లో ఉండి నరకం అనుభవించడం కంటే.. విడిపోయి విడిగా సంతోషంగా ఉండటమే మంచిది. అందుకే వారు విడిపోయినందుకు నేను ఒక రకంగా సంతోషించాను' అని శృతి హాసన్ కుండబద్దలు కొట్టారు. మొదట్లో 'ఐరన్ లెగ్' అని విమర్శలు ఎదుర్కొన్నా, తన కష్టంతో నేడు దేశంలోనే అత్యధిక పారితోషికం తీసుకునే నటీమణుల్లో ఒకరిగా నిలవడం విశేషం. ప్రజంట్ ఈ మాటలు వైరల్ అవుతున్నాయి.

Printed, Published by **Mohammed Murthuza.** Printed at Vivek Art Printers APHP SHOP NO.12, OSMANIA UNVERSITY ROAD,HYDERABAD. PUBLISHED ROOM NO.10, Ground Flour, Budha Bhavan, M.G.Road, Secunderabad -03. Ali Publication, Hyderabad. www.samayam.net Mobile No. 98660 19778, 89789 60131